5-4

సంపుటము – X
నెం. 2

5 డిసెంబర్, 1995,
మంగళవారము,
(శక సం 1917,
మార్గశిర – 14)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

పేజి నెం



| | | |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | 91 |
| 2. | కొంతమంది గౌరవసభ్యులను సస్పెండు చేయుట గురించి | 108 |
| 3. | వాయిదా తీర్మానం: స్పీకరుగారి నివాసగృహంపై దాడి చేయుట గురించి. | 111 |
| 4. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం–I) | 168 |
| 5. | సభాసమక్షములో ఉంచిన పత్రములు | 169 |
| 6. | సభాసమక్షములో పెట్టిన పత్రములు | 169 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ ఎన్. స్నైలాస్ |
| | | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి. వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు**

**అధికార నివేదిక**

(పదవ శాసనసభ)

(ఐదవ సమావేశము : రెండవ రోజు)

---

మంగళవారము, 5 డిసెంబరు, 1995.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

**సభా కార్యక్రమము**

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం. 1901....

(గౌరవ ప్రతిపక్ష సభ్యులనుండి అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా,....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా,....

(కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు 'వెన్నుపోటుదారుడు చంద్రబాబునాయుడు నశించాలి' అని ఉన్న చొక్కాలు ధరించి శాసనసభకు హాజరు అయ్యారు)

Sri P. Nageswara Rao:- Sir, it must be discussed. Never it happened in my experience in a democracy. It has to be discussed Sir. Let us have discussion straightaway.

Mr. Speaker:- I will read it out. Let me say something. Please take your seats. I will permit you after my reading. Please take your seats. Hear me please. Take your seats. Please hear me what I say.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Sri P. Nayeswara Rao:- Sir, this should be discussed. We need protection in this House. Now, there is no protection in the House.

Sri Ch. Vidyasagar Rao (Metpally):- Sir, what is the answer of the Hon'ble Chief Minister?

Mr. Speaker:- Let me speak out please.

(Interruptions)

(Some of the T.D.P. Members wearing black banner shirts stood up shouting in the House and started interrupting the Chair)

Mr. Speaker:- Please listen to me. I will give you opportunity to speak. Please first hear me.

(Shouts from Opposition benches requesting the Chair to read out the contents of the Adjournment motion notices)

Mr. Speaker:- Yes - please listen to me. I will read them out. There are four Adjournment Motion notices which have been received today.

1) Notice of Adjournment Motion given by Sri P. Janardhan Reddy and others regarding Telecast of Assembly Proceedigns. It has been disallowed.

Interruptions)

Mr. Speaker:- You can come in another form. I will allow you. Give me a separate notice and I will admit it under 304.

Second Adjournment Motion notice given by Sri N. Raghava Reddy and Sri Ch. Vittal Reddy and others regarding burning of a boy in Medak District on 4.12.1995.

(Interruptions)

This has been converted into 304 and it will be posted for tomorrow.

(Interruptions)

Sri Asaduddin Owaisi (Charminar):- No, Sir, we have to discuss today itself. Sir, the body is still lying in the Police Station and it has been not burried.

Mr. Speaker:- The third Adjournment Motion notice given by Sri Appayya Dora and others regarding payment of air-fare....

(Shouts and interruptions)

It has been disallowed.

(Then, some T.D.P. Members were standing, wearing black-banner shirts and shouting interrupting the Speaker)

Mr. Speaker:- Please take your seats. You are not supposed to have banners here. I will request you after my reading these notices is over.

The 4th Adjournment Motion notice given by Sri K. Yerran Naidu and others, Sri T. Purushotham Rao and others, Sri Ch. Vittal Reddy and others and Sri P. Nageswara Rao and others; Sri P. Janardhan Reddy and others; Sri Ch. Vidyasagar Rao and others regarding raiding on the House of the Speaker by miscreants .....

(Shouts - and interruptions)

this has been disallowed. Please listen to me. I am telling you to take your seats. Please let me say.

Sri Asaduddin Owaisi:- Sir, let us discuss that Sir.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు):- సభాపతికి రక్షణ లేకపోతే ఎలా? ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎలా చేయండి. క్వశ్చన్ అవర్‌ను ప్రక్కకు పెట్టండి. ఇప్పుడు ఎలా చేయకపోవడం మంచిది కాదు.

Mr. Speaker:- I have not completed yet. Let me say. Please take your seat.

(Sri Vanka Satyanarayana Opposition Member was standing, seeking permission of the Chair to mention)

Please hear me Mr. Satyanarayanagaru, the Adjournment Motion notices give by the Members, whose names I have read out have been disallowed. Since this is an important issue pertaining to the whole House, I will allow discussion after the Question Hour. Now I will not allow. Please take your seat. I know that this is very serious issue. I know that. That is why I will take it up after the Question Hour.

Secondly, one announcement please. Please take your seats. Please listen to me.

(Interruptions)

8·40 ఉ. One announcement please. I want to inform all those who wearing black banner-shirts - I request them to leave those black-banner shirts outside and come and sit in the House. Please, I am requesting them. I don't allow banners and banner-shirts here. Without the Permission of the Speaker nobody should have banners etc., ...

(Interruptions by the Members wearing black banner-shirts)

Again I am requesting you - if you want to sit in the House, you please, leave your banner blackshirt outside the House and come into the House. I have no objection then, Now I will not allow please.

(Interruptions)

I am requesting you again to leave those banner shirts outside - because without the permission of the House, no banners or pamphlets or anything else should be allowed in the House. Without the permission of the Speaker, even in the precincts such things are not allowed in all democratic institutions. There is no such rule even in the Parliament also. So, I request you all to leave the black-banner shirts outside and come into the House. I am very strict in observing rules. I cannot spare anyone. I request you to leave your black-banner shirts. There is no such rule even in Parliament also. I am requesting you please take away those banner-shirts. I don't allow you. I request all those Members.....

(Interruption)

Sri R. Chandra Sekhar Reddy (Vanaparthi):- Mr. Speaker Sir, I am on a point of order. Please permit me.

Mr. Speaker:- Yes - what is your point of Order please?

Sri R. Chandra Sekhar Reddy:- Sir, under Rule 281 of the Rules of Procedure and Conduct of Business in the A.P.

Legislative Assembly, "No allegation of a defamatory of incriminatory nature shall be made by a Member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned. So, Sir, they have not given any such intimation....

(Interruptions)

Sir, here it is defamatory Sir, and I am on a Point of Order under Rule 281. You kindly protect the interests of the Members and protect the interests of the House also Sir.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, you have been right in observing that Members should not display slogans of any kind within the precincts of the House much less on the Floor of the House. Sir, I draw your attention to Rule 279 and practice and procedure of parliament by M.N. Kaul and S.L. Shakdher, which deals with the Conduct of Members. there, it is clearly stated that emblems of any kind, flags and displaying of slogans and things like this, including demonstration of any kind are not permissible on the Floor of the House. Sir, this House relates to the people of Andhra Pradesh - not any individual's opinion -

(Interruptions)

So, Sir, your observance is very correct. I would request you to direct all those Members wearing black banner shirts with slogans to withdraw from the House and remove those shirts outside and enter into the House in a democratic manner.

(loud shouts)

Mr. Speaker:- Please take your seats. Please don't make notice. I call Mr. P. Janardhan Reddy please. Please come to the Point.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ మైకులు నిన్నటినుంచి పని చేయడం లేదు. ఎందుకు చేయడం లేదో మాకు అర్థంకావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- క్లియర్‌గా పని చేస్తున్నాయి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను మనవిచేసేది ఏమిటంటే - మేము నిన్నటినుంచి చెపుతున్నాము. ఇక్కడ తెలుగుదేశం పార్టీ వారు ఈ అసెంబ్లీని తెలుగుదేశం కార్యాలయంగా లెక్క చేసుకుంటూ ఉన్నారు. వారు ఎప్పుడయితే చంద్రబాబునాయుడుగారు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టారో దానిని రామారావుగారి సభ్యులు ఏదయినా చూపించాలని ఉంటే వారు వేరే ది పార్టీ చూపించుకుంటే బాగుంటుంది. ఇది అసెంబ్లీ. ప్రజలు నమ్మకాలు, విశ్వాసాలు పెట్టుకొని మనల్నందరినీ పంపించారు. ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీకి పెద్ద మెజారిటీ ఇచ్చి పంపించారు ప్రజలకోసం సంక్షేమ కార్యక్రమాలు తీసుకుంటారని. వారు ఈ విధంగా తగవు పెట్టుకొంటూ ఉంటే ప్రజా సమస్యలు ఏమి చూస్తారు? ప్రజల చేత ఎన్నుకోబడ్డ సభ్యులకు ఇక్కడ అసెంబ్లీలో ఇంపార్టెంట్ సమస్యలు వున్నాయి. కరంట్ విషయం కాని, ~~పవర్ కట్ విషయములో~~ కాని - ఈ రోజు జంటనగరాలలో మంచినీటి సరఫరా విషయం మేము చెప్పగానే మీరు అంగీకరించారు. విశాఖపట్టణానికి మంచినీటి సప్లయి విషయం ఉంది. నిన్న మెదక్ జిల్లాలో ఒక పిల్లవాడిని కాల్చి చంపారు. హైదరాబాదులో ఎలక్షన్స్‌కి ఐడెంటిటీ కార్డ్స్ కోసం ఫోటోలు తీస్తూ కొంతమంది విషపూరితమైన ఆహారం తిని అస్వస్థులైనారు. ఇంకా రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు ఉంటే ఇది ఒక పార్టీ ప్లాట్‌ఫారమ్ లెక్క ఈ విధంగా బట్టలేసుకొని రావడం మంచి పద్ధతి కాదు. మీరు రిక్వెస్ట్ చేయండి. ఆ బట్టలు బయట విప్పేసుకొని రమ్మని చెప్పండి. ఇది పాత అలవాటు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారు వారికి నేర్పిన విద్య. మా గవర్నమెంటు ఉన్నప్పుడు నల్ల జెండాలు తీసుకొని రావడం, నల్ల హేండ్‌కర్చీఫ్‌లు పట్టుకొని ఇట్లా ఇట్లా చూపిస్తూ ఉండేవారు మీ వారే మీకు బుద్ధి చెపుతున్నారని మీ ముందు మనవిచేస్తున్నాను. రామారావుగారు ఇక్కడికి రాకుండా నేను ముఖ్యమంత్రిని అని అయన చెప్పడం ఎంతవరకు సమంజసమో అర్థంకావడం లేదు. కావున నేను మనవిచేసేది, హౌస్‌ని ఆర్డర్‌లో పెట్టండి. బేనర్స్‌తో ఏ షర్టులు వేసుకువచ్చారో ఆ చొక్కాలు విప్పేసి రమ్మనమని చెప్పండి.

Mr. Speaker:- Now the issue is whether the Members can be allowed with banners etc.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రజాస్వామ్యయుతంగా ప్రజల సమస్యలు చర్చించబడాలని మనము ఇక్కడ సమావేశం అయినాము. దురదృష్టవశాత్తు మా మిత్రులకు ఎవరు సలహా ఇచ్చారో నాకు తెలియదు. ఆ సలహా ఎవరు ఇచ్చినా ఇది డెమొక్రసీని ఖూనీ చేయడమే కాదు, ఈ హౌస్ యొక్క డిగ్నిటీని తగ్గించడం కోసం చేసే ప్రయత్నం. Display of those banners by flags are your methods.

(Interruptions)

I know how to answer them. డెమొక్రసీలో వేరే మార్గం లేదు· ఇటువంటి పద్ధతులు మాత్రము అనుసరించడం సరయినది కాదు· మేము సలహా ఇవ్వదలచుకొన్నాము· మీద్వారా కూడా సలహా ఇవ్వదలచుకొన్నాము· This is unprecedented. It should not be tolerated by whatever means, they must be kept away and they must be directed to take away those shirts and come into the House. This is our firm opinion. In democracy this is not proper for them to display like this. There is a proper form.

(Interruptions)

శ్రీ జి· బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):- మీరు సలహా ఇస్తారా·····

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· నాగేశ్వరరావు:- బుచ్చయ్యచౌదరిగారు మాకు కూడా ఒక కాగితం తీసుకు వచ్చి ఇచ్చారు ఏదో సమ్‌థింగ్· ఆయన ఇక్కడికి వచ్చారు· He has every right. We are floor leaders and he can approach us. ఆయన ఏదో ఒక జి·వో·కి సంబంధించి తీసుకువచ్చారు· అప్రోప్రియేట్ టైములో డిస్కస్ చేస్తాము· మేము
8·50 ఉ· ఎవరినీ వదలిపెట్టము· రాగద్వేశాలకు అతీతంగా ఉంటాం· మేము ఎవరిపట్ల వివక్షత చూపకుండా విచక్షణతో కూడిన తోడ్పాటు ఇస్తాం· యు మస్ట్ ఫ్రెండ్ దట్· మీ చర్యల్ని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలు గమనిస్తున్నారు·

(అంతరాయం)

నేను మీద్వారా వారికి మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను· ఇది అవసరమైన గందరగోళమనే వారి ఫ్రెండ్స్‌గా మేము భావిస్తున్నాం· తెలుగుదేశం పార్టీలో ఏర్పడిన అంతర్గత విబేధాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు సక్రమంగా అర్థం చేసుకొనే రీతిలో వారు వ్యవహరించాలే తప్ప నాకు తెలిసినంతవరకూ వారు ప్రస్తుతం వ్యవహరిస్తున్న తీరువల్ల ప్రజలకు ఇంకా దూరమవుతారే తప్ప దగ్గర కాదు····

(అంతరాయం)

అందువల్ల నేను వారికి మనవిచేసేది స్లోగన్స్ వ్రాసిన షర్ట్‌ను వదలివేసి వారు డిగ్నిఫైడ్‌గా సభకు వచ్చి ఏ విషయంపైనైనా చర్చిస్తే వారికి టైం కేటాయించమని మేము కూడా అడుగుతాం· కాని this is not the way. This is undemocratic and unprecedented which should be condemned by all. They should go out, change their shirts and come back.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ప్రజాస్వామ్య విలువలుగల ప్రధానమైన ఇనిస్టిట్యూషన్ ఇది. అందువల్ల ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం గౌరవం వున్నా ఈ సంస్థను అపహాస్యం చేసే పనికి మాత్రం పూనుకోవద్దని నేను మిత్రులకు మనవిచేస్తున్నాను. మీరు జనంలోకి వెళ్ళి వారికి ఏం చెపుతారో చెప్పి జనాన్ని కన్విన్స్ చేసి రండి తప్ప దానిని వదలి పెట్టి ఇక్కడ అంగీలూ, లుంగీలూ ప్రదర్శించడం ద్వారా వచ్చేది ఏమీలేదని గమనించండి. ఇలాంటి చర్యలవల్ల ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడి అసలు ప్రజాస్వామ్యమే బలహీనపడే ప్రమాదం ఉంటుంది గనుక ఇలాంటి పద్ధతులు ఖండించతగ్గవి. అందువల్ల మా పార్టీ తరఫున వారికి మనవిచేసేది ఆ బట్టలు మార్చుకొని గౌరవంగా వచ్చి శాసనసభ్యులుగా ప్రవర్తించండి.

(అంతరాయం)

ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించండి అని హెచ్చరిస్తున్నాము. ఈరకంగా ప్రతిరోజూ సభా సమయాన్ని వృధాచేసి పని చేయవద్దని మనవిచేస్తున్నాను. వారు ఈ బట్టల్ని మార్చు కొని ~~మర్యాదపూర్వకమైన బట్టలు~~ వేసుకొని రమ్మని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మట):- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి. ఇది ఏమిటండీ.... వారి ప్రజాస్వామ్యం ఏమైంది, మాకు అవకాశం లేకుండా చేస్తున్నారు....

**Mr. Speaker:- I request you to resume your seat. I am taking the opinion of the Floor Leaders. We cannot permit any man who is having banners or playcards here. With that, we cannot conduct the House.**

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, కొంతమంది తోటి శాసనసభ్యులు విచిత్ర వేశధారణచేసి చొక్కాలపై 'ముఖ్యమంత్రిగారు నశించాలి' అని నినాదాలు వ్రాశారు. వారిలో పెద్దవారు కూడా ఉన్నారు, ఇదివరకటి మంత్రివర్యులు కూడా ఉన్నారు. వారి బాధను ఈ విధంగా వ్యక్తంచేయాలన్న ఆలోచన వారికి వచ్చింది. వారికి స్వాతంత్ర్యం ఉంది కాబట్టి ఆ స్వాతంత్ర్యం చేస్తున్నారు. కాని దానికి కొన్ని పద్ధతులు కూడా రాష్ట్ర శాసనసభలో పెట్టుకొన్నాం. అది వారికి కూడా తెలుసు....

ఒక గౌరవ సభ్యుడు:- తెలియదు....

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అయితే వారు వ్యవహరిస్తున్న తీరు ముఖ్య మంత్రిగారికో, స్పీకర్‌గారికో సంబంధించిన సమస్య కాదు. వారు ఈ విధంగా చేసి రాష్ట్ర శాసనసభకు గానీ, శాసనసభ సెక్రటేరియట్‌కుగానీ, రాష్ట్ర ప్రజలకుగానీ ఒక రాంగ్ సిగ్నల్ ఇవ్వడానికి వీలులేదు. మన ప్రవర్తన ప్రజాస్వామ్యంమీద నమ్మకం కలిగించేలా ఉండాలి.

ఇక్కడ ప్లే కార్డ్సను ప్రదర్శించకూడదనీ, నినాదాలు చేయకూడదని తమరు రూలింగ్ ఇచ్చారు. అధికారపక్షం వారు గానీ, మంత్రిగారుగానీ మన రూల్సను ఉటంకించడం జరిగింది అది ప్రధానం కాకపోయినా మీ రూలింగ్‌కు మేము కట్టుబడి వుంటున్నాం. కాని ఒక్కసారిగా ఈ సమస్య ఈవేళే ముగిసిపోయే పరిస్థితి కనిపించడం లేదు. నిన్న కూడా ఇట్లాగే సమయం పోయింది, ఈవేళ కూడా పోతోంది. ఎందుకంటే 'వెన్నుపోటు, వెన్నుపోటు' అన్నదానిని వారు వదలిపెట్టే సమస్యే లేదు. నేను మీద్వారా మనవిచేసేది ఏమిటంటే ఈ వెన్నుపోటు అనేది ప్రతిసారీ ఒకరికే జరుగుతోంది అంటే వెన్నులో ఏమైనా లోపం ఉందేమో ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనిగురించి ఆలోచించే విషయం వారికే వదలి పెడుతున్నాను. కాని రాష్ట్ర శాసనసభయొక్క సమయాన్ని ఈవిధంగా వృథాచేయడం మాత్రం సమంజసం కాదు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు ఎక్కడ వున్నారో గాని వారు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ గ్రూపు ప్రతిరోజు ఈ విధంగా చేస్తుంటే దీనికి ఒక పేరు పెట్టండి. ఈ గ్రూపు ఈ విధంగా చేస్తుంటే రాష్ట్ర శాసనసభను ఏ విధంగా నడుపుకోవాలి? అందువల్ల ఈ విషయంలో మీరు ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇది ఒక విచిత్రమైన పరిస్థితి. బహుశా భారతదేశంలోని ఏ రాష్ట్ర శాసనసభలోనూ ఇలాంటి పరిస్థితి కలుగలేదు. ఎందుకంటే ఇక్కడ ఇద్దరూ ~~కలిసే వుంటున్నారు, విడిపోరు,~~ విడి పోయినా బాగుండేది. కాని అలా జరగడం లేదు. ఈ ముఖ్యమంత్రిగారేమో ఎక్స్‌పెల్ చేయరు, మాజీ ముఖ్యమంత్రిగారు ఎక్స్‌పెల్ చేయరు, కోర్టులో నిర్ణయం చేయరు, మీరొక నిర్ణయం చేయరు; వారు ఈ విధంగా కలిసే ఉంటున్నారు. రోజూ ఈ విధంగా జరగడంవల్ల ప్రజాసమస్యలు చర్చింపబడకుండా పోతున్నాయి. కాబట్టి ఇలాంటి పరిస్థితి లేకుండా మీరు ఒక రూలింగ్ ఇస్తే అందరం కట్టుబడి ఉంటాం. మీరేమన్నారంటే వారంతా బట్టలు మార్చుకొని రావాలన్నారు. అది కూడా అంత తొందరగా అయ్యే పనికాదు. తప్పు జరిగింది, వారు ఆ డ్రెస్‌లో వచ్చారు కాబట్టి ఉన్న ఫళంగా బట్టల్ని మార్చుకొని వచ్చే పరిస్థితి లేదు కాబట్టి వారు చెప్పదలచుకొన్నది ఏమిటో చెప్పడానికి అవకాశం ఇవ్వండి, లంచ్ టైంవరకు అయినా అవకాశం ఇవ్వండి. ఒకవేళ ప్లేకార్డ్సు, కత్తులు, పోస్టర్స్ లాంటివి తెస్తే వాటిని తీసి బయటపెట్టడానికి అవకాశం ఉంటుంది కాని దుస్తుల్ని తీసి వేయాలంటే సిబ్బందికి కూడా కష్టతరమైన పని. కాబట్టి వారికి అవకాశం ఇవ్వాలి. వారు ఇప్పటికైనా ఆలోచన చేయాలి, ముఖ్యమంత్రిగారిమీద, గవర్నరుగారిమీద, స్పీకరుగారి మీద, కోర్టుల మీద, ఎవరిమీదా నమ్మకంలేదు, శాసనసభ నడవడానికి వీలులేదు నేను ముఖ్యమంత్రిని అని ఎన్.టి. రామారావుగారు అంటున్నారు. వారు రేపు ఇక్కడికి వచ్చి కూర్చున్నా కూర్చోవచ్చు, ఎందుకంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి రెండు సీట్లు ఉన్నాయి, ఎలాంటి ప్రమాదం లేకుండా ఉండడానికి రేపటినుంచి ఒకే సీటు వేయించండి.

(సభలో నవ్వులు)

ఈ సమస్యపై మీరు ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, తమరు ఇప్పుడు రూలింగ్ ఇచ్చారు. తోటి శాసనసభ్యులు నల్లబట్టలు తొడుక్కొని బట్టలపై స్లోగన్స్ వ్రాసుకొని వచ్చారు. సి.ఎం. చంద్రబాబునాయుడు డౌన్, డౌన్ అని వాటిపై ఏవో వ్రాసుకుని వచ్చారు. వారు పోరాటం చెయ్యవచ్చు డెమాక్రసీలో సి.ఎం.కు వ్యతిరేకంగా, పి.ఎం.కు వ్యతిరేకంగా చెయ్యవచ్చు. అయితే ఒక డెకోరం అనేది ఉండాలి. లేకపోతే అసెంబ్లీలో ఇది చెడు సాంప్రదాయం అవుతుంది. దీనిపై తమరు రూలింగ్ ఇవ్వాలి. నేను వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆ షర్ట్స్ మార్చుకుని వచ్చి, డెకోరొం ఉండేట్లు చూడాలి. పబ్లిక్ ఇష్యూస్ ఏమైనా ఉంటే వాటిని మీ ద్వారా రెయిజ్ చెయ్యాలి. వారికేదయినా అన్యాయం జరిగితే మేము కూడా సపోర్టు చేస్తాము. కానీ ఈ విధంగా వారు రావడం మంచిది కాదు.

9.00 ఉ.

Sri Asaduddin Owisi:- Mr. Speaker, Sir, through you I humbly request the Members who are wearing those shirts to abide by the ruling of the Hon'ble Speaker. We have so many issues to discuss and I request them to participate in the discussion. Further, I draw their attention to Rule 280 which says that a Member, while speaking shall not refer to any matter of fact on which a judicial decision is pending and shall not make personal charge against a Member. They very well know that a judicial decision is pending. Let them wait for it. There are important issues like burning a person alive in Medak district, drinking water problem in Twin Cities for discussion on the floor of the House. I humbly request them to abide by the ruling of the Hon'ble Speaker.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, కొందరు గౌరవ సభ్యులు నల్ల బట్టలు వేసుకుని, వాటిపై స్లోగన్స్ వ్రాసుకుని వచ్చిన విషయంలో మీరు రూలింగ్ ఇచ్చారు. దానికి వారు కట్టుబడి ఉండాలి. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఒక పార్టీకి, కొందరు వ్యక్తులకు సంబంధించినది కాదు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించినది. విద్యాసాగరరావుగారు వారిని మధ్యాహ్నం గం. 1.00 వరకు అనుమతించమని చెప్పారు. తరువాత చర్య తీసుకోమన్నారు. కానీ ఆ విధంగా చేస్తే మనకొక ప్రమాదం ఉంది. ఈ రోజు నల్లబట్టలు వేసుకుని వచ్చారు. ఇంకోసారి నగ్నంగా వచ్చి కూర్చుంటారు. అప్పుడు కూడా మధ్యాహ్నం వరకూ అంటే వారు భరించగలరేమో కానీ ఆ ఓపిక అందరికీ ఉండదు. దీనిని తప్పకుండా ఖండించాలి. ఎలా చెయ్యరాదు. మిత్రులను కోరుతున్నాను. స్పీకర్‌గారి విషయంలోను, రాష్ట్ర శాసనసభలోను డిగ్నిఫైడ్‌గా సభ్యులు ప్రవర్తించి, చక్కటి ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పురుషోత్తమరావుగారు నా పేరు ఎత్తారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సీరియస్‌గా తీసుకోకండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పురుషోత్తమరావుగారు చెప్పింది శాసనసభ పరిధిలోకి రాదు. ఎందుకంటే మన పోలీసు బాగా పకడ్బందీగా ఉంది. ఆ రకంగా జరగదు

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఆ దుస్తులు విడిపించడం మీ పరిధిలోకి వస్తుంది. దీని మీద డెఫినిట్‌గా మీరు రూలింగ్ ఇవ్వాలి. I have raised this as a point of order. It is very clear under Rule 281 that no allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned, provided that the Speaker may, at any time, prohibit any Member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation. This is clearly derogatory to the dignity of the House. We are very much concerned about it. I request the Chair to give a ruling on this.

శ్రీ కె. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, ఒకసారి అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I don't permit any Member who is wearing banners. Please resume your seat. The Members who are wearing banners may remove the banners and speak.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, in a parliamentary democracy, certain pattern of behaviour and certain standard of behaviour has to be adopted by all the Members.

(Interruptions)

Mr. Speaker:- Please resume your seats.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, unfortunately, in this 10th Assembly, we have a few Members who had been undemccratic in mind, in practice and everything. This is an unfortunate situation. This is what exactly it has lead to. As far as the parliamentary practices are concerned, your observation is perfectly correct. On behalf of the Government, through you, I appeal to those Members to go, correct it and come back and participate in the debates in democratic manner. This type of holding the House to ransom is incorrect. I request you to take action if they don't abide by your decision.

(ఈ దశలో శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు, శ్రీ చిక్కాల రామచంద్రరావు, శ్రీ ఎం. నర్సింహులు, శ్రీ జి. బుచ్చయ్య చౌదరి తదితరులు తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ అడగసాగారు)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇంతమంది చెప్పినా 'మా పద్ధతి మాదే' అనే విధంగా వారు ఉండడం మంచిది కాదు. ఇటువంటి సలహాలు చెప్పే రామారావుగారిని పెడ గొట్టారు. ఇప్పుడు ఇక్కడ శాసనసభ గౌరవాన్ని పోగొడుతున్నారు. దయచేసి తమరు వెంటనే చర్యతీసుకోండి.

Mr. Speaker:- I will take all precautions to run the House. There is no doubt about it. Just I want to know the opinion of the Floor Leaders.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, మన శాసనసభ నిబంధనలలో రూల్ 281 లో మనం పరిశీలించగా మనకు అర్థమయ్యేట్లు స్పష్టంగా ఉంది.

"No allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned;

Provided that the Speaker may, at any time, prohibit any Member from making such allegation if he is of the opinion

that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation."

ఇది స్పష్టంగా ఉంది. ఇది సంపూర్ణంగా 'No allegation shall be made' అని ఉంది. ఇది మన గౌరవ సభ్యుల మీద బైండింగ్ నిబంధన. నాకు సానుభూతి కూడా ఉంది. మన మనసులలో గల అభ్యంతరాలు, ఆందోళనలను తప్పకుండా తెలియచేసే అవకాశం ఉండాలి. కానీ దానికి కూడా దురదృష్టవశాత్తు ప్రజాస్వామ్యంలో పరిమితులు పెట్టారు. ప్రతిదానికీ పరిమితులు విధించడం ప్రజాస్వామ్యం. లేకపోతే అపరిమితంగా కోపతాపాలు, నిరసనలు తెలుపుకునే అవకాశం ఉంటే ప్రజాస్వామ్యానికి అగౌరవరంగా ఉంటుంది. నిబంధనలలో చాలా స్వేచ్ఛలు, స్వతంత్రాలు ఇచ్చినప్పటికీ కొన్ని సందర్భాలలో వారు చెప్పవలసిన విషయానికి, చెయ్యవలసిన పనికి కొన్ని పరిమితులు విధించారు. అధికారం తమకు ఉంది. ముఖ్యమంత్రి వెన్నుపోటుదారు అని వ్రాసుకున్నారు. వారికి ఆ అభిప్రాయం ఉండవచ్చు గాక. అవన్నీ బహిరంగ సభలో చెప్పుకోవచ్చు. మాకు అభ్యంతరం లేదు. అనేకమందిని నశించాలి అంటే వారు ఆయురారోగ్యాలతో బ్రతుకుతారు. ఎప్పుడు ఎక్కడ అనేది సందర్భశుద్ధిగా ఉండాలి. సందర్భరహితంగా ఉండరాదు. శాసనసభలో 'సి.ఎం. నశించాలి' అని నోటినుంచి అనడానికి లేదు. కనుక వ్రాసుకుని వచ్చారు. అయితే ఈ మాత్రం యుక్తి అందరికీ తెలీక కాదే? వారికి సవినయంగా మనవిచేస్తున్నాను. శాసనసభలో సమర్థవంతమైన పాత్ర నిర్వహించే వ్యక్తులున్నారు. ఎన్.టి. రామారావుగారు అత్యద్భుతమైన సామర్థ్యంగల వ్యక్తి. వారి క్రింద ఉన్న ఆయన సహచరులు, వారి శక్తి సామర్థ్యాలు మనకు తెలుసు. వారికి ఒకటే మనవిచేస్తున్నాను. దయచేసి అపార్థం చేసుకోవద్దు. శాసనసభలో ఖచ్చితంగా నిబంధనలకు లోబడి పని చెయ్యక తప్పదు. అగౌరవంగా ఉండరాదు. శాసనసభ గౌరవం చంద్రబాబునాయుడుగారి గౌరవం కంటే వెయ్యి రెట్లు బలమైన గౌరవం. అందులో మేమ కూడా భాగస్వాములము. మీరు కూడా భాగస్వాములు. మీ గౌరవాన్ని, అభిమానాన్ని, వ్యక్తిత్వాన్ని ఖూనీ చేస్తున్నారు. శాసనసభ గౌరవాన్ని తగ్గించడం వల్ల చంద్రబాబునాయుడుగారి గౌరవాన్ని కాదు – శాసనసభ గౌరవాన్ని, మా అందరి గౌరవాన్ని, మీ గౌరవాన్ని పాతేస్తున్నారు. కత్తికోత కోస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్తస్రావం చేస్తున్నారు. గమనించండి. ఇలా కాకపోతే మనకు బాధలేదు. ప్రజాస్వామ్యం
9.10 రక్షించబడకపోతే మనం బ్రతకలేము. అందుకొరకు మీతో మరీమరీ మనవి
ఉ. చేస్తున్నాను. మీరు సకాలంలో సరయిన ఔక్యం తీసుకున్నారు. వారితో స్వయంగా తిరిగి మనవిచేస్తున్నాను. ప్రజాస్వామ్యం పేరుతో ఈ విధంగా చేయడం భావ్యం కాదు. ప్రజలు మిమ్ములను, మమ్ములను ఎన్నుకుని ఆ ప్రజాస్వామ్యంలోని నిబంధనలను కాపాడ మన్నారు. దాని పేరిట మనవిచేస్తున్నాను. దయచేసి రంగు బట్టలు ఏవయినా వేసుకు రండి కాని ఈ విధంగా కాదు. మేము ఎర్రబట్టలు వేసుకుంటాము. కొంతమంది నల్ల బట్టలు వేసుకున్న వారు కూడా ఇక్కడ అయ్యప్ప స్వామి భక్తులున్నారు. దానికి అభ్యంతరం లేదు. కానీ నినాదాలు వ్రాసినవి ధరించి శాసనసభ హుందాతనానికి, గౌరవానికి అభ్యంతర కరమైనది, భంగకరమైనదిగా ప్రవర్తించకూడదు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, స్పీకర్‌గారి అభిమతాన్ని పాటిస్తూ ఆ నినాదాలున్న వస్త్రాలను తొలగించండి. ఏ బట్టలు

వేసుకున్నా అభ్యంతరం లేదు· కాని ఈ విధంగా మాత్రం భావ్యం కాదని మీతో మనవిచేస్తున్నాను· మరు దయచేసి వాటిని మార్చాలని మరొకసారి కోరుతున్నాను·

శ్రీ జి· బుచ్చయ్య చౌదరి:– స్పీకర్ సర్ ···

Mr. Speaker:- No, as long as you wear the banner shirt, I will not allow you to speak.

(అంతరాయం)

శ్రీ ఇ· హరిబాబు (ఒంగోలు):– అధ్యక్షా, ఇది చాలా బాధాకరమైన విషయం· సోదర శాసనసభ్యులు కొంతమంది అసెంబ్లీలోకి ప్రవేశిస్తూనే సస్పెండు చేయించుకోవాలని వస్తున్నారు తప్ప ఇక్కడ సమస్యలను మాట్లాడదామన్న ఉద్దేశ్యంతో కనపడడం లేదు· వారు రావడంతోనే స్పీకర్‌గారి మీద నమ్మకం లేదు, సి·ఎం· మీద నమ్మకం లేదు, ముఖ్యమంత్రి వెన్నుపోటు దారుడు అంటూ, అసెంబ్లీలో ఉన్న ఎం·ఎల్·ఏ·ల మీద నమ్మకం లేదని అని చెబుతున్నప్పుడు వారు అసెంబ్లీకి ఎందుకు రావాలి? మాకు అర్థం కావడం లేదు· వీటన్నిటి మీద నమ్మకం లేనప్పుడు, గౌరవం లేనప్పుడు రాకూడదు· వీరు ప్రవర్తన ద్వారా వారి నాయకుడి యొక్క మనో ప్రవృత్తి తెలుస్తున్నది· వీరి చేష్టల ద్వారా కనపడుతున్నది·

(అంతరాయం)

నేను తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడినే· వీళ్ల చేష్టలే కాదు – మీరు అసలు ఒకసారి గమనించండి· శాసనసభ్యులందరిని పూచికపుల్లతో పోల్చిన ***

(అంతరాయం)

Mr. Speaker:- That will not go on record. Please take your seats. That name will not go into the records.

(Interruptions)

She is not the Member of this House and her name will not go on record.

(Interruptions)

*** Expunged as ordered by the Chair.

I request the Members to resume their seats.

శ్రీ ఇ. హరిబాబు:- అధ్యక్షా ఎం.ఎల్.ఏ.లను పూచికపుల్లలతో వర్ణిస్తూ, స్పీకర్‌ను, సి.ఎం.గారిని, అసెంబ్లీని గౌరవించక, మాట్లాడితే ప్రజలు ప్రజలు అంటున్నారు కాని ప్రజా సమస్యలు చర్చించడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- లెట్ హిమ్ స్పీక్.

శ్రీ ఇ. హరిబాబు:- అసెంబ్లీలో ప్రతి రోజు ఒక గంట సమయం వృధా చేసుకునే బదులు వాళ్ళు రాకుండా ఉంటేనే బాగుంటుంది. అసెంబ్లీ సమయం సేవ్ అవుతుంది. దయచేసి ఈ విధంగా ప్రవర్తించడం భావ్యం కాదని, మన అసెంబ్లీ పరువు ప్రతిష్టలు కాపాడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, అధ్యక్షా ...

Mr. Speaker:- The name of the person who is not the Member of this House will not go on record. Now, please take your seat.

(Interruptions)

I don't allow any person who is wearing banner shirt. Please go and remove your banner shirt and come then I will allow you.

శ్రీ జి. ఎర్రంనాయుడు:- అధ్యక్షా, ఇవ్వాళ మీరు వెన్నుపోటు దారుడు అని వ్రాసి ఉన్న బ్లాక్ షర్ట్సు తీసివేసి రమ్మని రూలింగు ఇవ్వడంలో ...

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ హియర్ మి ఫస్ట్. నేను చెప్పేది ముందు మీరు వినండి. మీకు పర్మిషన్ ఇచ్చింది బ్యానర్స్ ఉన్న బ్లాక్ షర్ట్సు వేసుకోకూడదా, లేదా అన్న దానిపైన మాట్లాడడానికి పర్మిషన్ ఇచ్చాను. దాని మీదే మీరు మాట్లాడాలి. Beyond that you are not supposed to speak. If you speak beyond that, it will not go on record.

శ్రీ జి. ఎర్రంన్నాయుడు (కోడవరం):- ఈ శాసనసభలో కూర్చుని ఇంతమంది పెద్దలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారంటే అసలు ఇది ఎంత దురదృష్ట విధానంగా ఉన్నదో నాకు అర్థం కావడం లేదు. ***

*** Expunged as ordered by the Chair.

(అంతరాయం)

Mr. Speaker:- That is not the issue here. I don't permit you.

శ్రీ జి. ఎర్రెన్నాయుడు:- ఇవ్వాళ ఇంత బాధలో ఆవేదనలో బ్లాక్ బట్టలతో వస్తే తప్పు కాదు. ఏదో పెద్ద మాటలు చెబుతున్నారు.

(సి.పి.ఐ., సి.పి.ఐ. (ఎం) సభ్యుల నుంచి అంతరాయం)

Mr. Speaker:- (addressing Sri G. Yerru Naidu) Please take your seat. I am not permitting you. I had already given my Ruling and my Ruling is very clear.

Sri P. Nageswara Rao:- Speaker Sir, I want to straighten the records. He has unnecessarily commented so many things. We don't want to be bound by it. గౌరవ సభ్యులు మాట్లాడుతూ వారు *** అంటున్నారు. I want to condemn it. వారు రామారావుగారి దగ్గరకు వెళ్ళి వారి పర్మిషన్ తీసుకుని ఆ మాట అనమనండి. Even today, Sir, they are on record. ఈ మిత్రపక్షాలు మళ్ళీ కావాలని he is trying at every level. Let them think twice before using that word. With all responsibility I am giving this statement. Let him withdraw those derogatory comments made against the Communist Party. We never bow our head before anybody. 1983 లో వంటరిగా నిలబడి 10 సీట్లు గెలుచుకున్నాము. ఆనాడు ఆ పది మందే కావలసి వచ్చింది... including this man. ఆయన వోట్లు ఆయనకు వస్తే మా వోట్లు మాకు వస్తాయి. There is an agreement and they cannot go on record. It must be expunged.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆయన అలా మాట్లాడడం భావ్యంగా ఉందా? సమంజసమా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అసెంబ్లీలో ఒకళ్ళమే ఉన్నా కూడా 10 మందికి ఎంత విలువ ఉందో అంతే విలువ ఉంటుంది. 1984లో నాదెండ్ల భాస్కరరావుగారు చేసిన ఇస్యూ తెలిసిందే. 1983లో మా రెండు కమ్యూనిస్టు పార్టీలు కలసి పని చేశాయి.

9.20 ఉ. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మమ్ములను ముందర పెట్టుకొని వాళ్ళు నడచిన రోజులున్నాయి. ఎర్రెన్నాయుడు మాట్లాడిన తీరు ఏమిటి? ఎర్రనాయుడు దేశం అంతా తిరిగి వచ్చారు ...

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

(at this stage Sri M.B. Chowhan, Dr. Abdul Rehman and other Members rose to speak)

Mr. Speaker:- Please take your seats. I am not allowing anyone. I have taken the opinion of the House as a whole. I have given my Ruling and my Ruling is stands as good as it was.

(ఇంటరప్షన్స్)

దయచేసి కూర్చోండి· నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు·

(Interruptions)

Mr. Speaker:- I request the Members to resume their seats.

శ్రీ ఎన్· హరికృష్ణ:- "ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం, ప్రజల్లోకి రండి" అని వాళ్ల పక్కాన సవాలు విసిరారు· వాళ్ల సవాలుకు నేను రెడీగా వున్నాను· *** రమ్మన మనండి· ప్రజల్లోకి వెళ్లి చూసుకుంటాను·

Mr. Speaker:- It is an unparliamentary word and that will not go on record.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్· హరికృష్ణ:- నేను కోరుకొనేది ···

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I request the Members who are wearing the banner shirts to leave the House and come with other shirts. I have already given my ruling. జనార్ధన్‌రెడ్డిగారూ మాట్లాడండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అసెంబ్లీలో ఒకరిప్పొనొకరు *** రమ్మని సవాళ్లు విసురుకుంటున్నారు· హరికృష్ణగారు ఎవరయినా రాజీనామా చేస్తే కంటెస్ట్ చేయాలని ఆలోచనతో ···

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I am not permitting any one except Sri P. Janardhan Reddy.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎంత మంత్రి అయినా గానీ *** రమ్మని' అనడం మాత్రం బాగా లేదు. మంత్రి *** మాట్లాడితే మంచిగా వుంటుంది.

మిస్టర్ స్పీకర్:- వారు అన్న మాట రికార్డులోకి వెళ్ళదు. I am reiterating my Ruling once again. The Members who are wearing the banner shirts should leave the House and come to the House by wearing other shirts. Then only they can participate in the proceedings of the House.

(Interruptions)

the rest of the Members may resume their seats.

(The Hon'ble Members wearing banner shirts did not go from their seats)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ప్రభుత్వం ఏమి చేస్తున్నది. మోషన్ మూవ్ చేయండి.

## కొంతమంది గౌరవ సభ్యులను సస్పెండు చేయుట గురించి

Mr. Speaker:- I request the Minister for Legislative Affairs to move the motion.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, under Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move:

"That the following Hon'ble Members be suspended from the service of the House for the rest of the Session"

Sarvasri

1. G. Muddukrishnama Naidu
2. A. Brahmanaiah
3. B.V. Mohan Reddy
4. M. Peda Rattaiah

*** Expunged as ordered by the Chair.

Sarvasri

5. B. Rajasekhar Reddy
6. N. Prasanna Kumar Reddy
7. M. Narasimhulu
8. Gadde Babu Rao
9. Ch. Ramachandra Rao
10. P. Indra Reddy
11. D. Ramesh Babu
12. Devineni Rajasekhar
13. Ch. Venkata Krishna Reddy
14. G. Butchaiah Chowdary
15. N. Moola Reddy
16. P. Mahender Reddy
17. Kolla Appala Naidu
18. M. Seshagiri Rao
19. Appaiah Dora. H
20. B. Janardhan
21. Karanam Ramachandra Rao
22. M. Ranga Reddy
23. Koneru Nageswara Rao
24. Y. Kista Reddy
25. G. Rammohana Rao
26. T.S.L. Naicker

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the following Members be suspended from the service of the House for the rest of the Session"

Sarvasri

1. G. Muddukrishnama Naidu
2. A. Brahmanaiah
3. B.V. Mohan Reddy
4. M. Peda Rattaiah
5. B. Rajasekhar Reddy
6. N. Prasanna Kumar Reddy
7. M. Narasimhulu

Sarvasri

8. Gadde Babu Rao
9. Ch. Ramachandra Rao
10. P. Indra Reddy
11. D. Ramesh Babu
12. Devineni Rajasekhar
13. Ch. Venkata Krishna Reddy
14. G. Butchaiah Chowdary
15. N. Moola Reddy
16. P. Mahender Reddy
17. Kolla Appala Naidu
18. M. Seshagiri Rao
19. H. Appaiah Dora
20. B. Janardhan
21. Karanam Ramachandra Rao
22. M. Ranga Reddy
23. Koneru Nageswara Rao
24. Y. Kista Reddy
25. G. Rammohana Rao
26. T.S.L. Naicker

(Pause)

The Motion was adopted and the Members were suspended from the service of the House for the rest of the Session.

---

Mr. Speaker:- I request the Members who are under suspension to leave the House.

(at this stage, the Members under suspension raised slogans "N.T.R. Zindabad")

9.30| సస్పెండు చేయబడిన గౌరవ సభ్యులందరిని మార్షల్స్ వచ్చి బయటకు తీసుకు వెళ్ళారు.

(అంతరాయం)

శ్రీ కె. యర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- స్పీకర్‌సార్ .....

వాయిదా తీర్మానం:
స్పీకరుగారి నివాస గృహంపై దాడి చేయుట గురించి

Mr. Speaker:- An adjournment motion was given on the issue of attack on the house of the Speaker. Though, it was disallowed, keeping in view the dignity, decorum, decency of the House and respect of the House uhder the Parliamentary democracy, I want to take up the issue i.e., "Attack on the house of the Speaker" now itself.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, Similarly, the issue of burning the boy alive should also be taken up.

Mr. Speaker:- That also will be considered.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది చాలా ముఖ్యమైన ఇష్యూ. స్పీకర్‌పైన దాడి చేసిన తరువాత ఎడ్జర్న్‌మెంటు మోషన్ తీసుకోకపోతే బాగుండదు. దయచేసి, ఎడ్జర్న్‌మెంటు మోషన్ తీసుకోండి. డిస్కషన్‌కు అవకాశం యివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఐ ఆల్‌సో అప్పీల్. ఇందాక కూడా చెప్పాను. అసాధారణ మైన పరిస్థితి ఏర్పడినప్పుడు ఎడ్జర్న్‌మెంటు మోషన్ మూవ్ చేస్తాము. లాస్టు టైమ్ కూడా డిస్కషన్ చేశారు. కొన్ని ఇష్యూస్‌మీద డిస్కస్ చేశాము. దీన్ని కూడా క్వశ్చన్ అవర్ అని కాకుండా ఇమ్మీడియేట్‌గా ఎడ్జర్న్‌మెంటు మోషన్ తీసుకొని ఎలౌ చేయాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకంటే ముఖ్యమైన ఇస్యూ లేదు. ఇవాళ మీరు ఆ స్థానంలో వుండవచ్చు. ఎవరు అయినా వుండవచ్చు, కాని, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ యొక్క, హౌసు యొక్క గౌరవం ఇమిడి వున్నది. కాబట్టి, అన్‌డెమాక్రటిక్‌గా చేశారు కాబట్టి, అసాధారణ మైన పరిస్థితి వున్నది కాబట్టి, ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను ఎలౌ చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అది అత్యున్నతమైన స్థానం, మొత్తం హక్కులను కాపాడేవారి మీద దాడి జరిగిన తరువాత అంతకంటె ప్రధానమైన అంశం ఏమి వుంటుంది. అందుకని తమరు ఎడ్జర్నమెంటు మోషన్‌ను ఆమోదించి చర్చకు పెట్టడం మంచిది. ఎందు కంటె, భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా చెడు సంప్రదాయాన్ని సృష్టించడం జరిగింది. కాబట్టి, దాన్ని తీవ్రంగా పరిగణించి, సభ్యుల యొక్క ఆవేదనను అర్థం చేసుకుని ఎడ్జర్న మెంటు మోషన్‌ను ఎలౌ చేయమని కోరుచున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇవాళ మీ ఇంటి మీద జరిగిన దాడి ఎన్నో రోజుల నుంచి నలుగుతున్న అంశం. చాలా ఆలోచించి ఒక పథకం ప్రకారం చేసిన చర్య అది.

అదే శాసనసభ నడుస్తున్నప్పుడు యిటువంటి చర్యను ఖండించినప్పటికీ ఎడ్జర్నమెంటు మోషన్‌ను ఎలౌ చేసి పేనల్ స్పీకర్‌గారిని కూర్చోబెట్టి చాలా తీవ్రంగా చర్చ జరిపించే అవకాశం కల్పించాలి· దీని తరువాత కఠినాతికఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నదని భావిస్తున్నాను· గతంలో ఎన్నో ప్రిసిడెంట్సు ఉన్నాయి· శాసనసభ గౌరవానికి భంగం వాటిల్లిన సందర్భాలలో కఠినాతికఠినమైన చర్యలను స్పీకర్ కార్యాలయం తీసుకున్న సంగతి మీకు తెలుసు· కాబట్టి, మొత్తం ప్రొసీడింగ్సును వాయిదా వేసి చర్చకు అనుమతి ఇవ్వాలని కోరుచున్నాను·

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, స్పీకర్‌మీద దాడి చేయడం, ఇది చాలా పెద్ద పని· దాని గురించి, ఎడ్జర్నమెంటు మోషన్‌ను మీరు ఎలౌ చేసి చర్చకు తీసుకోవాలని కోరుతున్నాను· స్పీకర్‌మీద దాడిచేయడం చాలా తప్పు· ప్రజాస్వామ్యంలో ఎవరికి అయినా అలా చేయడానికి హక్కు వుండదు· ఇంటికిపోయి దాడిచేయడం చాలా పెద్దపని· ఎడ్జర్నమెంటు మోషన్ ఎలౌ చేస్తే మంచిది·

Sri Asaduddin Owaisi:- Hon'ble Speaker Sir, I totally agree with my predecessor speakers who have formally supported the taking up of this adjournment motion. As the matter is of recent occurence and it has occured on the constitutional authority, this should be discussed by this House.

శ్రీ పి· పురుషోత్తమరావు:- సార్, మనకు యీ రోజు ఇంతకన్నా ప్రాముఖ్యత గల అంశం ఏమీ లేదు· తప్పకుండా ఎడ్జర్నమెంటు మోషన్ ఎలౌ చేసి దాని మీద డిస్కషన్ చేయవలసిందిగా కోరుచున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Speaker, Sir, It is well known and it is an established parliamentary norm in all parliamentary democracies that the Speaker is the symbol of the House. The attack on the Speaker is an attack on this House. We are a democratic country and all democratic forces must rise and must condemn such brutal incident. Nothing can be more urgent than this issue. It is our responsibility to protect this institution. Sir, I would request the Chair to adjourn all other busiñees and take upo this immediately.

(అంతరాయం)

శ్రీ గాది లింగప్ప (గూటి):- ప్రొటెస్టు సార్ .....

మిస్టర్ స్పీకర్:- వాట్ యీజ్ యువర్ ప్రొటెస్టు? .....

శ్రీ గాది లింగప్ప:- దాదాపు నిన్నటి నుంచి కూడా సభలో కొంతమంది మాట్లాడ డానికి పర్మిషన్ కావాలని అడుగుతున్నారు ఆ పర్మిషన్ యివ్వని కారణంగా వారు చెప్ప దలచుకున్న అభిప్రాయాన్ని వారు చెప్పడానికి అవకాశం యిక్కడ తమరు యివ్వలేదు. కాబట్టి, వారు ఆ నిరసనను అక్షరాల రూపంలో వ్రాసుకుని - వచ్చారు. షర్టులపై వ్రాసుకుని వచ్చినా కూడా మీరు పర్మిషన్ యివ్వని కారణంగా సస్పెండు చేశారు. దానికి నిరసనగా నేను కూడా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ గాదె లింగప్ప సభ నుంచి వాకౌట్ చేసారు)

9.40 ఉ. Mr. Speaker:- I have permitted Sri Vanka Satyanarayana.

(ఇంటరప్షన్స్)

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా ....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please resume your seats. I have permitted Sri Vanka Satyanarayana Garu.

శ్రీ జి. ఎర్రునాయుడు:- అధ్యక్షా, ఒక్క నిముషం.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను ఎలౌ చేయను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ఇది కేవలం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ప్రజాస్వామ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాక ఆల్ ఇండియాలో ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా చూడవలసిన అవసరం వుంది. అందుకొరకు తమరు మిగతా బిజినెస్‌ను ఎడ్జర్న్ చేసి ఈ ఎడ్జర్న్‌మెంట్ మోషనును ఎలౌ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విధంగా ఎలౌ చేసినట్లయితే భారతదేశం మొత్తంలోనే ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన వారము అవుతాము. ఇటువంటి ఘటన ఏ అసెంబ్లీ స్పీకర్ మీద జరగకుండా వుండాలంటే దీన్ని యిక్కడ తప్పకుండా చర్చించవలసి ఉంది. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన సమస్య మాత్రమ కాదు, భారతదేశం అంతటికీ సంబంధించిన సమస్య. రాజ్యాంగపరంగా వారు చేసింది చాలా నేరం. ఆ నేరాన్ని ఖండించవలసిన అవసరం వుంది.

శ్రీ జి. ఎర్రునాయుడు:- అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- నేను అనుమతించను. ఎర్రన్నాయుడుగారూ, కూర్చోండి.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- అధ్యక్షా, ఈనాడు స్పీకర్‌గారి ఇంటిమీద ఈ రకంగా దౌర్జన్యం చేయడం శాసనసభకే కాదు, మొత్తం డెమోక్రసీకే తీరని అవమానం. ఇది చాలా విచారకరమైన విషయం. ఇంతకంటే ముఖ్య విషయం మరొకటి వుందని నేను భావించడం లేదు. నేను ఒకటిన్నర దశాబ్దాలుగా శాసనసభ్యునిగా వున్నాను. ప్రస్తుతం ఎన్నో విచిత్ర పరిణామాలను చూస్తున్నాను. నేను ఇదే సభలో చాలా ఆవేశపడిన వారిని చూశాను. ఆవేశంగా మాట్లాడిన వారిని చూశాను. చివరకు ఎలా తయారయ్యారంటే, ఆవేశంతో మాట్లాడడం కాదు, మొరిగే దశకు వెళ్ళారు. ఇందుకు ఎంతో బాధపడు తున్నాను. మన స్పీకర్‌గారికి అన్యాయం జరిగితే డెమోక్రాటిక్ సిస్టంకే అన్యాయం జరిగి నట్లు అవుతుందనే బాధతో చెబుతున్నాను. వారికి స్పీకర్ పట్ల భక్తి వుంటే మరో రకంగా ప్రదర్శించమనండి, ఈ రకంగా మాత్రం కాదు, లేనిపోని గొడవలు చేసినట్లయితే, యిప్పటికే ఏ రకంగా అయితే క్రిందికి పోయారో, అంతకంటే క్రిందికి పోతారని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(వివిధ పార్టీల సభ్యుల నుండి హర్షధ్వానాలు)

**Mr. Speaker:- As per the mood of the House, I will take up the issue i.e., "Attack on the house of the Speaker" under adjournment motion.**

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు స్పీకర్‌గారి ఇంటిపైన తెలుగుదేశం పార్టీకి సంబంధించి యన్.టి.ఆర్. గ్రూప్‌తో సంబంధం ఉన్నవారు స్పీకర్‌గారి ఇంటికి వెళ్ళి అక్కడ ఆయనపైన దాడి చేయడానికి ప్రయత్నించడం, అక్కడ ధర్నా చేయడం, ఫర్నిచర్ విరగ్గొట్టడం చాలా విచారకరమైన విషయం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి యిప్పటివరకు స్పీకర్‌పైన ఇటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదు. మా పార్టీ తరపున మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వడం జరిగింది. దాన్ని స్పీకర్‌గారు అంగీకరించి, వేరే బిజినెస్‌ను ప్రక్కకు పెట్టి, డిస్కషన్ ఎలౌ చేసినందుకు స్పీకర్‌గారికి ధన్యవాదాలు. డిసెంబర్ 1, 94 మరియు డిసెంబర్ 5, 94 లో జరిగిన ఎలక్షన్స్‌లో ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకొని, విశ్వాసంతో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించడం జరిగింది. ప్రజలు ఆ పార్టీపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెడతారని అనుకున్నారు. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి, ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజలకు చేసిన వాగ్దానాలను మరచిపోయి ప్రవర్తించారు. మాపార్టీకి సంబంధించి 26 మంది సభ్యులమే శాసనసభకు వచ్చినా ప్రజలు యిచ్చిన తీర్పును మేము

సగౌరవంగా అంగీకరించడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎన్.టి. రామారావుగారు ప్రజలు ఏ నమ్మకంతో, ఏ విశ్వాసంతో అయితే తెలుగుదేశం పార్టీని గెలిపించారో, ఆ నమ్మకాన్ని వమ్ముచేశారు. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ఆయన రాష్ట్రాన్ని పరిపాలించడం మరచిపోయి, రాజ్యాంగేతర శక్తి మాటలు వింటూ, ప్రజల పనులు పట్టించుకోకుండా వుంటూ వచ్చారు. ఆయన ముఖ్యమంత్రి అయినప్పటికీ ఆ విధంగా ప్రవర్తించకుండా, వేరే వారు ముఖ్యమంత్రి అయినట్లు, వారే రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నట్లు భావించి రాజ్యాంగేతర శక్తి మాట వింటూ వచ్చారు. అందువల్ల ప్రజలు కానివ్వండి, ఎన్.టి. రామారావుగారి వెంబడి వుండే శాసనసభ్యులు కానివ్వండి, మంత్రులు కానివ్వండి 'రాజ్యాంగేతర శక్తి ఈ రాష్ట్రాన్ని పరిపాలించడం మంచిది కాదు' అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి పదవిని శ్రీ చంద్రబాబునాయుడుగారికి అప్పగించడం జరిగింది. అది వారి పార్టీ అంతర్గత వ్యవహారం అయినందున ఆ విషయాలలోకి పోను. జరిగిన సంఘటనలను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ రాజ్యాంగేతర శక్తి మరెవరో కాదు, *** వారు ఎన్నో విషయాలు మొన్న బహిరంగ సభలో కూడా మాట్లాడడం జరిగింది. ఇక్కడ వున్న ప్రభుత్వాన్ని వారు ఛాలెంజ్ చేయడం జరిగింది. ప్రూవ్ చేయండి అనడం జరిగింది. వారు (ఇప్పుడున్న ప్రభుత్వం) ప్రూవ్ చేస్తారో లేదో నాకు తెలియదు మేము కొన్ని ఛార్జెస్ పెట్టడం జరిగింది. రామారావుగారికి సంబంధించి, వారి కరప్షన్, అవినీతికి సంబంధించి, ఈ రాష్ట్రాన్ని మిస్‌రూల్‌గా పరిపాలించడం గురించి, ఈ అంశాలన్నీ ప్రజల దృష్టికి తీసుకురావడం జరిగింది. కరప్షన్ విషయంలో మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాము. నేను ఆ వివరాలలోకి పోవడం లేదు. ప్రజలు రామారావుగారిని నమ్ముకున్నారు. రామారావుగారు ప్రజలను వెన్నుపోటు పొడిచారు. వెన్నుపోటు పొడిచింది రామారావుగారు. ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, రామారావుగారు తీసుకున్న కార్యక్రమాల వల్ల ప్రజలకు యిబ్బంది కలిగింది. ప్రజలకు యిబ్బందులు, కష్టాలు కలిగాయనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈనాడు రామారావుగారితో సంబంధం వున్న ఎం.ఎల్.ఏలు స్పీకర్‌గారి ఇంటి వద్ద ప్రవర్తించిన తీరే కాకుండా, యిక్కడ హౌస్‌లో కూడా ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో మనమందరం చూస్తూనే వున్నాము. రామారావుగారిని తొలగించి చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయినారు. అది వారి పార్టీ అంతర్గత వ్యవహారం. రామారావు వర్గంవారు 'చంద్రబాబునాయుడు వెన్నుపోటుదారుడు, అతను నశించాలి' అని అంటున్నారు. శాసన సభను ప్లాట్‌ఫారం చేయకుండా పార్టీ ఆఫీసులోనో, లేక బయటనో పార్టీ ఎఫైర్స్ మాట్లాడితే బాగుంటుంది. ప్రజలు ఎంతో నమ్మకంతో విశ్వాసంతో మనలను గెలిపించి అసెంబ్లీకి పంపించారు. ఇక్కడ ప్రజా సమస్యలను చర్చించవలసి వుంటుంది. అటువంటిది ప్రజా సమస్యలను గురించి చర్చించకుండా పార్టీ సమస్యల గురించి రెండు రోజులుగా ఈ శాసనసభను డిస్టర్బ్ చేయడం సరియగు పద్ధతికాదు. ఎవరు వెన్నుపోటుదారులు అనేది

***Expunged as ordered by the Chair.

తెల్చుకోదలచుకుంటే పార్టీ లెవెల్‌లో తేల్చుకోమనండి. ఈ విధంగా ప్రవర్తించడం సమంజసం కాదనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, ఈనాడు స్పీకర్‌గారి ఇంటికి వీరంతా వెళ్లడం స్పీకర్‌గారి పైన ఎటాక్ చేయడం జరిగింది. స్పీకర్‌గారిపైన ఎటాక్ చేయడం ఇది మొదటిసారి కాదు. ఇది రెండవసారి. ఇంతకుముందు, శాసనసభా సమావేశాలు జరిగేటప్పుడే స్పీకర్‌గారి ఇంటిపైన బాంబు వేయడం జరిగింది. శాసనసభకు రక్షణ కల్పించే వ్యక్తిపైనే ఎటాక్ జరిగింది. శాసనసభా సభాపతికే ప్రభుత్వం రక్షణ కల్పించకపోతే ఎలా? స్పీకర్‌గారికే రక్షణ లేనట్లయితే ఎలా అని తమద్వారా ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. రాష్ట్రంలో ఈనాడు శాంతిభద్రతలు పూర్తిగా లేనట్లుగా కనపడుతున్నాయి. ఈనాడు కొంత మంది మంత్రులు తమకు కావలసిన అధికారులను కావలసిన విధంగా ట్రాన్స్‌ఫర్ చేయించడం మొదలైనవి జరుగుతున్నాయి. రోజూ పేపర్లలో చూస్తూ వున్నాము మంత్రిగారు చెబితే ఎ.పి. గారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ డిమోరలైజ్ అవుతోందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. దీన్ని పొలిటిసైజ్ చేయడం వల్ల పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని వారికి, అధికారులకు ఎక్కడకు వెళ్లినా పని చేయలేని పరిస్థితి ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ, సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ విధంగా ఈనాడు స్పీకర్‌గారి ఇంటికి వెళ్లి ఆ విధంగా బిహేవ్ చేయడం, ఖండించదగిన విషయం అనే అంశం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.
9.50 ఉ. ఇప్పటివరకు ప్రజాస్వామ్యంలో ఈ విధంగా స్పీకర్ ఇంటి మీద, ఆయన మీద దాడి చేయడం చూడలేదు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారాయణరావుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు, వారి దగ్గర డెమక్రటిక్ పద్ధతిలో ధర్నా చేశాం. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రీపాదరావుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు మీరు వారి ముందు ధర్నా చేశారు కాని ఇలా ఎప్పుడూ చేయలేదు. ఈ రోజు అసలు విషయాలు బయటపడుతున్నాయి. ఏ విధంగా రామారావు వర్గం వారు మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారో బయటపడుతున్నది. స్పీకర్‌మీద యటాక్ చేయడమంటే, మొత్తం ప్రజాస్వామ్యం మీదే యటాక్ చేయడం అని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. స్పీకర్ ఇంటిమీద, స్పీకర్ మీద దాడిచేస్తూ ఉంటే, పోలీసు డిపార్టుమెంట్ ఏమి చేస్తున్నది? ఇంటిలిజెన్సు డిపార్టుమెంట్ ఏమి చేస్తున్నదని నేను అడుగుతున్నాను. దాడి జరిగిన తరువాత పోలీసు డిపార్టుమెంట్‌కు తెలుస్తున్నది అంటే ఆశ్చర్యకరంగా వుంది. అంతేకాకుండా దాడి జరుగుతున్నప్పుడు విధి నిర్వహణలో ఉన్న అధికారులందరి మీద చర్యలు తీసుకోవాలి. స్పీకర్‌మీద దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇటువంటి దారుణం దేశంలో ఎక్కడా జరగలేదు. తెలుగుదేశం పార్టీలోనివారు ఇటువంటివి జరిపించి, రికార్డులు సృష్టించబోతున్నారు. దీనికి బాధ్యులైన వారి మీద ఈ సెషన్‌లోనే – ఒట్టిగా సస్పెండ్ చేయడం కాదు – కఠినమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా మనవిచేస్తున్నాను. ఈ దాడిని మా పార్టీ తరఫున నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను. దాడి చేయడం చాల తప్పు, అవమానకర, నీచకరమైన విషయం. వెంటనే బాధ్యులైన వారిని గుర్తించి, చర్యలు

తీసుకోవాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ ఇంటి మీద జరిగిన దాడిని మా పార్టీ నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాను. అధ్యక్షా, దీనిని ప్రజాస్వామ్యం మీద జరిగన దాడిగా నేను భావిస్తున్నాను. ఆంధ్ర దేశ శాసనసభ ప్రజలు ఎన్నుకొన్న శాసనసభ. ప్రజల యొక్క కార్యక్రమాలు చూడవలసిన శాసనసభలో ఈ సమావేశాలు జరగకూడదనే ఉద్దేశ్యంతో, దీనిని ఆపుచేయాలనే ఉద్దేశ్యంతో స్పీకర్ ఇంటి దగ్గర ధర్నాచేసి, దాడిచేసి, ఆయన్ని హౌజ్‌కు రానీయకుండా, ఎనిమిదిన్నరకు జరగ వలసిన సెషన్ జరుగకుండా అసాధారణమైన పరిస్థితిని సృష్టించాలనే దురుద్దేశంతో ఒక కుట్ర పన్నారని అర్థమవుతున్నది. స్పీకర్ ఇంటి దగ్గర ధర్నాచేసి, ఇంటి మీద యటాక్ చేయడమే కాకుండా, హిమాయత్‌నగర్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ వద్ద బస్సులమీద రాళ్ళు విసిరి, అద్దాలు పగులగొట్టారు. ప్యాసెంజర్స్‌కు దెబ్బలు తగిలాయి. ఆటోలు మీద కూడ రాళ్ళు విసిరారు. చట్ట ప్రకారం, ప్రజాస్వామ్య పద్ధతుల్లో నమ్మకం లేని వారు, ధైర్యం లేని వారు చేసే పని ఇదే. అందుకని చర్యలను ఏ పరిస్థితుల్లోనూ సహించడానికి వీల్లేదు. దీనిని కండెమ్ చేయవలసిందే. ఈ ప్రభుత్వం ఒక శాసనసభ స్పికర్ ఇంటికే రక్షణ కల్పించలేకపోతే, ఆ శాసనసభ స్పీకర్ క్రింద ఉండే మా అందరికీ ఎవరు ప్రొటెక్షన్ ఇవ్వాలండీ? ఈ పరిస్థితి చూస్తూ ఉంటే ఈ హౌజ్‌లో ఉన్నటు వంటి సభ్యులందరికీ ఇది ప్రమాదకర సూచన అని నేను భావిస్తున్నాను. అధ్యక్ష స్థానాన్ని గౌరవించడం ప్రతి సభ్యుని యొక్క కర్తవ్యం. అట్లాగే ఏ పార్టీ అయినా సరే, ప్రజా స్వామ్యయుతంగా ఎన్నికల్లో పాల్గొని, మెజార్టీ వచ్చిన తరువాత వారు కూడ స్పీకర్‌ను ఎన్నుకొంటారు. సార్, ఇది భావితరాల వారికి ఒక ప్రిసిడెంట్‌గా మారిపోతుంది. ఇది పదవ శాసనసభ. రేపు రాబోయే 11వ శాసనసభలో శాసనసభ స్పీకర్‌ను గౌరవించే సాంప్రదాయం ఉండదు. By one and all it should be condemned. Not only condemned but the persons behind this must be identified. నాకు ఎందుకో ఈ గవర్నమెంట్ చర్యలు తీసుకోవడంలో విఫలమైనట్లు అర్థమవుతున్నది. ఇందాక జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లు, గతంలో కూడ స్పీకర్ ఇంటి మీద బాంబులతో దాడి చేశారు. అది జరిగిన తరువాత ఇంటి చుట్టుప్రక్కల శాంతిభద్రతలను కాపాడటంలో ఇంటిలి జెన్స్ డిపార్టుమెంట్ ఏమి చేస్తున్నది? ఒకసారి స్పీకర్‌గారికి అగౌరవం జరిగితే మొత్తం ఈ హౌజ్‌కే అగౌరవం జరిగినట్లు. ఆ ఛైర్‌కే మన్నన లేకపోతే, ఇక మాకు మన్నన ఎట్లా ఉంటుందండీ? He is the Custodian of this Legislature. కస్టోడియన్‌కే ఈ పరిస్థితి వస్తే, చాలా గందరగోళ పరిస్థితులు సృష్టించినవారవుతారు. వారికి ఈ విధంగా ఎవరు సలహాలిస్తున్నారో గాని, నాకు తెలిసినంతవరకు, అవి తప్పుడు సలహాలు. అవి మునిగిపోయేవి. ఏదైనా కొద్దిపాటి పలుకుబడి ప్రజల్లో ఇప్పటికీ వారికి ఉందంటే, ఈ సంఘటనతో మొత్తం తుడిచికొనిపోయినట్లే. ఇందాక కూడా ఈ హౌస్‌లో జరిగిన పరిస్థితి చూశాం. దీనికి బాధ్యులు ఎవరో నేను ఫలానా వారని చెప్పలేకపోయినా, ఎవరు చేశారో

ఫ్లాష్ చేసి, వారి మీద చర్యలు తీసుకోవాలి. ఈ విషయాన్ని మేము తీవ్రంగా పరిగణిస్తూ, ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నదో చెప్పాలని కోరుతున్నాను. ఈ సంఘటనను ఈ శాసనసభలోని అన్ని పార్టీల వాళ్ళు ముక్తకంఠంతో ఖండించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రధానంగా స్పీకర్ మీద దాడి అన్నది అసలు ప్రజాస్వామ్యం మీద దాడి అని నా అభిప్రాయం. ప్రజాస్వామ్య సంస్థ ఇది. ఈ సంస్థకు ఆయన కస్టోడియన్. అసలు ఆయన పైనే దాడిచేసే పద్ధతి అన్నది ప్రజాస్వామ్యం మీద దాడి చెయడమే. ఒకవేళ వారికి కోపం వస్తే, నిరశన తెలియచేయడానికి ప్రజాస్వామ్యబద్ధమైన అనేక అవకాశాలు, పద్ధతులున్నాయి. అంతేకాని, బుద్ధిబలం పోయి, భుజబలం ప్రదర్శించడం అన్నది మంచిది కాదు. ఇదే పరిస్థితి కనుక ఉంటే ఏ సంస్థ కూడ పని చేయలేదు. ప్రజాస్వామ్యం మీదనే నమ్మకం పోయే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇటువంటి వాటిని ఏ విధంగానూ సాగనివ్వకూడదని మీద్వారా మనవిచేస్తున్నాను.

అట్లాగే మరొక సంగతి అధ్యక్షా, మా దగ్గర చాల మొరటు నామెత ఉంది. "కొండంత కన్ను పెట్టుకొని చూస్తున్నాడు...." అని. ప్రజలు మనం తీసుకొంటున్న ప్రతి చర్యను చాల సునిశితంగా చూస్తున్నారు అనడానికి జరిగిన పరిణామాలే చెబుతున్నాయి. ఇదివరకు రామారావుగారు ప్రభుత్వంలో ఉండి ఒకేసారి 30 మంది మంత్రుల్ని ఊడబెరికి, ఇష్టం వచ్చినట్లు చర్యలు తీసుకొంటే, ప్రజలు ఆయన్ని దింపేశారు. ఆ తరువాత కాంగ్రెస్ వారిని గద్దెపైన కూర్చోబెట్టారు. గడిచిన అయిదు సంవత్సరాల్లో కాంగ్రెస్ వారు "మీరు ఇంత తిన్నారంటే, మీరు అంత తిన్నారు" అంటూ మూడు మంత్రివర్గాలను మార్చుకొని, ప్రజల సంగతి పట్టించుకోకపోతే, తిరిగి వారిని దించి, రామారావుగారికి ప్రభుత్వం అప్ప చెప్పారు. ఆ సంగతి గుర్తెరగకుండా, మనం ఏం చేసినా చెల్లుతుందని అనుకోవచ్చు. కాని అది చాలా అపరాధం అని నేను చెప్పదలచుకొన్నాను. కాబట్టి ఈ విధమైన భుజబలాన్ని ఉపయోగించి, అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్న స్పీకర్ మీద దాడి చేయడం క్షమించ రానిది. మీకు ఇష్టం లేకపోతే పోనీ. ఒక్కొక్క సందర్భంలో మనకు అయిష్టం అయినవి కొన్ని జరగవచ్చు. అంత మాత్రాన స్పీకర్ ఇంటి మీద దాడిచేసి, దౌర్జన్యం చేయడం క్షమించదగింది కాదు. ఈ విధంగా చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. ప్రజాస్వామ్య అధిపతుల మీద దాడిచేయడం ఏ విధంగానూ తగదు. ఇది రామారావుగారికి గౌరవం కాదు. స్పీకర్‌గారిపైన దాడిచేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతూ, మా పార్టీ తరఫున నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

10-00 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గారి యింటి మీదకు కొందరు దౌర్జన్యంగా కర్రలతో వచ్చి దాడిచేయడం, స్పీకర్‌గారి యింటి లోకి పోయి ఏదో నేరానికి పాల్పడాలనే ఉద్దేశ్యంతో వ్యవహరించడం యిది చాలా

దురదృష్టకరమైన సంఘటన, దీనిని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఎందుకంటే ఈనాడు రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, ప్రజలతో బాటు యావత్ భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్నదని నేను మనవిచేస్తున్నాను. భారతదేశం ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. ఈ ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా రాష్ట్ర శాసనసభల ద్వారా, పార్లమెంటు ద్వారా పూర్తి న్యాయాన్ని, పూర్తి సమానతను ఈ సమాజంలో యింకా స్థాపించలేదనే అభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్యం మీద కొన్ని సందర్భాలలో నమ్మకం సడలుతున్న పరిస్థితులున్నప్పటికీ ఈనాడు భారతదేశంలో ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా మాత్రమే పరిరక్షించుకోవాలి. యావత్ ప్రపంచంలో భారతదేశం తల ఎత్తుకునే విధంగా చూసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. మన రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిపోతున్నాయి. అత్యధిక మెజారిటీతో ప్రజలు తీర్పు చెబుతున్నారు. రాజకీయ పరిజ్ఞానం లేని అమాయక ప్రజలు కూడా రాజ్యాంగబద్ధంగా స్పందిస్తున్నారు. ఎన్.టి.ఆర్.గారి ప్రభుత్వం వచ్చింది. 5 సంవత్సరాలు పద్ధతిగా పరి పాలించాలి. దురదృష్టవశాత్తు చీలికలు వచ్చాయి. అది పార్టీకి సంబంధించిన విషయం. గవర్నరుగారు గుర్తించడం, శాసనసభ సమావేశం కావడం జరిగాయి. ఎన్నికయిన వారందరూ నా బొమ్మతోనే గెలిచారు కాబట్టి నిరోధిస్తామని, వారు రాజకీయంలో వుండ కుండా, రాష్ట్ర శాసనసభ కొనసాగకుండా చేద్దామని, సమావేశాలు డిస్టర్బు చేద్దామని, అదీ కాకపోతే దౌర్జన్యం చేద్దామనుకోవడం మంచిది కాదు. ఎన్.టి. రామారావుగారికి తెలుసో తెలియదో, ఆలోచించాలి. ఎన్.టి.ఆర్.గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్ల పెద్దగా ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. ఇటువంటి చర్యల వల్ల ప్రజల అభిమానాన్ని కోల్పోయే ప్రమాదం వుంది. ఆలోచించుకోవాల్సిన అవసరం వుంది. స్పీకరుగారిపై వ్యక్తిగతంగా కొన్ని అభిప్రాయాలు వుండవచ్చు. అయ్యదేవర కాళేశ్వరరావువంటి మహనీయులు స్పీకరు పదవిని అలంకరించారు. మొన్ననే వారి విగ్రహం కూడా ప్రతిష్ఠించారు. మా చిన్నతనంలో అటువంటి స్పీకరు పట్ల ఎంతో గౌరవం ప్రదర్శించే వారు. ప్రస్తుతం స్పీకరు స్థానాన్ని అగౌరవపరిచే పరిస్థితి రాష్ట్రంలో వస్తోంది. ఇది దురదృష్టకరమైన విషయం. శాసనసభలో వారి చర్యలకు ప్రివిలేజ్ అబ్జక్షన్సు కూడా పెట్టాం. పార్టీలో 50 మంది సభ్యులైనా వుండాలి. స్పీకరుగారి నమ్మకం కోల్పోతే అవిశ్వాస తీర్మానం పెట్టవచ్చు. కనీసం 50 మంది బలం కూడా లేని పార్టీ శాసనసభలో అల్లరి సృష్టించడం, యింటికి పోయి ఎటాక్ చేయాలనుకోవడం సరైనది కాదు. స్పీకరు చాలా శక్తివంతుడనే అభిప్రాయం వుంది. ఎంత శక్తివంతుడో చట్టప్రకారం అంత నిస్సహాయుడు. 194 ఆర్టికల్ ప్రకారం ప్రివిలేజెస్ వున్నాయి. ఆ ప్రివిలేజెస్ ప్రకారం స్పీకరుగారికి హౌసులో మద్దతు యిచ్చి ఓటు యిస్తేనే వస్తుంది. లేకపోతే వారికి అధికారం పరిమితంగా వుంటుంది. ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం కాబట్టి హౌసులో స్పీకరుగారి రూలింగుకి ఎంతో గౌరవం ఉంది. స్పీకరుగారికి యింటిలో భద్రత గురించి ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు, పోలీసులు చూడాలి. స్పీకరు స్థానాన్ని గౌరవించాలి. ముఖ్యమంత్రిగారిని, హోం మినిస్టరుగారిని కోరేది, అటువంటి వారిపై

కఠినాతికఠినమైన చర్యలు తీసుకోవాలని, వెనుకకు పోకండి. కేసులు కోర్టులో పెండింగు వున్నాయి. ఢిల్లీలో స్పీకర్స్ కాన్ఫరెన్సులో 194 ఆర్టికల్ ప్రకారం సంక్రమించిన హక్కుల గురించి కూడా చర్చించారు. కోర్టులనుంచి సమన్సు వచ్చినప్పుడు కూడా సీరియస్‌గా తీసు కోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయం వచ్చింది. స్పీకర్‌గారి యింటిముందు దౌర్జన్యానికి దిగిన వారిని అరెస్టుచేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ముఖ్య మంత్రిగారు నిగ్రహంవహించి రాష్ట్రంలో ప్రజాస్వామిక విలువలను, స్పీకరు గౌరవాన్ని కాపాడాలని కోరుతూ, మరొకసారి యిటువంటి చర్యల్ని ఖండిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- افسوس کا مقام ہے کہ اسپیکر صاحب کے مکان پر حملہ پہلی مرتبہ نہیں ہے بلکہ اس سے پہلے بھی ان کے گھر پر بم سے حملہ کیا گیا تھا۔ اسوقت کیا کارروائی کی گئی؟ آج تک معلوم نہیں ہوسکا۔ کون کون گرفتار ہوئے۔ حکومت انکے خلاف کیا کارروائی کی ہے۔ اس راز کو پردہ میں رکھا گیا ہے۔ دوسری مرتبہ اسپیکر صاحب کے گھر پر حملہ جمہوریت پر حملہ کیا گیا۔ نظریات سے اختلاف ہوسکتا ہے۔ آپ کو اسپیکر صاحب سے اختلاف ہوسکتا ہے۔ اسپیکر صاحب کے گھر پر حملہ کرکے انھیں دبانے کی کوشش کرنا ہم سمجھتے ہیں کہ ھندوستان میں جمہوریت باقی نہیں رہیگی۔ چیف منسٹر صاحب سے میری گزارش ہے کہ آپ کی انٹلیجنس ناکام ہوگئی ہے۔ اس اشتعال انگیزی کے اندر جو بھی ملوث ہیں انھیں گرفتار کیا جائے۔ میں جب اسمبلی آرہا تھا دیکھا تو حمایت نگر کے پاس سڑکوں پر پتھر پڑے ہوئے تھے۔ بسوں کو نقصان پہنچایا گیا تھا۔ اس ہنگامہ کے اندر جو بھی لوگ ملوث ہیں انھیں فوری گرفتار کرنا چاہیئے اور ان کے خلاف قانونی کارروائی کرنا چاہیئے اسمیں کتنے بھی بڑے لوگ شامل ہوں یہاں تک کہ اگر ایم ایل ایز بھی شامل ہیں تو ان کے خلاف بھی کارروائی کرنا چاہیئے۔ جمہوریت کو بچانے کی ضرورت ہے۔ حملہ کرنیوالوں کے خلاف کارروائی کرنا چاہیئے اور اسکے پیچھے سازش کیا ہے عوام کے سامنے لانا چاہیئے۔ آج جمہوریت کو بچانے کی ضرورت ہے اسپیکر صاحب کے گھر پر جو حملہ ہوا اس واقعہ کو چھپانے کی کوئی ضرورت نہیں ہے انٹلیجنس ناکام ہوگئی ہے۔ پولیس کام نہیں کررہی ہے۔ ہنگامہ ہورہا ہے۔ پتھر بسوں پر مار کر انھیں توڑا جارہا ہے۔ پولیس کچھ نہیں کرسکی۔ میں چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ اسپیکر صاحب کے گھر پر جو حملہ کیا گیا ہے اسکی انکوائری کرکے خاطیوں کو گرفتار کرنا چاہیئے اور ان لوگوں کے خلاف قانونی کارروائی کرنا چاہیئے۔

10.10 ఉ. Sri Asaduddin Owaisi:- Hon'ble Deputy Speaker Sir, our party condemns the attack on the residence of the Hon'ble Speaker. It amounts to an attack on democracy, an attack on the moral fabric of Indian society and an attack on the dignity and integrity of this House. This is a dangerous trend which is developing in a democracy and these assailants

are anti-democratic forces. I request the Government to take stern action against these persons who are causing fear in the minds and hearts of the people functioning in a democracy. The last point which I have to raise is - this attack on the residence of the Hon'ble Speaker shows how effective our police force is and how effective our Intelligence Department is. This is a second attack on the residence of the Hon'ble Speaker and it should condemned and the culprits, whatever high positions they hold, should be punished. I once again condemn the attack on the house of the Hon'ble Speaker.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, స్పీకర్‌గారి ఇంటిపై ఈరోజు జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇటువంటి దాడి నీతిబాహ్యమైన చర్య అని మనవిచేస్తున్నాను. ఈ విధంగా అమానుషంగా ప్రవర్తించడం అనేది మనం చూస్తున్నాము. నేరప్రవృత్తి కలవారు రాజకీయాలను కలుషితం చేస్తున్నారు అనేదానికి ఈ సంఘటన రుజువు. మనం ఎన్నోసార్లు చూస్తున్నాము. ప్రజాస్వామ్యబద్ధంగా స్పీకర్‌గారు నడుస్తున్నారు. ఏదన్నా సమస్యలు వుంటే రాజకీయాలకు ఎన్నో ప్లాట్‌ఫారమ్స్ వున్నాయి. ఆవిధంగా కాకుండా దౌర్జన్యంతో రాజకీయవాదులు ఇటువంటి నీతిబాహ్యమైన పనులు చేయకూడదు. రాజకీయంగా ఎదుర్కోవాలి గాని దౌర్జన్యంచేసి భయభ్రాంతులను చేసి, టెర్రరిజం చేసి, విధ్వంసం సృష్టించడం అనేది తీవ్రమైన పొరబాటు. దీనిని మనం అందరం ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఉంది. స్పీకర్‌గారు ఆంధ్రదేశ శాసనసభయొక్క గౌరవనీయమైన వ్యక్తి. సభ గౌరవాన్ని కాపాడవలసినవారు. వారిమీద ఈ రోజు దాడి జరిగింది. ఇంతకుముందు ఎవరయితే ముఖ్యమంత్రులు, మంత్రులు చేసినవారు ఉన్నారో వాళ్ళు, అసెంబ్లీని ముట్టడించండి, ఎం.ఎల్.ఏలను పట్టుకురండి, గందరగోళం చేయండి, అని గవర్నర్‌ను కాదని, స్పీకర్‌ను కాదని, ముఖ్యమంత్రిని కాదని అన్నింటికీ నేను అనే పరిస్థితి ప్రజాస్వామ్యం అంటే అర్థం తెలియనివారు రాజకీయాలకు రావడంతో జరుగుతోంది. ప్రజలంటే, దేశం అంటే, ప్రభుత్వం అంటే, పార్టీ ఏమి అంటే తెలియని వారు రాజకీయాలలో కొనసాగడంవలననే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజలను కూడ గట్టుకొని ప్రభుత్వం వద్దకు పోలేని పరిస్థితి వున్నప్పుడు స్పీకర్‌గారిమీద కోపం చూపించడం మంచిపద్ధతి కాదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపురం):- అధ్యక్షా, అసెంబ్లీలో ముఖ్యమైన డిస్కషన్ జరుగుతుంటే, శాసనసభ్యులు సీరియస్‌గా వినకపోతే ఎట్లా? మనం శాసనసభను గౌరవించాలి. నేను శాసనసభ్యులకు ప్రత్యేకంగా మనవిచేసేది ఏమిటంటే, అసెంబ్లీలో డిస్కషన్ జరిగేప్పుడు అందరూ మౌనంగా, శ్రద్ధగా విని విషయాలు తెలుసుకోవాలి. అంతేకాకుండా మినిస్టర్ల వద్దకు శాసనసభ్యులు వెళ్ళి ఆ విధంగా మాట్లాడడం పద్ధతికాదు. దీనిపై తమరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ నిశ్శబ్దంగా వుండాలని కోరుతున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- రాజకీయాలు భూమిమీద నడపాల్సిన అవసరం ఉంది. ఆకాశానికి నిచ్చెనలు వేసి కలలు కనే రాజకీయవేత్తలు ఏమయినారో మనకు అనుభవమే. అధికారం చేపట్టినప్పటినుంచి ప్రజానీకాన్ని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సభలు, సన్మానాలతో కాలం గడిపేవారు రాజకీయాలలో మనుగడ సాగించడం కానిపని. అటువంటివి దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా కండ్లు తెరవాల్సిన అవసరం ఉంది. నేరప్రవృత్తిగల రాజకీయవాదులకు గతంలో ఎటువంటి పరిస్థితి వచ్చిందో మీకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏవిధంగా వచ్చింది? కోస్తా జిల్లాలలో కులమత విద్వేషాలు జరిగాయి, బాంబుల సంస్కృతి ఎవరితో వచ్చింది? ఖూనీకోరు రాజకీయాలు ఏవిధంగా వచ్చాయో అందరికీ తెలుసు. దానిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించకుండా, ఎంకరేజ్ చేస్తే పెద్దలు, ముఖ్య మంత్రులు, మంత్రులుగా చేసినవారే ఈ విధంగా ఆలోచిస్తే సామాన్య ప్రజానీకం ఏవిధంగా ఆలోచించాలి? డ్రామా డైలాగులతోటి, రౌడీయిజంతోటి ప్రయోజనం లేదు. ఒకవైపు రౌడీయిజం, మరొకవైపు దౌర్జన్యం. ఈ విధంగా ఉంటే ప్రజాస్వామ్యం ఏవిధంగా మనగలుగుతుంది? దీనిని అర్థం చేసుకొని నీతిబాహ్యమైన రాజకీయపార్టీలు, రాజకీయ పెద్దలు దీనిని గుర్తించి తమ పంథా మార్చుకోవాలి. స్పీకర్‌గారి ఇంటిపై దాడి జరిగిందంటే కఠినంగా దోషులను దండించవలసిన అవసరం ఉంది. లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం చెప్పలేమని మనవిచేస్తూ, దాడిచేసిన వారిని ఐడెంటిఫై చేసి కఠినమైన చర్యలు తీసుకో వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి):- అధ్యక్షా, ఈరోజు తెల్లవారుఝామున మన స్పీకర్‌గారి ఇంటిదగ్గర ఎటాక్‌చేయడం జరిగింది. ఇదివరలో కూడా ఎన్నో పర్యాయాలు స్పీకర్‌ను టార్గెట్‌గా పెట్టుకొని బాంబులు కురిపించడం జరిగింది. ఆగస్టు 27, 28 తేదీలలో కూడా ఈవిధంగా జరగడం మనం చూశాము. ఈ విధంగా టైమ్ టు టైమ్ స్పీకర్‌ను టార్గెట్‌గా పెట్టుకొని దుర్భాషలాడడం, పోడియం వద్దకు పోవడం, మైకులు పగులగొట్టి రభసచేసే సందర్భం చూస్తే, శాసనసభలో బాధ్యతాయుతమైన సభ్యులు ఊరుకోవడం దానిని ఎంకరేజ్ చేసినట్లే అవుతుంది. అసలు స్పీకర్‌గారు చేసిన తప్పు ఏమిటి? 227 మంది శాసనసభ్యులు పక్షాన వున్న నాయకుడిని సమర్థించడం తప్పా? అపోజ్ చేసినవారు ఒక్కరూ లేరు. 227 మంది ఎన్నుకున్న నాయకునిని స్పీకర్‌గారు గుర్తించడం తప్పా, కాంగ్రెస్ పార్టీలో కూడా సంవత్సరానికి ఒక నాయకుడిని ఎన్ను కున్నారు. అది మీకు తెలుసు. ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకుడిని ఎన్నుకుంటే దానికి స్పీకర్ కారణం కాదు. ఈ విధంగా ఒక పద్ధతి ప్రకారం ఎటాక్ చేయడంపై నిరసన తెలుపుతూ ఈ సభ ఒక రిజల్యూషన్ పాస్ చేయాల్సి ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ జరిగిన పరిణామాలతో ప్రజలవద్దకు వెళ్లినా వారు స్పందించని కారణంగా అసెంబ్లీని ముట్టడి చేయమని చెప్పడం, స్పీకర్‌ను ఘెరావ్ చేయమని చెప్పడం, గవర్నర్‌ను నిందించడం

మంచిపద్ధతి కాదు. నిన్ననే ఒక క్యాసెట్ రిలీజ్ చేయడం జరిగింది. అందులో ఎన్.టి.రామారావుగారి స్పీచ్ ఏ విధంగా ఉందంటే, స్పీకర్‌ను, గవర్నర్‌ను, ప్రజాస్వామ్య వ్యవస్థను ఆయన ఏ విధంగా నానా దుర్భాషలాడారో ఆ క్యాసెట్ తెప్పించి విని, ప్రభుత్వపరంగా ఇనస్ట్రక్షన్స్ ఇచ్చి దీనిని స్టాప్ చేయించాల్సిందిగా కోరుతున్నాను. అందులో కూడా ప్రొసీజర్ ఆఫ్ హౌస్‌ను, స్పీకర్‌గారిని నోటికి వచ్చినట్లు మాట్లాడడం జరిగింది. దీనిని సీజ్
10 20 ఉ చేయడానికి ఆర్డర్స్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను మీకు తెలుసు, ప్రజాస్వామ్య పరిరక్షణలో ... నేషనల్ లీడర్స్‌ను కూడా ఇక్కడకు పిలిపించడం జరిగింది. ఆయనే వి.పి సింగ్, ఎస్.ఆర్. బొమ్మయిగారు లాంటి పెద్ద పెద్ద నాయకులను పిలిపించి తీసుకు వస్తే, వారందరూ కూడా ఇంటర్ యాక్ట్' అయి, ఇక్కడ జరిగిన నాయకత్వ మార్పులో తప్పులేదు, We have no comment to make అని క్లియర్‌గా చెప్పి వెళ్లిపోవడం జరిగింది. ఇది ఏదో ఒకరోజు, ఏదో ఒక విధంగా వేసుకుని పోయింది కాదు ఈ రోజు 40 మంది ఏ విధంగా మతి కోల్పోయి, పదవులు కోల్పోయి ప్రవర్తిస్తున్నారో అందరికీ తెలుసు. శాసనసభ అని లేదు, శాసనసభ్యులని లేదు. ఒక పార్టీ లేదు, కార్యకర్తలూ లేరు. అందరినీ విస్మరించి ఏ విదంగా 'ఎక్స్‌ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీ'ని అడ్డం పెట్టుకుని, మా నాయకుడిని కూడా ఒదిలివేసి, షార్ట్‌కట్ మెథడ్స్‌లో ఏ వేధంగా పైకి పోవచ్చునే కుటిల బుద్ధితో ప్రవర్తించిన వారే అసలు వెన్నుపోటుదారులైతే వేరే ఇంకెవరో వెన్నుపోటుదారులను చెప్పడం సిగ్గుచేటైన విషయం.

మనం శాసనసభ స్పీకర్లను ఎందరినో చూశాము. మన స్పీకర్‌గారు సభను ఎంతో హుందాగా నడిపిస్తారని ప్రతి ఒక్కరూ చెబుతూ ఉంటారు. మరి వారిని విమర్శిస్తున్న వారి గౌరవం ప్రజలలో పోయింది, నేషనల్ పార్టీ లీడర్స్ దగ్గర పోయింది, అక్కడ నుంచి కోర్టుకు వెళ్లారు. కోర్టులో కేసు ఉంది. జడ్జిమెంటు రాబోతోంది. చీఫ్ జస్టిస్‌గారు కోర్టులో ప్రతి మాటకు క్లారిఫికేషన్ కోరారు స్పీకరుగారు చేసిన తప్పు ఏమీ లేదు, గవర్నరుగారు చేసిన తప్పు ఏమీ లేదు, పార్టీకి నాయకుడిని ఎన్నుకోవడానికి హక్కు లేదా, మీరు 40 మంది సంతకాలు చేస్తే, డిజాల్వ్ చేసెయ్యాలా అని వివరాలు కోరడం జరిగింది. కోర్టు జడ్జిమెంటు ఇంకా రాలేదు. అది వచ్చేవరకూ కూడా ఓపిక లేకపోతే ఎట్లా?

ఒక వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తిని, స్పీకరును, ఈ విధంగా అవమానించడం ఘోరమైన విషయం. దీనిని అన్ని పార్టీలు, అన్ని పక్షాల వారు అందరూ ఏకగ్రీవంగా ఖండించవలసిన అవసరం ఉందని ఎంతో బాధతో మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, స్పీకరుగారి ఇంటిపై దాడి చేసిన సంఘటనను మేము ఖండిస్తున్నాము. ఈ దాడి ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని లోటని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మీకు తెలుసు, ప్రజాస్వామ్యంలో కొన్ని విలువలు ఉంటాయి. వాటిని పరిరక్షించవలసిన అవసరం మనకు ఉంది. ఏ రాజకీయ పార్టీ

అయినా సరే, రాజ్యాంగం – రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అనేక వ్యవస్థలను గౌరవించవలసిన అవసరం ఉంది. ఏ రాజకీయ పార్టీ అయినా కాని దానిని కాదని చెబితే, ఆ పార్టీ యొక్క ఎన్టిటీ దెబ్బ తింటుంది.

స్పీకర్ అనేది ఒక ఇన్స్టిట్యూషన్ అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అటువంటి ఇన్స్టిట్యూషన్ మీద దండయాత్ర చేయడం అనేది సరియైన చర్య కాదు. మనం రాజ్యాంగపరంగా 'సప్రెషన్ ఆఫ్ పవర్స్', రూల్ ఆఫ్ లా పెట్టుకున్నాము. ఈనాడు వారు ఆ రూల్ ఆఫ్ లా ను గౌరవించకుండా, స్పీకర్‌కు ఉన్న విధానాలను దృష్టిలో పెట్టుకో కుండా 'కండెమ్' చేయడం అనేది చాలా విచారకరమైన విషయమని నేను మీ ద్వారా సభకు తెలియజేసుకుంటున్నాను. ప్రజాస్వామ్యానికి కావలసింది వ్యక్తిగతమైన స్వేచ్ఛ. ఒకసారి వాగ్నాగారు అంటారు – Dictatorial type or Government or Proletarian type of Government may give good results, but at the cost of the individual liberty and freedom. డెమాక్రసీ అనేది సరియైన విధానం, డిక్టేటర్‌షిప్‌లో ఎప్పుడైనా వ్యక్తిగత భావాలు కాని, వ్యక్తిగతమైన విధానాలకు కాని, గౌరవం ఉండదు అని వాగ్నాగారు చెప్పిన విషయాలను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈనాడు స్పీకరుగారిపై దండయాత్ర అనేది డిక్టేటోరియల్ యాటిట్యూట్‌కు గౌరవం ఇవ్వడం మాత్రమేనని మనవిచేస్తున్నాను. స్పీకరుగారు ప్రజాస్వామ్యంలో ఫాబ్రిక్ అయిన వ్యక్తిగత మైన స్వేచ్ఛను ఎంటర్‌టైన్ చేసి, దాని తాలూకు డిస్కెషన్‌ను సభకు తెలియజేయవలసిన పరిస్థితి ఆసన్నమైనపుడు, మేము ఒక పొలిటికల్ పార్టీలో ఉండి, శాసనసభ్యులుగా మేము మా యొక్క భావాలను తెలియజెప్పడానికి ఏ విధంగా అవకాశం ఉంటుందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మీకు తెలుసు, నియంతృత్వం ఎక్కువ అయినప్పుడే సాధారణంగా 'ఎక్స్‌ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీస్' వస్తుంటాయి. ఇవి సాధారణంగా నియంతల దగ్గరచేరి లేని పోనివి చెప్పి ప్రజాస్వామ్యాన్ని మట్టుపెట్టాలని ప్రయత్నం చేసినపుడు, డెమొక్రసీ గురించి అర్థం చేసుకోగలిగే వారు, కాస్త అవగాహన ఉన్నవారు సరియైన విధానంలో స్పందించడం అనేది జరుగుతుంది. డెమొక్రటిక్ ప్రాసెస్‌లో "వన్ షుడ్ డైజెస్ట్ ది డెమొక్రసీ". మాకు ఇంకా గౌరవం ఉంది కాబట్టి చాలా హుందాగా వ్యక్తిగతమైన స్వేచ్ఛను కాస్త గౌరవిద్దా మనే ఉద్దేశ్యంతో ఇంతవరకు మాట్లాడడం జరుగుతోంది. అందుకు కారణం మాకు ఉన్న గౌరవమే. ఆ డెమొక్రటిక్ ప్రాసెస్‌కు వ్యతిరేకంగా ఎవరైనా వెళితే ప్రజలు క్షమించరు. ఇంతకుముందు నియంతలకు ఏ గతి పట్టింది అనేది చరిత్ర చూస్తే మనకందరకూ తెలుస్తుంది. నియంతృత్వ పోకడలలో పోకుండా ప్రజాస్వామ్య పద్ధతిని అర్థం చేసుకుని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్న రూల్ ఆఫ్ లాను కాని, రాజ్యాంగాన్ని కాని, ఇన్స్టిట్యూషన్స్‌ను కాని గౌరవించే తీరు అనేది మనకు వస్తే తప్ప డెమొక్రసీని అర్థం చేసుకోవడం అనేది ఉండదు. సప్రెషన్ ఆఫ్ పవర్స్‌ను రాజ్యాంగబద్ధంగా చేసుకున్నాము కాబట్టి Everybody should understand. Everybody should digest the Democracy.

నియంతృత్వదారుల ద్వారా ఒక వ్యక్తిగతమైన స్వేచ్ఛను దెబ్బ తీయడానికి ప్రయత్నం చేస్తే అది ఏ విధంగా దారి తీసింది అనేది అందరికీ తెలుసు. అంత అత్యధికమైన మెజారిటీతో గెలిచిన పార్టీ ఈ రోజు ఏ స్థితికి వచ్చింది అనేది అవగాహన చేసుకున్నపుడు వ్యక్తిగతమైన స్వేచ్ఛకు అవగాహన లేకపోవడంవల్లనూ, 'ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీస్' రావడం వల్లనే ఈ పార్టీ దెబ్బ తిందని క్రమశిక్షణ లేనటువంటి ఎం.ఎల్.ఎ.ల వల్ల మాత్రం కాదని చెప్పి, క్రమశిక్షణ, డీసెన్సీ ఉన్న ఎం.ఎల్.ఎ.లు ఉన్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అవసరమైతే రాజకీయాలను వదిలిపెట్టి పోతాము తప్ప, డీసెన్సీ లేకపోతే ప్రజాస్వామ్యంలో గౌరవించబడే తేడా మాత్రం ఉండదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తూ నాకు క్రమశిక్షణ ఉందని అంతరాత్మ ఉందని, నాకేవీ ఉన్నాయని, వధానం ఉండదు ఆ విషయాలను దృష్టిలో పెట్టుకునే ఈ విధంగా చర్య తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను.

ఇన్‌డిసెంట్ పీపుల్ రాజకీయాలలోంచి బయటకు పోవాలి. డీసెంట్ పీపుల్ డెమాక్రసీ నుంచి బయటకు పోతే, దుర్మార్గులకు, పనికి మాలిన వారికి శాసనసభ్యులు అవడానికి అవకాశం వస్తుంది. డీసెన్సీని అర్థం చేసుకోండి. డెమాక్రసీ ప్రాసెస్‌ను అర్థం చేసుకోండి. ఇప్పటికైనా శాసనసభకు గౌరవం ఉండేటట్లు వ్యవహరించండని మనవి చేసుకుంటూ, ఈ అవకాశాన్నిచ్చిన తమకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. గాంధీ (వేపంజెరి):– ఈ రోజు స్పీకరుగారి ఇంటిపై దాడి చేసిన సంఘటన గతంలో బాంబు వేసిన సంఘటన చాలా విచారకరం. గత శాసనసభ సమావేశంలో ఎన్.టి.ఆర్. గ్రూపుకు చెందిన సభ్యులు పోడియం వద్దకు వెళ్లి, మైకులు పీకి, స్పీకరుగారిపై దాడి చేయడానికి ప్రయత్నం చేసిన విషయం, నిన్న పోడియం వద్దకు వెళ్లి రికార్డులను విసిరివేసిన విషయం, ఈ శాసనసభ జరగకుండా ఇబ్బంది కలిగించిన విషయం చోటు చేసుకోవడం చాలా విచారకరం. కాబట్టి ఏ పార్టీకి ఏ గ్రూపుకు చెందిన శాసనసభ్యులైనా తమ యొక్క ఆందోళన వ్యక్తం చేయాలంటే, వారి వారి స్థలాలలో ఉండి తమ ఆందోళనను వ్యక్తం చేయాలని, ఏ శాసనసభ్యులైనా, వారు ఏ గ్రూపుకు చెందినప్పటికీ, ఏ పార్టీకి చెందినప్పటికీ వారు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి వారి యొక్క ఆందోళనను వ్యక్తం చేయకూడదని ఈ శాసనసభలో ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– అధ్యక్షా, ఈ రోజు జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకుని స్పీకరుగారిపై ఉదయం జరిగిన దౌర్జన్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెసు పార్టీ తరఫున మేము 'ఎడ్జర్న్‌మెంట్ మోషన్' ఇవ్వడం జరిగింది. స్పీకరుగారిపై దాడి చేయడం ఇది మొట్టమొదటిసారి కాదు. గౌరవముఖ్యమంత్రిగారికి, హోం మంత్రిగారికి కూడా బాగా తెలుసు. గతంలో కూడా స్పీకరుగారు వారికి అవకాశం ఇవ్వలేదనే ఉద్దేశ్యంతో స్పీకరుగారి ఇంటిపై బాంబులు వేయడం జరిగింది. ఎన్నో సందర్భాలలో మేము అపోజిషన్‌లో ఉన్నప్పటికీ మాకు కూడా అవకాశం రాదు. రానప్పటికీ స్పీకరుగారి గౌరవం

కావాడాలనే ఉద్దేశ్యంతో మేమందరం కూడా హుందాగా ప్రవర్తించి, స్పీకరుగారి గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో కూర్చోవడం జరుగుతోంది. కానీ ఈనాడు జరిగిన సంఘటన రేపు 10.30 రాష్ట్ర ప్రజలు పత్రికలను తిరగేస్తే ఏ రకంగా వారి గురించి మాట్లాడుకుంటారు?

ఒక ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని ఏలిన తరువాత ఈనాడు పదవిలేదనే ఉద్దేశ్యంతో పదవీ వ్యామోహంతో రోజురోజుకు ఒకరి మీద అటాక్ చేయడం – స్పీకర్‌మీద, ఇతర మంత్రుల మీద, శాసనసభ్యుల మీద ఈ విధంగా అటాక్ చేయడం వల్ల తిరిగి వారికి అధికారం లభిస్తుందని అనుకోవడం భ్రమ అని నేను అంటున్నాను. ఉదయం జరిగిన దౌర్జన్యంలో శాసనసభ్యులేకాకుండా కొంత మంది యాంటీ సోషల్ ఎలిమెంట్స్ అక్కడకు వెళ్లడం జరిగింది. దీనిమీద హోం మినిస్టర్‌గారికి ఏలాంటి సమాచారం ఉందో నాకు తెలియదు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. గతంలో స్పీకర్‌గారి మీద దాడి జరిగిన సందర్భంగా మేము మాట్లాడినపుడు వారి మీద కఠినమయిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ రోజు నేను కోరేదేమంటే, ఈనాడు ఏ యాంటి సోషల్ ఎలిమెంట్స్ స్పీకర్‌గారి ఇంటి మీద, రోడ్డు మీద పోతున్న ఆర్.టి.సి. బస్సుల మీద అటాక్ చేసినప్పుడు బస్సుల్లో ఉన్న ప్రయాణీకుల మీద రాళ్ళు రువ్వడం, వారికి దెబ్బలు తగలడం జరిగింది. మాకంతా సమాచారం అందింది. మంత్రిగారికి ఏ సమాచారం తెలిసిందో మాకు తెలియదు. వారు ఎటువంటి చర్య తీసుకుంటున్నారనేది తెలియజేయాలి. వారికి సమాచారం తెలియకపోతే మేము తెలియజేస్తాము. మా వద్ద రికార్డులతోసహా ఉంది, అన్నీ అందజేస్తాము. ఈనాడు స్పీకర్‌గారి ఇంటి ముందు, రేపు ఇంకొకరి ఇంటి ముందు జరగవచ్చు. గతంలో శాసనసభలో స్పీకర్‌గారిని కొట్టడానికి ప్రయత్నం చేశారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోనట్లయితే ఇటువంటి సంఘటనలే ఎదురవుతాయి. అసెంబ్లీకి రాకముందు మేము దీనిని గురించి చెప్పడం జరిగింది. వారిని అక్కడే ఆపి చర్య తీసుకోమని చెప్పాము. ఇక్కడ బ్యానర్స్ కట్టి ఈ విధంగా ప్రవర్తిస్తే, వేరే వారు కూడా చేసే అవకాశం ఉంది. వారి మీద చర్య తీసుకోవాలి. శాసనసభ గౌరవాన్ని కాపాడవలసిన వారే శాసనసభను కించపరచే విధంగా చేస్తూ ఉంటే నేను కూడా ఒక శాసనసభ్యుడిగా ఎంతో సిగ్గుపడుతున్నాను. వారంతా శాసనసభ్యులుగా ఉండి శాసనసభ విలువయిన కాలాన్ని ఈ విధంగా వృధా చేయడం మంచిది కాదు. ఎన్నో ప్రధానమయిన అంశాలు చర్చించు కోవలసినవి ఉన్నా కూడా ఈ విధంగా ప్రవర్తించడం చాలా బాధాకరమయిన విషయం. ఈ యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ని అంటే ఏ గుండాలయితే వీరి ఇంటి మీద దాడి చేశారో వారి మీద కఠినమయిన చర్యలు తీసుకోవాలి. కేసులు పెట్టాలి, జైళ్లకు పంపాలి. అలా చేస్తే మరొకసారి అటువంటి వారు ముందుకు రారు. కావున ఈ విషయమై ముఖ్యమంత్రిగారు ఏ చర్యలు తీసుకోదలచారో శాసనసభకు చెప్పవలసిన అవసరం ఉందని వారిని తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, స్పీకర్‌గారు ఉదయం శాసన సభకు వచ్చే ముందు జరిగిన సంఘటన. వారిని శాసనసభకు రాకుండా నివారించడానికి చేసిన ప్రయత్నం. దీనికిగాను కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాము

చాలా మంది సీనియర్ నాయకులు, రాజేశ్వరరావుగారు చాలా ఆవేదనతో, బాధతో మాట్లాడడం జరిగింది. చాలా రోజుల నుండి ఈ రకమయిన కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయి. 1983లో ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో ఒక పటిష్టమయిన ప్రతిపక్ష పార్టీ ఉంటే బాగుంటుందని మేము భావించాము. వారు అధికారంలో 7 సంవత్సరాలు కొనసాగిన తరువాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకోలేక మళ్లీ ఓడిపోవడం జరిగింది. గతంలో జరిగిన కొన్ని సంఘటనలు మనము మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. దీనికిగాను నేను చాలా బాధతో తమద్వారా నాబాధను వ్యక్తపరుస్తున్నాను. ఎన్.టి. రామారావుగారు సినిమా రంగంలో చాలా పేరు ప్రఖ్యాతలు గడించినవారు. వారు రాజకీయ రంగానికి వచ్చిన తరువాత అనతి కాలంలోనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలించారు. జాతీయ స్థాయిలో నేషనల్ ఫ్రంట్ నాయకులుగా వారు చలామణి అయినారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని మనము ఒసారి ఆలోచనచేస్తే అంత పెద్ద నాయకులు, అంత స్థాయికి ఎదిగిన నాయకులు ఈనాడు ఆ పార్టీని తనను సమర్థిస్తున్న శాసనసభ్యులను సరయిన మార్గంలో నడిపించగలిగే సలహా ఇవ్వవలసినది కాని ఈనాడు పత్రికలలో చూస్తే తెలిసినది ఏమిటంటే, నిన్న సమావేశం పెట్టుకున్నట్లుగా శాసనసభలో ఈ రకంగా స్పీకర్‌పైన, ముఖ్యమంత్రిపైన అల్లరిచేసి ప్రజలను ఈ రకంగా ఆకట్టుకోవాలనే ప్రయత్నం చేయాలని, ఈ విధంగా ఒక గూడుపుఠాణి జరిగినట్లుగా పేపర్లలో చదివాము. కాని మేము అనుకోలేదు. 24 గంటలలో ఇంతమందికి డ్రస్సులు కుట్టించి నినాదాలు వ్రాయించుకొని ఒక పద్ధతి ప్రకారంగా సినిమాలలో ఏ విధంగా తెర దించితే ఒకటి, తెర తీస్తే ఒకటి అవుతుందో అదే రకంగా శాసనసభలో ఈనాడు అవలంభించిన ప్రదర్శన చూస్తే తెలుస్తుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలుగాని, లేకపోతే స్వతహాగా శాసనసభ్యులకు ఉన్న సమస్యలు గాని సభ దృష్టికి తీసుకురావడానికి, నిరసన తెలియచేయడానికి ఎన్నో మార్గాలున్నాయి. ఆ నిరసన ఏ విధంగా తెలియచేయాలనేది మనం చేసుకున్న రూల్స్‌లో ఉంది వారు ఈ ఉదయం స్పీకర్‌ని శాసనసభకు రానివ్వకుండా, సభలో ఈ రకమయిన ప్రదర్శన చేయడం, ఎంతో అత్యవసర మయిన విషయాలు చర్చించుకునే అవసరం ఉన్నా దానిని గుర్తించినా కూడా సభలోనికి స్పీకర్‌గారిని రానివ్వకుండా అడ్డుకోవడం, వారి మీద దాడి చేయడం అనేది తీవ్రమయిన సంఘటనగా భావిస్తున్నాను. ఎన్.టి. రామారావుగారు ఎన్నికల సందర్భంగా ప్రజల ముందుకు పోయినప్పుడు రకరకాల డ్రెస్సులతో హావభావాలతో ప్రజలను ఆకట్టుకున్న సంగతి మరొక్కసారి గమనించాలి. ఆ రకమయిన పద్ధతిని ఈనాడు వారు అవలంభించి ఆ విధంగా ప్రజలను ఆకట్టుకోవాలని చూస్తున్నారేమోనని నాకు అనుమానంగా ఉంది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉండి తరువాత ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా గవర్నర్ వ్యవస్థను బాగా విమర్శించారు. రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ నిలువుగా చీలిపోయి అధికారం కోల్పోయిన తరువాత ఈ శాసనసభను రద్దు చేయమని తిరిగి ఎన్నికలు జరపాలని గవర్నర్‌గారిని కోరుతూ, మరొకప్రక్కన వాహనం తీసుకొని హోటల్ దగ్గరకువెళ్లి శాసనసభ్యులను బయటకు రమ్మని చెప్పడంలో అర్థం
10.40 ఏమిటనేది అందరూ గమనించారు. నేను సృహలో లేనప్పుడు గవర్నర్‌గారు
ఉ. సంతకం పెట్టించుకొన్నారనే మరో మాట అన్నారు. ఈ వ్యవహారం, ఈ పద్ధతి

అంతా చూస్తే, ఎన్.టి. రామారావుగారిని సమర్థిస్తున్న శాసనసభ్యులకుకానీ, పార్టీ నాయకులకు కానీ, ప్రజాస్వామ్యం ఎడల నమ్మకం ఉందా? అసలు ప్రజాస్వామ్యం ఎడల నమ్మకం ఉన్న పార్టీయేనా? రాష్ట్రపతి వ్యవస్థపైన కానీ, గవర్నర్ వ్యవస్థపైన కానీ, చట్ట సభలపైన కాని గౌరవం ఉందా అని అడుగుతున్నాను. పొద్దున ఒక మాట మాట్లాడతారు, సాయంకాలం మరో మాట మాట్లాడతారు అటువంటి పార్టీ ఎడల ప్రజలకు విశ్వాసం లేదు. విశ్వాసం కోల్పోయారు, కాబట్టే ఇటువంటి జిమ్మిక్కులు చేస్తున్నారు. మీకు ఏమైనా సమస్య ఉంటే తప్పకుండా బయట మాట్లాడండి, సభలు పెట్టుకోండి, ప్రజలకు ఒప్పించండి. ఈరకంగా శాసనసభా కార్యక్రమాలకు విఘాతం కల్గించే రకంగా ప్రజాసమస్యలను చర్చించకుండా చేస్తున్నారు. నిన్న జరిగిన సంఘటన చూసినట్లయితే అదే గోచరిస్తుంది. మాగుంట సుబ్బరామిరెడ్డి మరణం గురించి మేము అడ్జర్న్మెంట్ మోషన్ కోరాము, స్పీకర్‌గారు తప్పకుండా దానిని చర్చిందామని చెప్పినప్పుడు మేము వెంటనే అంగీకరించి సభా వ్యవహారాలకు అంతరాయం కలుగకుండా ఒప్పుకొన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. నిన్న కూడా ఒక గంట పాటు శాసనసభా కార్యక్రమాలను వారు జరుగకుండా చేశారు. వారు సినిమా ఫక్కీకి అలవాటుపడ్డారు. కాబట్టి ప్రజలను ఆ విధంగా ఆకట్టు కోవడానికని – ఇక్కడ టీ.వీలు ఉన్నాయి కదా అని, మీరు ఏర్పాటు చేసిన ఈ టి.వీల దృష్టి ఆకర్షించడానికి లేకపోతే పత్రికలలో బొమ్మలు వేసుకోవడానికి ఈ రకమైన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ప్రజలకు నష్టం చేసిన వారౌతారు. దీనిని ప్రజలు గ్రహిస్తున్నారు. ఏది ఏమైనా ఈ రోజు శాసనసభలో అన్ని రాజకీయ పార్టీలు వారు చేసిన దుశ్చర్యను. స్పీకర్‌గారి పైన చేసిన దాడిని అందరూ ఖండించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకూడా ఈ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నది. మాకు ప్రజాస్వామ్యం పైన విశ్వాసం ఉంది. అధికారంలో ఉన్నా లేకపోయినా మాకు ఒక విధానం ఉంది, ఒక సిద్ధాంతం ఉంది, ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉంది, ఎన్నికలపైన నమ్మకం ఉంది, చట్ట సభలపైన నమ్మకం ఉంది. ప్రజలే మా దేవుళ్ళని చెప్పి ప్రజలనే హింసించే విధంగా, ప్రజలపైనే భారం వేసే రకంగా ఈ రాజకీయ పార్టీలు ఉంటే ఎంతో కాలం మన జాలవు. అందువలన మీ ప్రవర్తన మార్చుకోండి. మార్చుకోకపోతే ఈ రాష్ట్రంలో ఎక్కడా కనిపించకుండా పోతారు. ఎన్నోరాజకీయ పార్టీలు వచ్చాయి. ఎంతో మంది రాజకీయ నాయకులు ఈ రాష్ట్రానికి సేవ చేసి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. స్పీకర్‌పైన అఘాయిత్యాలు చేస్తే మంచిది కాదు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ, ఎవరైతే స్పీకర్ ఇంటిపై దాడి చేశారో, ఎవరైతే ఆ రకంగా ప్రవర్తించారో వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగారి పైన ఉంది, ఈ ప్రభుత్వం పైన ఉంది. అందువల్ల వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, స్పీకర్‌గారి ఇంటిపైన దాడి చేయడం అనేది కేవలం సభాపతి పైన దాడి కాకుండా ప్రజాస్వామ్యం పైన దాడి, దాడి అంటున్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలు. ప్రజల పైన దాడి అని నేను భావిస్తున్నాను. ఏ ప్రజానీకం

అయితే ఎంతో ఆశతోటి 5 సంవత్సరాలు ప్రజాసేవ చేయండని మ్యాండేట్ ఇస్తే ఆ మ్యాండేట్‌ని స్వీకరించిన ఒక సెక్షన్ వారు ఈనాడు స్పీకర్‌గారి ఇంటిపైన దాడి చెయడం జరిగించని మనవిచేస్తున్నాను. ఇది చాలా గర్హించతగ్గ విషయం. దీనికి ప్రధాన కారణం హై కోర్టులో డిస్కషన్ జరిగింది, జడ్జిమెంట్ రిజర్వ్ చేశారు. ఆ సందర్భంలో కొన్ని భ్రమలు శ్రీ రామారావుగారి ఏర్పాటుకి కలిగాయి అనుకొంటున్నాను అందుచేతనే వారు, పార్లమెంటు ఎన్నికలైన తరువాత ఈ ప్రభుత్వం ఉండదనీ, పార్లమెంటు ఎలక్షన్సుకి ముందే ఉండదని, అందుకనే స్పీకర్‌ని మేము గుర్తించడం లేదని, ముఖ్యమంత్రిని గుర్తించడం లేదని ఈ రకంగా వారు చట్ట విరుద్ధంగా, ప్రజాస్వామ్య విరుద్ధంగా అన్ని లీగల్ ఫార్మాలిటీలు వాయొలేట్ చేసి వారు మాట్లాడుతున్నారు. దాని పర్యవసానమే ఈ దాడి అని అనుకొంటున్నాను. హై కోర్టులో ఏ తీర్పు అయినా చెప్పనీయండి వారి పైన ఏ స్ట్రిక్చర్స్ అయినా పాస్ చేయనీయండి, ఈ అసెంబ్లీలో మెజారిటీ ఉన్నంత కాలం మెజారిటి ఉన్న పక్షంపాలన చేస్తుందన్న విషయం ఆ అల్లరి చేసే సోదరులు గ్రహించాలి పైగా పార్లమెంటు ఎన్నికలలో మేము గెలుస్తామని గెలిచిన తరువాత ఈ ప్రభుత్వం రద్దు అయిపోతుందని వారు కలలు కంటున్నారు దాని పర్యవసనామే ఈ దాడి అని చెపుతున్నాను. అది కూడా జరగదు. ఇలాగే వీరు ప్రవర్తిస్తూ ఉంటే పార్లమెంటు ఎన్నికలలో అడ్రస్ లేకుండా పోతారని మనవిచేస్తున్నాను ప్రజానీకం అందరూ వేయి కళ్లతో ఏమి చేస్తున్నారా అని చూస్తున్నారు. దానికి సమాధానం వచ్చే ఎన్నికలలోనే వస్తుందని తెలియ చేస్తున్నాను. ప్రజాస్వామ్య రక్షణ కోసం పూనుకోవాలంటే ఇటువంటి దుశ్చర్యలను ఖండించాలి. పార్లమెంటు ఎన్నికలు వస్తున్నాయి, రానీయండి. ఇక్కడ వారు ఉపన్యాసాలు చేశారు రామారావుగారి బొమ్మ పెట్టుకొని సి.పి.ఐ. సి.పి.ఎం. వారు గెలిచారని వారి నోటితో అన్నారు. కానీ, వారు కూడా సి.పి.ఎం. సి.పి.ఐ. ఓట్లతోనే గెలిచారనే విచక్షణా జ్ఞానం కోల్పోయారు అని చెపుతున్నాను. ఇది రెసిప్రోకల్‌గా ఒకరికి ఇంకొకరు చేసుకొన్న సహాయం. ఏరు దాటినాక తెప్ప తగలేసే రాజకీయాలలో ఉన్న వారు కాబట్టే ఈవేళ స్పీకర్ ఇంటిపై దాడి చేశారని మనవిచేస్తున్నాను ఈ గుణపాఠం కూడా రేపు పార్లమెంటు ఎన్నికలలో జరుగుతుంది. ఒక వేళ వారు కలలో గ్రహించినట్లు వారికి ఇక్కడ మెజారిటీ వచ్చి ఉంటే అసెంబ్లీకి ఏమి ప్రమాదం. కనీస జ్ఞానం ఉండాలి కదా? ఈ అసెంబ్లీలో మెజారిటీ ఉన్నంత కాలం చంద్రబాబునాయుడుని, ప్రభుత్వాన్ని వీరు ఏమి చేయలేరని మనవిచేస్తున్నాను. సి.పి.ఐ., సి.పి.ఎం. బలపరుస్తున్నంత కాలం ఈ ప్రభుత్వం పడి పోదని మనవిచేస్తున్నాను. అందువల్ల ఇటువంటి దుశ్చర్యలు రౌడీ చర్యలు వారు మాను కోవాలి. మానుకోకపోతే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం).— అధ్యక్షా, స్పీకర్‌గారి ఇంటిపై ఉదయం దాడి జరిగిందని చెప్పి అనేకమంది పరుగులు తీస్తూ ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ దగ్గరకి వచ్చారు. అసెంబ్లీ బస్సులో బయలు దేరి వద్దామనుకొంటుండగా ఈ దాడి జరిగింది. పోలీసులు వారిపై ఏ మాత్రం చర్యలు తీసుకొన్నారో తెలియదు కానీ, వారు నిరసనగా

బస్సు అద్దాలు పగులకొడుతున్నారు. ఆటోల అద్దాలు పగులకొడుతున్నారు. అసెంబ్లీకి బయలుదేరే మన బస్సు వెళుతుందో లేదో అన్న వాతావరణాన్ని కల్పించిన దానికి నేను చాలా బాధపడుతున్నాను. నేను మనవిచేసేది ఏమంటే ప్రజాస్వామ్యం అనే మాటలు చెపుతూ, ప్రజా వ్యతిరేక పద్ధతిలో ప్రవర్తిస్తున్న వారిపై ఈ చట్టంద్వారా ఎలాంటి చర్యలు తీసుకోవాలో గౌరవ ముఖ్యమంత్రిగారు, చట్ట సభ చర్చించాల్సిన అవసరం ఉంది. దౌర్జన్యమే ప్రజా స్వామ్యం అనుకొంటే దేశం ఉండదు, రాష్ట్రం ఉండదు, చట్ట సభలు ఉండవు. తెలుగు దేశం పార్టీ ప్రజాస్వామ్యయుతంగా నడుచుకోవాల్సిన పద్ధతిలో కాకుండా ఆ పార్టీలో వచ్చిన అంతర్గత సమస్యలవల్ల ఈనాడు రాష్ట్రం, మొత్తం ప్రజలపైన, ప్రజలు ఎన్నుకొన్న చట్ట సభల పైన, దౌర్జన్యాన్ని చలాయిస్తూ ఉంటే దానికి ఈ ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో నాకు తెలియడం లేదు. గత అసెంబ్లీ సమావేశాలలో ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌పై బాంబులు వేయడం, స్పీకర్ ఇంటిపై బాంబులు వేయడం జరిగింది. ఈ విషయంపై గత సమావేశంలో సభ్యులు ముక్త కంఠముతో తీవ్రంగా ఖండించినప్పటికి అదే విధంగా ఉంది వారి ప్రవర్తన. వారి ప్రవర్తన ఏ మాత్రం మారక పోవడమే కాకుండా తిరిగి నిన్న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే వారికి ఉన్న పద్ధతులలో –
10.50 ఉ. దౌర్జన్యమే విధిగా అన్న పద్ధతిలో ప్రవర్తించారు. తిరిగి ఈనాడు అసెంబ్లీలో సమస్యలను సృష్టించడమే వారి పద్ధతిగాను, దౌర్జన్యం చేయడమే వాళ్ళ నిర్ణయంగాను, వాళ్ళు ప్రవర్తించడం జరుగుతోంది. కనుక ఈనాడు అసెంబ్లీలోని అన్ని వర్గాలవారు, ప్రజాప్రతినిధులు, నాయకులు అంతా ఈ ప్రజా వ్యతిరేక విధానాన్ని ఖండించాలి. వారు చేస్తున్న ఈ అల్లరులు, విధానం ఎలా వుందంటే ప్రజాస్వామ్యంపై వారికి ఎటువంటి విశ్వాసం లేదని, చట్టసభపై విశ్వాసం లేదని సూచిస్తున్నది. వారు శాసన సభను గుర్తించకుండా నిన్న రాత్రి సమావేశమయ్యారు. ఒక ప్లాన్ ప్రకారం స్పీకర్‌గారి ఇంటిపై దాడిచేశారు. వారి ఈ చర్యలు ఎలా వున్నాయంటే తమ అధికారం పోయిందని, తమ పదవులు పోయాయన్న బాధతో నిగ్రహం కోల్పోవడాన్ని సూచిస్తున్నాయి వారు ఈ విధంగా శాసనసభా కాలాన్ని వృధా చేస్తున్నారు. శాసనసభా హక్కులను ఉల్లంఘిస్తున్నారు. మరి ఒకప్పుడు వీరంతా కూడా మంత్రులుగా వున్నవారే. ఆనాడు ప్రతిపక్షంలో వుండి ప్రజాస్వామ్యాన్ని కావాడండి అంటూ వాపోయిన వారే. అలాంటి వారు ఈనాడి విధంగా ప్రజా స్వామ్య విరుద్ధంగా ప్రవర్తించడం, దాడి చేయడం, ఈ శాసనసభ చెల్లదనడం, ముఖ్య మంత్రిని కాదనడం, సభలో మైకులు విరవడం, గూండా చర్యలను చేయడం వంటి వాటిని మనమంతా తప్పకుండా ఖండించాలి. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై తగు చర్యలు ప్రభుత్వం తప్పకుండా తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. వారు చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేసేవిధంగా దుస్తులను ధరించి రావడం వంటి ప్రవర్తనను ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్టపాలు చేసే వారి దౌర్జన్యకర విధానాన్ని మార్చే విధంగా రూల్సు పెట్టాలని కోరుతున్నాను. ఒకప్పుడు అంటే 1984 లో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తించదన్న విషయంలో ప్రజలంతా కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం సహకరించారు. అందులో సి.పి.ఐ., సి.పి.ఎం. అందరూ వున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ తిరిగి ప్రజాస్వామ్యాన్ని కావాడారు. మెజారిటీ వున్న నాయకునికి

వ్యతిరేకంగా, అప్రజాస్వామిక విధానాలను అవలంభించి తనవైపు మెజారిటీ పెంచుకునేందుకు కార్యక్రమాలను చేపట్టి అప్రతిష్టను కలుగచేస్తున్న ఈ చర్యలను కొనసాగకుండా మనం మన హక్కులను కాపాడే విధంగా వారిపై తగు చర్యలు తీసుకోవాలని, స్పీకర్‌పై దాడిని నిర్వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వేంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్షా, ఈ రోజు జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని జరుగుతున్న ఈ చర్చా కార్యక్రమంలో భాగంగా నేను కూడా నా అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నాను అలా చేయకుండా ఉదాసీనంగా వున్నట్లయితే ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకతను చూపినట్లు అవుతుంది. ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు పొడవడం జరిగిందని కొందరంటున్నారు. పార్టీ ఏ విధమైనదైనా, పార్టీకి నాయకుని విధానం ఎలా వుందంటే – అంతమంది ఆ నాయకుని యొక్క బానిసలుగా వుండి, తలలు వంచుకుని ఆయన విధానాన్ని సమర్థించడం సబబైంది కాదు. నాయకునికి తలవంచి పనిచేసే విధానం, ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్టపాలు చేసే సభ్యుల విధానాలను మనం అంతా ఖండించాలి. ఈ విషయం గౌరవ సభ్యులందరూ గుర్తించాల్సిందిగా కోరుతున్నాను. మెజారిటీ నాయకుని ఎన్నుకున్న ప్రజాస్వామ్యం యిది. ఇది అధికారంలో కొనసాగడం చట్టబద్ధం. ఇక్కడ ప్రజాస్వామ్య వ్యతిరేకంగా జరిగిందేమీ లేదు. మెజారిటీ గల నాయకుని నిర్భయంగా, నిర్మొహమాటంగా ప్రజాస్వామ్య నాయకత్వం యిచ్చి చట్టబద్ధత కల్పించారు. ఇందులో అనుమానం ఏమీ లేదు. ఇంకో ఆలోచన లేదు. ఈ సభలో స్పీకర్‌గారి ద్వారా వారికి అన్యాయం జరిగిందంటూ వాపోవడం వారి అజ్ఞానంగానూ, హాస్యాస్పదంగాను వుండి, వారి ఉపో ప్రపంచాన్ని మనందరికీ తెలియజేస్తున్నది. కనుక స్పీకర్ ఖచ్చితంగా ఈ సభను వ్యతిరేకించిన వారిపై తగు చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను. మెజారిటీ కలిగిన సభ్యులు ఈ దౌర్జన్యకర విధానాలను కంట్రోలు చేయాలి. స్పీకర్‌గారికి బిజినెస్ అడ్వయిజరీ కమిటీ విధానాల ద్వారా యిలాంటి వాటిని కంట్రోలు చేసే అవకాశం వుంది, ఉపేక్షించకూడదు. కనుక ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక దౌర్జన్యకర సంఘటనలను నిర్మొహమాటంగా, నిర్భయంగా ఖండించి తగు చర్యలను తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఒక మాట ఆయన మా నాయకుడు. ఆ విధంగా కొన్ని రోజులు గుర్తించాము. అయితే ఈ విధమైన మొండి వైఖరి, మూర్ఖత్వం, ఒక ఉన్మాదిగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదు పార్టీపరంగానూ, ప్రభుత్వపరంగానూ ఆయన ఈ వైఖరిని మనమందరం ఖండించాలని కోరుతున్నాను. అటువంటి విషయంలోనే

11.00 ఉ. ఈ రోజు ఆయన ఆలోచనా సరళి గురించి గౌరవ సభ్యులు చాలా మంది చెప్పారు. అసెంబ్లీలో, కోర్టులో, గవర్నరుగారి మీద ఏమి చెబుతున్నారో మన అందరికి తెలుసు. ఎన్.టి. రామారావుగారు మమ్ములను పార్టీ నుంచి సస్పెండు చేస్తున్నట్లు సుమారు 170 మందికి నోటీసులు ఇచ్చిన సంగతి మీ అందరికి తెలుసు. ఈ రోజున కూడా నేను ముఖ్యమంత్రిని, నేను సభానాయకుడను – ముఖ్యంగా అసెంబ్లీ అంతా నా ద్వారానే నడవాలని ఆయన ఆలోచనా ధోరణి దీనికి తార్కాణం. ఆయనకు వాస్తవాలు తెలవనీయకుండా ఒక ఉన్మాదమైనటువంటి బృందం ఆయన వెంబడే ఉందని అనేటటువంటిది మేము చెప్పినా ఈ హౌస్‌లో మీకు స్పష్టంగా కనిపిస్తుంది కనుక రెండో అభిప్రాయం లేదు

వాళ్ళను రానీయడం అనేది కూడా మన ఉపేక్షా విధానం అవుతుంది. ప్రభుత్వం కూడా గట్టి చర్యలు తీసుకొని మంచిపెద్దలు ప్రక్కన పెట్టుకొని ప్రభుత్వం పాలనాపరంగా చేయాలని మీ ద్వారా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. యతిరాజారావు (చెన్నూరు):- అధ్యక్షా, నేను చాలా రోజులు ఈ సభలోనే ఉన్నాను కాని ఎన్నడూ కూడా ఇలాంటి పరిస్థితి వినలేదు కనలేదు ఈ సభను శ్రీ టి.వి. సుబ్బారెడ్డిగారు, శ్రీ పిడతల రంగారెడ్డిగారు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు వంటి ప్రముఖులు నిర్వహించారు. ఈ సభా అధ్యక్షునికి గౌరవం ఉంటేనే మిగతా వారికి గౌరవం ఉంటుందన్న విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. మొరటు భాషలో చెప్పాలంటే పిచ్చి వాళ్ళ చేష్టలు క్రింద గమనించాలని నేను అంటున్నాను నిరాశ నిస్పృహ లకు ఆయన లోనై ఈ యొక్క పద్ధతులు అవలంభిస్తే బాగుంటుందని అనుకొంటున్నాడు, అది సరైనది కాదు అని నేను మనవిచేస్తున్నాను. ఎందుకొరకు అంటే ఇది కోర్టులో నడుస్తున్నది. స్పీకర్‌గారి చర్య సక్రమమా, అక్రమమా అనేది కోర్టు డిసిషన్ రావలసి యున్నది. ఒక మనిషిని లొంగ తీయాలని, ఆయన గౌరవం తీసివేయాలనే ఉద్దేశ్యంతోటే ఈ పిచ్చి చేష్టలు చేస్తున్నారు. ఈ స్థానం చాలా ఉన్నతమైనది హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ఏ విధంగానో, గవర్నరు వ్యవస్థ ఎట్లాగనో అట్లాంటిదే ఈ వ్యవస్థ. మనం ఎన్నో చట్టాలు చేస్తున్నాము. కొన్ని కొన్ని సందర్భాలలో హైకోర్టులో చట్టాల గురించి చెప్పడం కూడా జరుగుతుంది. సభా అధ్యక్షునిపైన జరిగినది ఏదైతే ఉందో అది పిచ్చి వాళ్ళ చేష్టలని నేను మరొకసారి చెబుతున్నాను. అన్ని పక్షాల వారు ఈ యొక్క చర్యను ఖండించడం జరిగింది. నేను వారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియచేస్తున్నాను. ఇటువంటి అల్లరి చేష్టలు వాస్తవంగా చూస్తే నిరాశా నిస్పృహాలకు లోనై చేసినటువంటివి. ముఖ్యమంత్రిగారు హోం మంత్రిగారు లేకపోతే ఇది పునరావృత్తమై మన నిజమైన సమస్యలు చర్చించ లేకుండా పోతాము. ఈ యొక్క జరిగిన చర్యను ఖండిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఈనాడు మన శాసనసభ స్పీకర్ ఇంటి మీద జరిగినటువంటి దౌర్జన్యం ఇవి అన్నీ వింటే ఇంత కంటే బాధాకరమైనటువంటి పరిస్థితి మన రాష్ట్రానికి, దేశానికి కూడా ఎప్పుడు జరిగి ఉండదు. శాసనసభ్యులు స్పీకర్‌గారి ఇంటి మీద దాడి చేసే దుస్థితికి దిగజారడం అంటే సమాజం ఎలా గౌరవిస్తుందో గమనించాలి. ఆ రకంగా ఆశిస్తే చాలా పొరపాటు. ఒకటిన్నర దశాబ్దం ఈ శాసనసభలో అనేక మంది నాయకుల మధ్య వారి యొక్క భావాలను అనేక రీతులలో వాళ్ళు చెప్పుకొంటూ ఉంటే వినడం జరిగింది. ఈనాడు డైరెక్టుగా స్పీకర్ ఇంటి మీదకే వాళ్ళుపోయి ఈ రకంగా దౌర్జన్యం చేసే దుస్థితికి దిగజారడం అంటే చాలా భరించరానిది. దీని విషయంలో వివరంగా చెప్పదలచుకుంటే దానిని నిజంగా ఒక వ్యక్తి పేరు చెప్పడం ధర్మం కాదు. దానికి 281 క్రింద నోటీసు అంటారు. మీరు దానిని విత్‌డ్రా చేసినా చెప్పడం ధర్మం అని చెబుతున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు అంటే పరిపూర్ణమైన గౌరవం ఉన్నది. చిన్నప్పటి నుంచి ఒక ఆర్టిస్టుగా మనసావాచా ఆయన అభిమానిని. ఆయన చిత్త శుద్ధితోనటించి దేవుడు ఎలా ఉంటాడో తెలియదు కాని ప్రజల హృదయాలలో ఆ స్థానాన్ని సంపాదించిన మహావ్యక్తి.

మన రాష్ట్ర ఖర్మకో, ఆయన ఖర్మకో రాజకీయాలలో ప్రవేశించారు. శ్రీ భవనం వెంకట్రామిరెడ్డి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆయన క్లాస్‌మెట్ అని శ్రీ ఎన్.టి. రామారావుగారిని తీసుకొచ్చారు. వీళ్ల మధ్య బ్రతికాను, ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. పంచాయితీ ప్రెసిడెంటు అయినా సరే, ప్రజాస్వామ్యంలో పనిచేసే వారెవరైనా ప్రజాసేవ చేసి వచ్చిన వాళ్లే తప్ప, శ్రీ ఎన్.టి. రామారావు ప్రజాసేవ చేయలేదు. ఆయనకు అవకాశం లేదు. డైరక్టుగా టకీమని ముఖ్యమంత్రిగారి సీట్లో కూర్చొన్నాడు. శ్రీ భవనం వెంకట్రామిరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు డి.జి.పి. నారాయణరావుగారు వచ్చి రాజుగారూ చాలా మంది ప్రమాణ స్వీకారం చేశారు "మీరు కూడా చేసి ఉంటే బాగుండేదని" అంటే ఫర్వాలేదు, ఏదో రోజున అవకాశం వస్తుంది అని అంటే, కాదు మీరు చేసి ఉంటే బాగుండేది అన్నారు. నా గురించి జాలిపడవద్దు, నేను వర్రీ పడేది ఇంకొకరు గురించి అన్నాను. శ్రీ ఎన్.టి.రామారావుగారు ప్రమాణ స్వీకారాన్ని తదేకంగా చూస్తున్నారు, ఆయన ఇన్నాళ్లు యాక్టు చేశారు, కానీ ఇది ఒక్కటే చేయలేదు. ఈసారి ముఖ్యమంత్రి ఆయనే అవుతాడని నాకు అనుమానం ఉన్నది అని దైవ సాక్షిగా చెప్పాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు పాడైపోవడానికి కారకులు మీ పార్టీ వారే. డిజిపి హోదాలో ఉన్న ప్రభాకరరావుగారు ఆయన ముఖ్యమంత్రి అవడం ఏమిటి మీకు ఏమైనా భ్రమా అన్నాడు. మేము ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాము. కాని ప్రజలు పాత వాళ్లను మార్చి కొత్త వాళ్లను చూడాలని ఆలోచనతోనే ఉన్నారు. ఈసారి ఎవరికైనా ఛాన్సు దొరుకుతుంది, సరైన టైములో వచ్చి ఉన్నాడు అని చెప్పాను. నిజం అంటారా అని అన్నారు. ప్రమాణ స్వీకారం అందరిలాగా రాజభవన్‌లో కాక ఫతెమైదాన్‌లో పెడతాడు అని చెప్పాను. తరువాత కొద్ది రోజులకే నిజంగానే ఆయన పార్టీ పెట్టినట్టున్నాడు అన్నాడు డిజిపి పార్టీ పెట్టిన తరువాత మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిపోతాడని ఆయనకి చెప్పాను. శ్రీ చంద్రబాబునాయుడుకి గుర్తు ఉండే ఉంటుంది.

11.10 ఉ. నా మాట విను, మీ మామ తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని అన్నాను. వారు ఏ పార్టీలో వున్నా, వున్నది వున్నట్లుగా నేను ధైర్యంగా చెబుతాను. నేను అన్నట్లుగా వారు సి.ఎం. అయ్యారు. అయితే రాజకీయాల్లో అనుభవం లేక, ఒకసారి పడిపోయి, రెండవసారి వచ్చి, ఈ విధంగా చేసుకొంటూ వారు పైకి రాగలిగారు. ఎందుకు చెబుతున్నానంటే, రామారావుగారి విధానము సినిమా పక్కలో వెళ్లిపోయే రకంగానే చెబుతూ వెళ్లినారు. వారి ప్రక్కనున్న వాళ్లు మాత్రం 'అన్నా, అన్నా' అంటూ వుంటారు. వారి 'మనసా వాచా' 'మనస్సు' అన్నిటికి అతీతం. రామారావుగారికి సెల్ఫ్ కమాండ్ వుంది, మంచిగా చేసుకొంటారని అనుకుంటే, ఆయన అన్ని లిమిట్స్‌ని దాటి, ఆకాశానికి వెళ్లిపోయారు. ప్రజాస్వామ్యాన్ని మరచిపోయి, చెసిన పనులు చేస్తూ వుంటే, పరిస్థితులు భయంకరంగా తయారయ్యాయి. ఆయనని ఏడు రకాలుగా కోర్టు తప్పులు పట్టుకుందని అంటే, "ఛా" అంటూ, సికిందరాబాదు పేరేడ్ గ్రవుండ్స్‌కి వెళ్లి, లక్షల మందిని పోగు చేసి, ప్రజా కోర్టు తీర్పు నా ప్రక్కన వుండగా, ఆ నాలుగు గోడల మధ్య ఇచ్చే తీర్పు నాకు సంబంధము లేదు' అని ఒక మాట అన్నారు. ఇంకా, మొత్తం అధికారులనందరిని రద్దు చేయనని సాయంకాలము చెప్పి, రాత్రి 12 గంటలకు టైపు చేయించి 58 సంవత్సరాల

రిటైర్‌మెంట్ వయస్సును 55కు చేశారు. తరువాత వాళ్ళు స్ట్రయిక్ చేశారు. అప్పుడు జీవు తయారుచేసి అధికారులనేమో తొలగించాలని, తాలూకా ఆఫీసులపై, కలెక్టర్ల మీద దౌర్జన్యం చేయించడం జరిగింది. ఆయన క్యాసెట్ల విధానాలు అలాగే వున్నాయి. ఆయన డైరెక్షన్స్ కూడా అలాగే వున్నాయి. అప్పుడే, బి.ఎన్. రామన్‌గారు రియాక్టు అయ్యారు మా అధికారుల జోలికి మీ పార్టీ వాళ్ళు వెళ్ళితే, 'ఐ టేక్ యాక్షన్' అడ్మినిస్ట్రేషన్‌లో లా అండ్ ఆర్డర్ క్రైసిస్ రావటానికి వీలులేదని తిరగబడితే, అది కూడా వద్దని మంత్రులతో సహా వెళ్ళి వడగొట్టమని డైరెక్షన్ ఇచ్చారు. ఆయన హయాములో అన్నీ ఇలాంటి డైరెక్షన్సే వున్నాయి. అన్నను ప్రేమించే వాడే, ఆయనను పూజించే వాడే ఏదో ఉన్న హ్యాష్యం చేస్తే, బగిడిగోపాల్ అనునతనిని కొరడాలతో కొట్టించారు. అంతేకాకుండా, ఎన్.టి.ఆర్. ఏ కార్యక్రమం తీసుకున్నా, అది ఒక రకమైన నాటకీయంగా వుంటుంది తప్ప, యింకొక రకంగా వుండదు. ఆయన ముఖ్యమంత్రి హోదాలో చేసి వుంటే, నిజంగా రాష్ట్రము ఎంతో బాగుపడి వుండేది. ఆయనకు పట్టుదల వుంది. కాని దాన్ని సరియైన దారిలో పెట్టలేకపోవడం దురదృష్టకరం.

ఇప్పుడు స్పీకరుగారి ఇంటి మీద దౌర్జన్యం జరిగిందని అంటే, ఆయనకు చంద్రబాబునాయుడు మీద కంటే స్పీకరుగారి మీద ఎక్కువ కోపమున్నట్లు కనిపిస్తున్నది. చట్ట రీత్యా కాకుండా ఆయన ఏదో చేశారని కోపం. అసలు స్పీకరుగారు అంటే నోటిలో నాలుక లేని ఇంత మంచితనంగల స్పీకరు యింకొకరు కనిపించరు. ఎవరో ఆయనకు సలహా ఇచ్చి వుంటారు, ఏ సెక్రెటరీనో చెప్పి వుంటారు. మొత్తం మీద ఆయన డ్యూటీ చేసి వుంటారు. స్పీకరుగారి జోలికి పోవడం ఎంతవరకు వచ్చిందంటే, లక్ష్మణ రేఖ దాటిపోయారంటే అది చాలా దురదృష్టకరం. ఈ రకంగా వెళితే భవిష్యత్తులో ఆయనకు నామినేషన్ వేసే వారు కూడా దొరకరేమోననిపిస్తున్నది. ఇకపోతే, మ్యానిఫెస్టో ఎంతో బారుగా తయారైంది. త్రాగేవాడు వుండకూడదు, సారా కాచేవాడు వుండకూడదు ఈ విధంగా అది ఎంతవరకు వెళ్ళిందంటే, చివరకు స్వంత అన్నదమ్ములను రెండు ముక్కలు చేసేదాకా వెళ్ళింది. ఆయనకు కావలసినవే వింటారు. ఇప్పుడయినా ఆయనకు పట్టుదల వుంది. మరల ఎలెక్షన్స్ వున్నాయి. ఇలా నల్ల బట్టలు వేసుకొని 'వెన్నుపోటు' అని అక్షరాలు వ్రాసుకొని, ఇటువంటి పద్ధతి మొదలుపెడితే, ప్రజాస్వామ్యము దెబ్బతింటుంది. ఆయనకు నామినేషన్ పెట్టడానికి కూడా మనుషులు దొరకరు. ఇవన్నీ చాలా బాధతో మాట్లాడిన మాటలు. ఇవన్నీ ఎన్.టి. రామారావుగారి మీద ఏదో బురద చల్లేందుకు నేను మాట్లాడడం లేదు. ఆ ఎడ్వాంటేజి మాకు అక్కరలేదు. భగవంతుడి దయవల్ల, మా పై ప్రజలలో ఇంతో అంతో గౌరవం వుంది కాబట్టి, బయటపడ్డాం. ఒకరిని దూషించితే ఎవరూ పైకి రాలేరు రామారావుగారిని హృదయపూర్వకంగా కోరేది ఏమిటంటే, ఇప్పుడున్న భక్త బృందము ఇప్పటికే వారిని పాడు చేశారు. ఈ భక్తులు ఇంకా వుంటే, ఆయనను పాతాళలోకానికి పంపడానికి ప్రయత్నిస్తారని నాకు బాధగా వుంది. ప్రజాస్వామ్యములో చక్కగా నడుచుకొంటూ పోతే, ఎవరి బలం వారికుంటుంది. ఎలెక్షన్స్ వస్తాయి, ఆఖరిసారిగా ముఖ్యమంత్రిగారిని కోరేది – మీకు సలహా ఇచ్చే గొప్పవాణ్ణి కాను, మీరు నవ్వగలరు, (సి.ఎం.వైపు

చూస్తూ) చెయగలరు, చక్కని సమర్థులు, నీ స్నేహితుడిని నేను ముఖ్యమంత్రిగారి కార్య క్రమాలకు సంబంధించినంతవరకు – వారు ప్రజల ముందుకు తరచు వెళ్ళుతున్నారు. చాలా ఇంటెన్సివ్‌గా తిరుగుతున్నారు, ప్రజల ఇంటిదాకా, ప్రజల ఒళ్ళోకి కూడా వెళ్ళేట్లుగా ఇంత ఫాస్టుగా వెళ్ళడం నేను ఎక్కడా చూడలేదు. దీనితో సరిపెట్టుకోండి. ఇక యాక్షన్ మొదలు పెడితే సరిపోతుంది. ఈవాళ స్పీకరుగారి ఇంటి మీద దౌర్జన్యము చేసిన వారిపై చర్యలు తీసుకుంటే, అది శుభం అవుతుంది. దయచేసి అడ్మినిస్ట్రేటర్‌గా ముఖ్యమంత్రిగా వ్యవహరించి, ప్రజలలో మంచి విశ్వాసాన్ని కలుగజేయాలని ఆఖరిగా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు గౌరవ స్పీకరుగారు శాసనసభకు వస్తున్న సందర్భంలో కొంత మంది అరాచకవాదులు, ప్రజాస్వామ్య వ్యతిరేక వాదులు, సంకుచిత భావాలు కలిగిన వాళ్ళు, వారిని అవమానపరచడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధం. శాసనసభలో స్పీకరుగారి పదవి చాలా ఉన్నతమైనది. శాసనసభలో వారికి సర్వ అధికారాలున్నాయి. ఇటువంటి చర్యలపై వారికి సర్వాధికారాలున్నాయి. అటువంటి వ్యక్తిని ఈనాడు అవమానపరచడం మనందరం ఖండించవలసిన అవసరం వుంది. ప్రధానంగా ఎవరయితే వారిని అవమానపరచారో, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వముపై ఉన్నది. వారి గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని నేను స్పష్టంగా చెబుతున్నాను. ఈనాడు ఇటువంటి సమస్యలను తీవ్రముగా ఆలోచించాలి. ఏదోరకంగా మామూలుగా ఆలోచించడానికి వీలులేదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై వుంది. ఈనాడు ఒక విషయం నేను చెప్పదలచుకొన్నాను
11.20 ఉ. స్పీకరుగారు విధ్యుక్త ధర్మాన్ని పాటించవలసిన బాధ్యత వారిపైన ఉన్నది. ఎందు కంటే పార్టీరహితంగా వారు ఆలోచించాలి. పార్టీకి అనుగుణ్యంగా ఉండకూడదు. చాలా మంది మహనీయులు, ఎంతోమంది స్పీకర్‌గా ఎన్నిక కాగానే పార్టీలకు రాజీనామా ఇచ్చి పార్టీలకు అతీతంగా వ్యవహరించిన మహనీయులు మన శాసనసభలో ఇంతవరకు ఉండి పోయినారు. కాబట్టి వారు పార్టీ వివాదాలకు పోవడం వారి విధ్యుక్త ధర్మం కాదు. అందుకే వారు పార్టీకి అతీతంగా ఉండాలని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. వారికి అధికారాలు ఉన్నాయి. నేను మీతో మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వముతో ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈనాడు స్పీకర్‌గారికి అగౌరవం, అవమానం ఏదయితే జరిగిందో, ఎవరు అవమానం చేశారో వారిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది. ఈ శాసనసభ యొక్క విధానాలు, నిబంధనలు ఏమయినా అవసరం ఉంటే మార్చి ఈనాడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన పైన ఉంది. ఈనాడు శాసనసభను అగౌరవపరిచారు. స్పీకర్‌గారికి వ్యక్తిగతంగా కాదు. ఈనాడు శాసన సభను అగౌరవపరిచారు. తరువాత అవమానపరిచారు. ఇది సహించడానికి వీలులేదు. మన శాసనసభ ఉన్నతమైనది. మన శాసనసభకు సర్వాధికారాలు ఉన్నాయి. ఈ రాష్ట్రాన్ని పరిపాలించే శాసనసభను అవమానపరచినట్లయితే ప్రజలు ఊరుకుండరు, మౌనము వహించరు. నేను మీతో మనవిచేస్తున్నాను. అదేవిధంగా నేను ఒక విషయం చెప్పి ముగించేటందుకు ప్రయత్నం చేస్తాను. ఒక విషయం ఈనాడు గమనించాలని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య ఉద్యమం, ఆనాడు ఎన్.టి. రామారావుగారిని తీసేస్తే రాష్ట్రి

వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా బ్రహ్మాండముగా ఉద్యమం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడు కొనేటందుకు చరిత్రను సృష్టించారు మన ఆంధ్రప్రదేశ్ ప్రజలు. మీ అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి ఎక్కడయినా దిగిపోతే మళ్ళీ ఆయననే ముఖ్యమంత్రి అయిన ఘనత, చరిత్ర మన ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందన్నది గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేటందుకు ప్రజలు వీరోచితమైన పోరాటాలు చేశారు. అటువంటి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఉంటే, ప్రజాస్వామ్యాన్ని ధిక్కరిస్తూ ఉంటే, ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్టపాలు చేస్తూ ఉంటే మనము సహించడానికి వీలులేదు. అందుకే నేను మీద్వరా ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఈనాడు ముఖ్యమంత్రి కాని, ప్రభుత్వం కాని ఈ అరాచకశక్తులను వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసు కుంటే భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణముగా మిమ్ములను బలపరుస్తుంది, మీ చర్యలకు తోడ్పడుతుందని నేను మీ ద్వారా మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఈ రోజు ఉదయం గౌరవ స్పీకర్‌గారి ఇంటివద్ద ఏదయితే దాడి జరిగిందో దానికి మా పార్టీ తరఫున నేను దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యములో ప్రజా ప్రతినిధులకు గాని, మన శాసన సభాపతికి గాని రక్షణ కలగాలని కోరుకోవడం ఈ శాసనసభ ద్వారా అందరు కూడా పదేపదే ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నారు అంటే ఒకటి మాత్రం ఈవేళ ఆలోచించవలసిన విషయం ఉంది. స్పీకర్‌గారు ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించడానికి ఉత్తరువులు జారీచేస్తారు. కాని ఈవేళ స్పీకర్‌గారికే రక్షణ లేకపోతే ఎవరు ఉత్తర్వులు జారీచేయాలని మీద్వారా నేను అడుగుతున్నాను. ఈ దౌర్జన్యానికి, గుండాయిజానికి, ఈ స్వైరవిహారానికి ఎవరు కారకులో అనేది ఇప్పటికయినా పోలీసులు తెలుసుకొని అలాంటి సంఘ విద్రోహులు, ప్రజా ప్రతినిధులే కాని వారి పైన కఠినమైన చర్యతీసుకుంటే ఇకముందు ఇటువంటివి జరగవని మనము గమనించాలి. ఒక దిక్కు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి కూడా రక్షణ కలిగించాలనేది, పకడ్‌బందీగా రక్షణ కలిగించాలని వారు ఏదయితే తెలియచేస్తున్నారో మరి ఇక్కడ ప్రభుత్వం అనేది పోలీసు మరి ఇక్కడ ఉన్నటువంటి డిపార్ట్‌మెంట్ ఏ రకంగా రక్షణ కలిగిస్తుంది అనేది అనుమానంగా తోస్తోంది. పంజాబులో ముఖ్యమంత్రిని దారుణంగా హత్యచేసిన తరువాత ఎవరైతే వి.ఐ.పీలు ఉన్నారో, వారికి రక్షణ కల్పించాలన్నది కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నా ఇక్కడ పోలీసు డిపార్ట్‌మెంట్ – గతములో ఇదే స్పీకర్‌గారి ఇంటిపైన బాంబులు వేశారని తెలిసి ఉండి కూడా ఒక దిక్కు ఎన్.టి. రామారావుగారి వర్గం స్పీకర్‌గారి పైన వ్యక్తిగతంగా అవకాశం దొరికింది కదా అని ఏరకంగా పోడియం దగ్గరకు వచ్చి మైకులు పీకడం, వారిని వ్యక్తిగతంగా దూషించడానికి వారు పాల్పడుతున్నారో అటువంటి సందర్భములో పోలీసు ముందు జాగ్రత్తగా స్పీకర్‌గారికి పకడ్‌బందీ రక్షణ ఎందుకు కల్పించలేదన్నది మీద్వారా అడుగుతున్నాను. ఈ విషయం మనము ఈనాడు ఎందుకు కోరుకుంటున్నాము అంటే స్పీకర్‌గారు ఏ పార్టీకి అయినా అన్యాయం చేస్తే ఆ వర్గానికి అన్యాయం తలపెడితే అవిశ్వాస తీర్మానం పెట్టేటటువంటిది ప్రజాస్వామ్య పద్ధతిలో వారికి హక్కు ఉంది. ఒక దిక్కు హైకోర్టులో తీర్పు రావలసిన అవసరం ఉంది. ఆ తీర్పు

వచ్చేదాకా ఓపిక లేకుంటే స్పీకర్‌గారి పైన అవిశ్వాస తీర్మానం పెట్టేటటువంటి హక్కు ఉంది. నిజముగా వారికి ప్రజాస్వామ్యములో విశ్వాసం ఉంటే అవిశ్వాస తీర్మానం పెట్టవలసిన పరిస్థితి వారు తీసుకురావాలి. అదీ లేక ఈ శాసనసభను నడవనీయకుండా, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, ఉన్నతమైన సభ నిర్వర్తించబడకుండా – ఈనాడు ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతూ ఉన్నప్పటికి, ఒక దిక్కు కరంటు లేకుంటే, పెరిగే ధరలతో ప్రజలు సతమతమవుతూ ఉంటే, ఈనాడు త్రాగడానికి నీరు లేని పరిస్థితిలో ఈ సభా సమయాన్ని వ్యర్థం చేయడం అనేది మంచి పద్ధతికాదని అన్ని పార్టీల వారు ఒప్పుకుంటున్నప్పటికి, మరి పోరాటం అనేది హక్కుల గురించి పోరాటం ప్రజాస్వామ్యములో ఉన్నదనేది వారికి కూడా తెలుసు. అన్ని పార్టీలు కూడా అతనికి 1984లో నాదెండ్ల భాస్కర రావు వెన్నుపోటు పొడిచినప్పుడు గల్లీనుంచి ఢిల్లీ దాకా అన్ని పార్టీలు కూడా ప్రతిపక్షాలు అన్నీ అతని వెంబడి నిలబడి తిరిగి అతన్ని అధికారంలోకి తీసుకువచ్చిన పరిస్థితి, ఒక చరిత్రను సృష్టించడం జరిగింది ఆ చరిత్రను నందమూరి తారక రామారావుగారు ఎప్పుడూ కూడా అతని జీవితములో మరువకూడదు. ఎందు గురించి చెపుతున్నాను అంటే నందమూరి తారక రామారావుగారు సినిమా జీవితములో రాముడు, కృష్ణుడు, దేవుడుగా మరి 30 సంవత్సరాలు సినిమా జీవితములో గడిచిపోతే మరి అతని నటుడుగానే కాకుండా ఒక దర్శకుడుగా డైరెక్షన్ చేసినటువంటి వ్యక్తి. సినిమా షూటింగ్ చేస్తున్న పరిస్థితిలో ఈవేళ అసెంబ్లీలో ఫైటింగ్ షూటింగ్‌కు అవకాశం కల్పించవద్దని మరి ఎన్.టి. రామారావుగారిని నేను కోరుకుంటున్నాను. ఎందుగురించి అంటే నీవు డైరెక్టర్‌గా ఉండి నీ దగ్గర ఉన్న శాసన సభ్యులకు డైరెక్షన్ ఒక మంచి మార్గములో పెట్టాలి కాని, అలా కాకుండా మంచి మార్గం వదిలేసి చెడు మార్గానికి తీసుకుపోతే ప్రజాస్వామ్యములో రేపు అవకాశం వస్తే మరి ప్రజలు రేపు ఏ మార్గాన్ని తీసుకువస్తారనేది ఎన్.టి. రామారావుగారు తెలుసు కోవడం చాలా మంచిది. తెలుగుదేశంను కంచుకోటగా పాటిస్తున్నారు. మరి ఆ కంచుకోటకు గండి పడింది. అంతర్గత పార్టీ విషయాలలో మేము జోక్యం చేసుకోము. కాని పార్టీ విషయాలకు వచ్చినప్పుడు బయట పోరాటాలు చేయాలే కాని ఇక్కడ చర్చించడానికి ఉన్నటువంటి ప్రజాసమస్యలను చర్చించకుండా సమయాన్ని వృథా చేసి, స్పీకర్‌గారిని వ్యక్తిగతంగా దూషించడం మంచిది కాదు. పదేపదే మేము చెప్పేది ఎవరైతే ఈరోజు స్పీకర్‌గారి ఇంటిపై దౌర్జన్యం చేశారో, బీభత్సాన్ని సృష్టించారో, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించారో అలాంటి వ్యక్తులు, ప్రజా ప్రతినిధుల వెంబడి సంఘ విద్రోహులు చొరవ తీసుకుంటున్నారు కాబట్టి అలాంటి వ్యక్తులపైన కఠిన శిక్ష తీసుకుంటే ఇకముందు జరగవనే విశ్వాసం మనందరికి ఉంది. మరి ప్రజాస్వామ్యములో విశ్వాసం కలిగిన అందరూ కూడా దీనిని తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది. కాబట్టి, ఈనాడు మన స్పీకర్‌గారి పైన, రేపు ముఖ్యమంత్రిగారి పైనే కాదు ఇంక ఏ ప్రజాప్రతినిధికి జరగకుండా చూడవలసిన బాధ్యత మనకు ఉంది. పోలీసు రక్షణ కల్పించవలసిన బాధ్యత వారికి ఉన్నది. కాని ఎం.పి. దగ్గుపాటి వెంకటేశ్వరరావుగారి ఇంటిపైన దౌర్జన్యం చేస్తే అలాంటి దాడులను తీవ్రంగా ఖండించలేకపోవడానికి ఇది కారణం అని నేను భావిస్తున్నాను. అంటే ఈరోజు ప్రజా ప్రతినిధులపైన, మంత్రుల పైన ఎక్కడికక్కడ దాడి చేస్తూ ఉంటే, కొంతమంది సంఘ విద్రోహ

శక్తులు ఏ రకంగా అయితే మాగుంట సుబ్బరామిరెడ్డిగారిని పొట్టన పెట్టుకున్నారో చూస్తే ప్రజాస్వామ్యములో ఈనాడు ఉన్నటువంటి శాంతిభద్రతలకు భంగము కలిగేటటువంటి అవకాశం ఉన్నది. కాబట్టి, ఇలాంటి సంఘవిద్రోహులను ఎక్కడికక్కడ మనము శిక్షిస్తే కాని శాంతి భద్రతలను కాపాడుకోలేము, మన గౌరవ ప్రతిష్ఠలను కాపాడుకోలేమని సభా గౌరవాన్ని కాపాడుకోలేమని మీద్వారా మనవిచేస్తూ మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

11.30 ఉ. శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, అన్ని రాజకీయ పక్షాలకు చెందిన పెద్దలంతా గౌరవ స్పీకర్‌గారి ఇంటిమీద దాడిచేసిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. వారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాని ఒక్క విషయం మాత్రం మనం జ్ఞాపకం పెట్టుకోవలసిన అవసరం ఉంది. 1967 లో చాలా చిన్న వయసులోనే నేను శాసన సభ్యుణ్ణి అయ్యాను. ఆనాడు రాఘవరెడ్డిగారు, రాజేశ్వరరావుగారి లాంటి పెద్దలంతా సభలో ఉన్నారు. రాజారాంగారు, మాణిక్యరావుగారి లాంటివారు, పెద్దలంతా ఉన్నారు. 1969 లో తెలంగాణా ప్రజాసమితి నిర్వహించిన ఉద్యమం చాల తీవ్రరూపందాల్చిన విషయం తమకు తెలుసు. ఆనాడు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు బ్రహ్మానందరెడ్డిగారి మీద, వారి కుటుంబంమీద గోడలపై అనేక రకాల రాతలు వ్రాశారు, పాంప్లెట్లు వేశారు. అశ్లీలమైన పాంప్లెట్స్ కూడా వేశారు. బయట అంత తీవ్ర స్థాయిలో ఉద్యమం జరిగినా శాసనసభలో ఎలాంటి సంఘటనలు జరగలేదు, కేవలం ఒకే ఒక సంఘటన జరిగింది. నాకు బాగా జ్ఞాపకం, ఆనాడు సభ్యులు ఎంతో క్రమశిక్షణతో ఉండేవారు. అయితే ఒకసారి రాజారాంగారు స్పీకర్‌గారి వద్దకువెళ్ళి చేయి పట్టుకొన్న సంఘటనను మాత్రం జ్ఞాపకం చేస్తున్నాను. ఆ సంఘటనను ఆనాటి అన్ని రాజకీయపక్షాలు, ప్రభుత్వ పక్షంగానీ, ప్రతిపక్షంగానీ తీవ్రంగా గర్హించిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఆనాడు ఏవిధమైన ఉన్నత భావాలతో శాసనసభ్యుల నడవడిక ఉండేదో తమకు జ్ఞాపకం చేస్తున్నాను. సభ్యులు ఎప్పుడూ పోడియంలోకి వెళ్ళి కూర్చోవడంగానీ, స్పీకర్‌గారి దగ్గరకువెళ్ళి దౌర్జన్యం చేయడంగానీ, స్పీకర్‌గారి మైక్‌ను విరగ్గొట్టడంగానీ, లేక శాసనసభ్యుల మైకుల్ని విరగ్గొట్టడంగానీ జరగలేదు. నేను చిన్నతనంలో ఆవేశంలో మాట్లాడాను, అప్పుడు ఆవేశపరులు, తీవ్రంగా మాట్లాడేవారు చాలామందే ఉన్నారు. అయినా ఇలాంటి సంఘటనలు జరగలేదు. క్రమేపీ కాలం మారిపోయింది, మీరు అన్నట్టు వాయిలేట్ ఆటిట్యూడ్ పెరిగిపోయింది అసలు సంఘం అంటే ఏమిటి? సమాజం అంటే ఏమిటి? సమాజ పరిస్థితులు ఏమిటి? ప్రజా సమస్యలు ఏమిటి? ఏవిధంగా ప్రజా సమస్యల్ని పరిష్కారం చేయాలి, ఏ ఆశయాలతో మనం శాసనసభ్యులం అయ్యాం అనేది ఆనాడు శాసనసభ్యులుగా వున్నవారు తమ ప్రవర్తనా విధానలద్వారా జ్ఞాపకం చేస్తూ ఉండే వారు. అందువల్ల ఈనాడు మనం అసలు సమాజం అంటే ఏమిటి, రాజకీయ పక్షాలు అంటే ఏమిటి అనేది జ్ఞాపకం చేసుకోవాలి. రాజకీయాలలో పనిచేయనివారు, యంగ్‌స్టర్స్ రావట్టి కొంతవరకు ఉద్రేకాలు ఉంటాయి, ఆవేశం పెరుగుతుంది, కోపం వచ్చినప్పుడు మైకుల విరగ్గొట్టడం జరిగింది. 1983 వచ్చేసరికి ఇలాంటివి తీవ్ర స్థాయిలో జరిగిన విషయాలు మీకు జ్ఞాపకం చేస్తున్నాను. అయితే మన అదృష్టం ఏమిటంటే యు.పి. లోనో,

మరోచోట్ చెప్పులు విసురుకోవడం, కలియబడి కొట్టుకోవడం వంటివి మన శాసనసభలో జరగలేదు. అంతవరకూ మనం అదృష్టవంతులమే, అందుకు మన శాసనసభ్యులందరినీ అప్రిషియేట్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. గతంలో జరిగిన బగ్గిడి గోపాల్ ఉదంతం మీ దృష్టికి తెస్తున్నాను. నేను ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే ఏ ప్రభుత్వం వున్నప్పటికీ శాసనసభ్యులకుగానీ, మంత్రులకుగానీ, స్పీకర్‌గానీ, ఎవరికైనాసరే ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆనాడు బగ్గిడి గోపాల్‌గారు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా శాసనసభలో మాట్లాడితే ఆయనకు ఏ విధమైన పరాభవం జరిగిందో తమకు మరోమారు జ్ఞాపకం చేస్తున్నాను. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని మనవిచేస్తున్నాను. 1983 తరువాత అనేక మార్పులు వచ్చాయి, సభలో గందరగోళం జరగడం, పోడియం దగ్గరకు వెళ్లి కూర్చోవడం, స్పీకర్‌గారి మైకులు లాగివేయడం ఏమిటి, పేపర్లు విసిరివేయడం ఏమిటి ఇవన్నీ జరుగుతున్నాయి. అందువల్ల అలాంటి పరిస్థితులను అరికట్టడానికి కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అమలుపరచవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అలాంటి చర్యలకు పాల్పడేవారిని సస్పెండ్ చేసినంత మాత్రాన, మార్షల్స్ ఎత్తుకొనిపోయినంత మాత్రాన ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను. ఏ సంఘటనలవల్ల సభ్యుల్ని సస్పెండ్ చేస్తున్నారో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అసెంబ్లీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను మార్చవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇక్కడినుంచి సస్పెండ్ చేస్తే బయటకు వెళ్లి ప్రెస్ కాన్ఫరెన్స్‌లు పెట్టి చెపుతున్నారు. అందువల్ల అలాంటి చర్యలవల్ల సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను. అందువల్ల ఈనాడు జరిగిన ఇన్సిడెంట్స్ – The institution of the Speaker is a sacred one. It is a symbol of the House. Attack on the Speaker amounts to attack on the entire Assembly. Every political party must take it seriously and the entire House should treat it in an effective manner. The culprits should be punished in an effective manner as per the provisions of law. ఆ పనిచేయకపోతే ఈ సభకు గౌరవం వుండదని మనవిచేస్తున్నాను. ఈనాడు శాసనసభ్యులకు రక్షణలేదన్న మాట కూడా వినపడుతున్నది. సంఘ విద్రోహ శక్తులు పది మంది ఇంటికి వచ్చి బయటకు పిలిచి వారిని కొట్టే పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి విషయాలను కూడా పకడ్బందీగా ఎనలైజ్‌చేసి ప్రభుత్వం వ్యవహరించవలసిన అవసరం ఉంది. చంద్రబాబునాయుడుగారికి ఏదో చేయాలన్న ఆశ ఉంది, ఆయన చేస్తాడో లేదో చూడాలి.లెటజ్ వెయిట్ అండ్ సీ. ఏమయినా ఇలాంటి విషయాలను సమగ్రంగా ఆలోచించ వలసిన అవసరం ఉంది. We have to think as to how we should safegaurd the Legislators and people's representatives, not only the M.L.As but also M.Ps in the light of the incident which we have seen three days back. ప్రజా ప్రతినిధులకు రక్షణకల్పించే విషయం తీవ్రంగా ఆలోచించాలి. ఇది మళ్లీ ఎందుకు రిపీట్ చేస్తున్నానంటే అసెంబ్లీలో మాట్లాడితే బయటకుపోతే ఏం చేస్తారోనన్న భయంతో మాట్లాడనివారు చాలా మంది ఉన్నారు. ఈనాడు

జరిగిన సంఘటన గురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. If necessary, the Rules should be amended. Let the Government formulate rules and regulations. ఇలాంటి సంఘటనలు జరగకుండా అసెంబ్లీ రూల్స్‌ను ఎమెండ్ చేయవలసిన అవసరం ఉంది. సెక్యూరిటీ అరేంజ్‌మెంట్‌ను ఏరకంగా టైటన్ చేస్తారో - Let the Government come up with concrete proposals. We will extend our unanimous support in this respect. తెలుగు దేశం పార్టీ అంతర్గత వివాదాల్లోకి నేను పోవడం లేదు, but I am talking about the way in which they have behaved today. They have got a right to wear any colour shirt, red, yellow, etc. కానీ ఈ విధంగా చంద్రబాబునాయుడుగారు ద్రోహం చేశారు, వెన్నుపోటు పొడిచారనే పద్ధతిలో మాట్లాడడం పద్ధతి కాదు, సాంప్రదాయం కాదు, దీనిని ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇలాంటి వాటివల్ల రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన మంచిది కాదు. ఎన్.టి. రామారావుగారు చాలా సంవత్సరాలు సినిమాలో పనిచేశారు, ఇందాకా బాపిరాజుగారు చెప్పారు కాబట్టి నేను ఆ విషయంలోకి వెళ్ళదలచుకోలేదు. రాజకీయమైన ప్రకటనలు చేస్తే బయట చేయండి కాని అసెంబ్లీలో మాత్రం ఈ విధంగా వ్యవహరించకూడదు. దీనివల్ల ఎన్.టి. రామారావుగారి పేరు ప్రతిష్టలు, వారి పార్టీ పేరు ప్రతిష్టలు దెబ్బతింటాయి. పేరు ప్రతిష్టలు ఉన్నాయో లేదో కాలమే నిర్ణయం చేయాలి, పార్లమెంట్ ఎన్నికలు వస్తే తెలుస్తుంది. నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మా పక్షం తరఫున కూడా చెపుతున్నాను, ఎవరూ పోడియం వద్దకు పోకూడదు. ఎవరు కూడా పోడియం వద్దకు వెళ్ళకూడదనే నిబంధనను ఏర్పాటుచేసుకోవాలి. ప్రతిదానికీ పోడియం వద్దకు పోయి స్పీకర్‌గారి కాగితాలు లాగివేసి, మైకులు విరగ్గొట్టి, స్టాఫ్‌ను కూడా తీసివేసే పరిస్థితి ఉంటే అది సహించరాని విషయం. I am putting forward my personal opinion with an open heart. శాసనసభలో సాంప్రదాయాలను నిలబెట్టుకోవలసిన అవసరం ఉంది. శాసనసభ్యులు కావడానికి భగవంతుడు మనకు అవకాశం కల్పించాడు. బయట మనకంటే తెలివైన వారు, మనకంటే ఆస్తిపరులు, మనకంటే సమర్థులైనవారు ఎంతోమంది ఉన్నారు. అయినా భగవంతుడు మనకు ఈ అవకాశం కల్పించాడు, కాబట్టి మనం అందరనీ గౌరవించాలి, మన శాసనసభ పరువుప్రతిష్టల్ని పెంచే విధంగా, క్రెడిబిలిటీని పెంచే విధంగా మనం వ్యవహరించాలి. మనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరగాలి. అందుకు తగిన విధంగా - ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పొలిటికల్ ఎఫిలియేషన్స్ - మనం వ్యవహరించి భారత దేశంలోని ఇతర శాసనసభలన్నింటికీ మన శాసనసభ మార్గదర్శకంగా ఉండేటట్టు వ్యవహరిద్దామని విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ సందర్భంలో చంద్రబాబునాయుడుగారికి నా సూచన ఏమిటంటే అందరం కలిసి కూర్చుని మాట్లాడుకొని ఇలాంటి దుస్సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, రాజకీయ పరిణామాలలో అనేకానేక సమస్యలను, రాజ్యాంగపరమైన సమస్యలను కూడా లేపనెత్తి, ప్రజాస్వామ్య సంస్థలు వాటి విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించకుండా అరికట్టి, ప్రక్కదారి పట్టించి, అదికూడా సామాన్యంగా సాధ్యంకాకపోతే రాజకీయాలనే నేరస్థంచేసి, అక్షరాలా ఆచరణలో పెట్టి చట్ట సభను పని చేయనీయకపోవడమే కాకుండా చట్ట సభాపతికి కూడా భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఆయనను అడ్డుకొని, సభా కార్యక్రమాలను భంగపరచేటటువంటి దిగజారుడు పద్ధతిలోకి కూడా ప్రవేశించి ఇదొక అంతర్గత సమస్యగా కాకుండా ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టుగా పరిణమించిన దుస్థితిలో మనందరం ఉన్నందుకు చాలా బాధపడుతున్నాం.

11.40 ఉ. ఇప్పటికి రెండు రోజులు అత్యధిక సమయం ఈ విషయంపైన వెచ్చించవలసి వచ్చినందుకు మనందరికి చాలా ఇబ్బందికరమయిన విషయం. ప్రజలు అనేకనేక దైనందిన సమస్యలతో సతమతమవుతూ ఈ శాసనసభ ద్వారా ఒక పరిష్కారానికి వేచి వున్న సమయంలో ప్రభుత్వం ప్రతిపక్షాలు కలిసి ఇదివరకు లేనంత సయోధ్యతో, సమైక్యతతో సాఫల్యంగా చర్చించే అవకాశం ఉన్నప్పటికి ఆయుధాలను ఉపయోగిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించే క్రమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అంటే ఇది యాదృచ్ఛికంగా, ఉద్దేశ్యపూర్వకంగా అని స్పష్టంగా కనిపిస్తోంది. ఏమయినప్పటికీ ఇది పూర్తిగా ఖండించదగినది. అధ్యక్షులవారి నివాస గృహాన్ని, కార్యాలయాన్ని అదేవిధంగా సభ్యుల నివాస గృహాలను, కార్యాలయాలను ప్రభుత్వం వేయి కళ్ళతో కనిపెట్టి వారికి రక్షణ కల్పించవలసిన అవసరం ఈ సంఘటన దృష్ట్యా వచ్చిందని స్పష్టమవుతోంది. దానితోబాటు మన చర్చల్లో కొద్దిగా తక్కువ చోటుచేసుకున్న అంశంపైన ఈ సభా దృష్టిని ఆకర్షించదలచాను. శాసనసభ అధికార పార్టీ ఎవరయినా కాని దయచేసి మనం అంతా ఒకసారి కళ్ళు మూసుకుని ఒక వ్యక్తిలాగా కాకుండా వ్యక్తిగతమయిన అధికారానికి సంబంధించినది అని చూడాలి. మన ప్రజాస్వామ్యం ఇక్కడ శాసనసభ, అక్కడ జ్యుడీషియరీ, ఎగ్జిక్యూటివ్ ఈ మూడు స్తంభాల పైన ఆధారపడి ఉంది. ఈ మూడు స్థంభాలలో స్వతంత్రం కలిగిన స్తంభం మనది. పార్లమెంట్ లేక లెజిస్లేటివ్ అసెంబ్లీ సర్వసత్తాక హక్కులు కలిగిన సంస్థ అని రాజ్యాంగంలో ఉంది. మనం దీనిని ఆచరణలో పెట్టవలసిన అవసరం ఉందని అనేక పర్యాయాలు అఖిల భారత స్పీకర్స్ మహాసభల్లో తీర్మానం చేసి ఉన్నాము. అంతేకాకుండా అంతర్జాతీయంగా పార్లమెంట్ యొక్క స్పీకర్స్ సమావేశాలు ప్రతి సంవత్సరం రెండుసార్లు జరుగుతున్నాయి. అందులో ప్రధాన చర్చనీయాంశం ఇదే. పార్లమెంట్, శాసనసభ ఎగ్జిక్యూటివ్‌కి అతీతంగా జ్యుడిషియరీకి దూరంగా స్వతంత్ర వ్యవస్థతో స్వతంత్ర ప్రతిపత్తితో తమయొక్క కర్తవ్యంగా నిర్వహించే సంస్థగా నిలబడాలి, నిలదొక్కుకోవాలి. దానిని సాధించడంలో అధ్యక్షులనుండి సభ్యులవరకూ బాధ్యతకలిగి ఉండాలి. తమ తమ కర్తవ్యాలను నిర్వహించవలసి ఉంది. మనకు జీతభత్యాలు ఇచ్చేది ఎగ్జిక్యూటివ్ కావచ్చు, మన సెక్రటరీకి, సిబ్బందికి జీతాలు ఇచ్చేవారు వారే కావచ్చు, మన ఖర్చులన్నీ ఎగ్జిక్యూటివ్ ఇవ్వవచ్చు. జడ్జెస్‌కి ఇవ్వడం లేదా అంత మాత్రాన ప్రభుత్వానికి ఎగ్జిక్యూటివ్‌కి ఏ విధంగానూ లొంగి ఉండరు. లొంగి ఉండడానికి వీలులేదు. శాసనసభ శాసనసభ్యులను తయారుచేసి శాసనసభలో చర్చలకు ఉపయోగపడే ప్రాంగణం ఇది.

శాసనాలను తయారుచేసే పవిత్ర కర్తవ్యాన్ని ఏ మాత్రం ఇబ్బంది లేకుండా నిలబెట్టాలి. స్వతంత్రంగా ఆలోచించి చేయవలసిన కర్తవ్యం మనది. అటువంటి కర్తవ్య నిర్వహణలో ఇటువంటి దుష్టశక్తులు వచ్చి అడ్డుకుంటూ ఉంటే వాటిని ఎదిరించడానికి మనము, ప్రభుత్వం, ఎగ్జిక్యూటివ్ వారు సంపూర్ణ బాధ్యత తీసుకోవాలి. ఎగ్జిక్యూటివ్ అనేక హంగులు కలిగినది అధ్యక్షుల వారికి సంపూర్ణ పరిరక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. ఇది హెచ్చరికగా గమనించి గుర్తెరిగి పూనుకోవాలి. శాసనసభలో శాసనసభ స్పీకర్ అక్కడ అవాంతరాలు వచ్చినప్పటికీ వారియొక్క స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించడంలో నిమగ్నమయి ఉండలి. కాని ఆ లక్ష్మణ రేఖను దాటి అడుగు పెట్టే పరిస్థితిలోకి దిగజార కూడదు. ఎగ్జిక్యూటివ్ తరఫున గవర్నరుగారు, మరొకరు స్పీకర్‌కి ఆదేశాలు ఇవ్వకూడదు. ఇవ్వోగనక దానికి తలవంచి సంపూర్ణంగా ఆ ఆదేశాలను పాటించవలసిన బాధ్యత స్పీకర్‌గారికి లేదు. అది కూడదు. స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోవాలి. ఎన్నో పార్టీల వారు ఉన్నాము. ఎవరు నాయకులు, ఎవరు కాదనేది శాసనసభ నిర్ణయిస్తుంది. ఆ పార్టీలు బయట వారి సమావేశంలో నిర్ణయిస్తాయి. ఆ పార్టీల తీర్మానాలను, వాటి రిపోర్ట్‌లను స్పీకర్ అర్థం చేసుకొని తమ శాసనసభ కర్తవ్యాలను ఉపయోగించుకుంటారు తప్ప పార్టీల అంత:కలహాలకు, అంతరంగిక అభిప్రాయభేదాలకు అతీతంగా స్పీకర్ ఉండాలి. అప్పుడే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో శాసనసభ స్వతంత్రంగా స్వతంత్రవ్యవస్థగా ఉంటుంది. ఎన్ని వత్తిడులయినా చేయవచ్చు. సభ్యులు ఒకసారి స్పీకర్‌కాగానే రాజకీయపార్టీలో సభ్యత్వానికి రాజీనామా పెట్టాలి. ఒకసారి సంజీవరెడ్డిగారు పార్లమెంట్ స్పీకర్‌గా ఉన్నప్పుడు ఈ విషయమై నేను రాజీనామా చేసింది, చేయనిది కాదు, నా ప్రవర్తనలో చూడండి, అధికార పక్షానికి ఎప్పుడూ ఎక్కడా నేను ఆస్కారం ఇవ్వను, ఆ సభ్యుడిగా వ్యవహరించను, స్వతంత్రంగా ఉంటాను అనే మాటలు చెప్పారు. శాసనసభ స్పీకర్‌కూడా ఎన్ని రాజకీయ సంక్షోభాలు వచ్చినప్పటికీ ఒక స్వతంత్ర వ్యవస్థగా ఉండి ఎగ్జక్యూటివ్ ఆదేశాలను, గవర్నర్ ఆదేశాలను విధ్యుక్తధర్మంగా, విధిగా పాటించే కర్తవ్యం లేదు. ఏదయినా రాజకీయ వత్తిడులకు, కొన్ని కారణాలవల్ల కాస్త అటూ ఇటూ లక్ష్మణరేఖ దాటినట్లుగా కనిపించినట్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం అది హైకోర్టులో చర్చనీయాంశం కాబట్టి నేను ఆ విషయానికి పోను. స్వతంత్రప్రతిపత్తిని కాపాడుకొనవలసిన బాధ్యత స్పీకర్‌మీద ఉంది. మనందరి మీద ఉంది. కాబట్టి స్పీకర్‌గారిని ప్రక్కదారిలో, అడ్డదారిలో హింసామార్గాన దౌర్జన్యంతో బెదిరించినవారికి హెచ్చరికచేసి అది సాధ్యపడదని తెలియచేయాలని, ప్రభుత్వ సిబ్బంది ద్వారా రక్షణ కల్పించి అటువంటివారిని అడ్డుకోవాలని మరొక్కసారి విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. భారతి (సత్తెనపల్లి) :– అధ్యక్షా, ఈనాడు చాలా దురదృష్టకరమయిన సంఘటన జరిగింది. నిన్న అసెంబ్లీలో జరిగిన యుద్ధభూమి వాతావరణంపై బాధ్యులయిన వారిపై కఠిన చర్యలు తీసుకొనవలసి ఉండినది. ప్రభుత్వం కొంత ఉదాసీనవైఖరి అవలంబించినదని అనిపిస్తోంది. గౌరవసభ్యులు ముందు మాట్లాడినట్లు రాజకీయ అవగాహన లేక అంతకుముందు రకరకాల నేరాలకు, అలవాట్లకు పాల్పడిన అనేక కంట్రోల్ లేని శక్తులు

ఈనాడు రాజకీయాలలో ప్రవేశించాయి. రాజకీయాలను వ్యాపారంగా భావిస్తున్నారు. ఎన్ని ఎక్కువ నేరాలు చేస్తే, ఎంత ఎక్కువ అక్రమ మార్గాలతో సంపాదించగలిగితే అటువంటి వారికి అనేకపార్టీల్లో సీట్లు ఇవ్వడం జరుగుతోంది. దాని కారణంగానే వారు వారియొక్క వాస్తవ నైజాన్ని ఎక్కడ ప్రదర్శించాలో తెలియకుండా ఇక్కడ శాసనసభలో ఇటువంటి దుశ్చర్యకు పాల్పడుతున్నారు. మాబోటివారికి ఆందోళన, ఆశ్చర్యం కలుగుతోంది. ఇది చాలా ఉన్నత విలువగల సభగా మేము భావించాము. ఇక్కడకు వచ్చి ప్రజాస్వామ్యంలోని అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని మేము ఉంటాము. కాని ఇక్కడకు వచ్చిన తరువాత తమ వ్యక్తిగత పలుకుబడితో ఎంత ఎక్కువ అలజడి, ఆందోళన చేస్తే అంత ఎక్కువ పత్రికలలో వస్తుందని ఇప్పుడు టి.వి. ప్రోగ్రామ్‌లో వస్తుందని ఆ విధంగా చేస్తున్నారు. దీనిని ప్రజలు చూసిచూడనట్లు ఊరుకోవడం లేదు. ప్రజలు చాలా అప్రమత్తంగా ఉన్నారని గౌరవసభ్యులు గుర్తించాలి. ఇక్కడ జరుగుతున్న వికృత చర్యలను ప్రజానీకం గమనిస్తున్నారు. నాకు తెలిసినంతమటుకు శ్రీ ఎన్.టి. రామారావు మహోన్నత వ్యక్తి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి పాతుకుపోయిన కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెళ్లగించిన వ్యక్తి. ఆయనపట్ల గౌరవం ఉంది. ఇప్పుడు సానుభూతి ఉంది. ఆయనను ఎవరో ప్రక్కదారిలో పెట్టేస్తున్నారు కాని ఒక్కో అడుగు అధ: పాతాళానికి తీసుకువెళుతోంది. మొదటినుండి తీసుకున్న వైఖరి, అవలంబిస్తున్న విధానాలు ప్రజలకు మరింత దూరం చేస్తున్నాయి.

11.50 ఉ. అందుకని ఆయన పదవి లేకపోతే బ్రతకలేను అన్న వైఖరికి ఎప్పుడయితే వచ్చారో అప్పుడే ప్రజలు విశ్వాసం కోల్పోయారు. ఏ రాజకీయ అవగాహన లేని శక్తులు చేరాయి. ప్రజలపట్ల విశ్వాసం లేని, అవగాహన లేని, ప్రజా సమస్యలపట్ల అవగాహన లేని వ్యక్తులు ఆయన చుట్టూ చేరారు. అందుకని ఇటువంటి శక్తులు కల్పించే ఆలోచనతో ఆయన ఆ రకంగా ఆమోదించి పంపించడం అన్నది దురదృష్టకరం. ఆ విధంగా ఇవ్వాళ వారు వచ్చిన తీరు ఆ డ్రెస్సులు ఏమిటి? ఆ వేషాలు చూస్తుంటే ఇదేమయినా సినిమా సెట్టింగా? లేకపోతే ఇదేమయినా స్టూడియోనా? ఇది విధాన సభ. ఈ విధాన సభకు స్టూడియోకు వచ్చినట్లు వచ్చి నాటకాలు ఆడుతుంటే మేమందరమూ ఏమి చేయాలి ఇక్కడ? ఇవి కూడా ఫోటోలో బయటకు వస్తాయి అనుకుంటే ఎట్లా? ఆ నల్ల బట్టలేమిటి? ఆ పెయింటింగ్ ఏమిటి? ఏమిటి ఆ వికృత చేష్టలు, వికృత వేషాలు? ప్రజలలో ఏమి విలువ లుంటాయి? ప్రజల ముందుకు వెళుతుంది. ఏమి విలువలుంటాయి? రేపు ఎవరికయినా సానుభూతి ఉంటే అది కూడా పడిపోయే పరిస్థితి కనిపిస్తున్నది. ఇంకో వార్త ఆ మధ్య పేపర్లలో వచ్చింది. సెప్టెంబరులో విపరీతమైన వర్షాలు వస్తే, తుఫాను వస్తే ఆంధ్ర దేశం అంతా అల్లకల్లోలంలో ఉంటే ఆయన ఏమి మాట్లాడుతున్నారు? ఆయన పదవి పోయి నందుకు ప్రకృతి కూడా ఆయన మీద సానుభూతితో వికటించిందట. అందుకని చాలా సంతోషంగా ఉందిట. అసలు ఆలోచన ఉందా? ప్రజలకు ఎంత దూరం అయ్యారు? మైండ్ ఉండి మాట్లాడుతున్నారా? పత్రికలో ఆ వార్త ఎంత అలజడి కల్పించింది? ఆయనకు 'ఉన్న మెమరీ పోయింది? మెమరీ పోయిన మాట వాస్తవం. పోయినందువల్ల రాజకీయేతర శక్తి

మీద ఆధారపడ్డారు. ఆ పరిస్థితుల్లో మేము వామపక్షాలు మాకు రాజకీయాలున్నాయి. మాకు విధానాలున్నాయి. అందుకని మేము ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి మెజారిటీ ప్రజలు ఇచ్చిన విశ్వాసంతో చంద్రబాబునాయుడు వైపు వచ్చాము. ఆ మెజారిటీ చంద్రబాబు నాయుడికి ఆయన కల్పించినదే. ఆయన స్వయంకృతాపరాధమే. నాకు అధికారం లేకపోతే అసలు గవర్నమెంటు రద్దు చేయండి అన్నప్పుడు ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు అప్పుడు ఇటు వచ్చారు. గవర్నమెంటుని రద్దు చేయడానికి ఇష్టం లేక ప్రజాప్రతినిధులు ఆందోళనతో ప్రజలు ఇచ్చిన తీర్పుతో మళ్ళీ తిరిగి కాంగ్రెసుకు ఎక్కడ అవకాశం కల్పించినట్లు అవుతుందో అని చంద్రబాబునాయుడిని నాయకుడిగా ఎన్నుకుంటూ ప్రభుత్వాన్ని ఏర్పాటే చేయమని అన్నారు.

అలాగే గవర్నరుగారి మీద అబద్ధాలు, అపవాదులు ప్రచారం చేయడం ఆయన దగ్గరున్న రాజీనామా పత్రాన్ని ఆయన ప్రమేయం లేకుండానే లాక్కెళ్ళారట. రాజీనామా పత్రం ఎక్కడనుంచి వచ్చింది? రాజీనామా పత్రం ఆయన రాస్తేనే వచ్చిందా, లేకపోతే ఎక్కడినుంచి వచ్చింది? ఈ రకమైన అబద్ధాలతో కూడిన ఆలోచన ఆయనకు ఉందా? అందుకని ఆయనను ఆవహించిన శక్తి రాజకీయ ప్రయోజనం కాని, అవగాహన కాని, ప్రజలపట్ల అవగాహన కాని లేని శక్తి. మొట్టమొదట తెలుగుదేశం కార్యకర్తలు విమర్శ చేస్తుంటే ఆయన తరపున నేను మాట్లాడాను. వృద్ధుడైపోయాడు, పెద్ద వాడైపోయాడు ఆయనకు ఆలంబన కోసం వివాహం చేసుకుంటే మీకేమిటయ్యా అని మాట్లాడాము. ఇవ్వాళ చూస్తుంటే ఇంత వికృత మార్గం అనుసరించి ఏ నాయకుడు కాని, ఏ రాజకీయ పార్టీ నాయకుడు కాని, ఏ అవినీతిపరుడు సాధించని ఆర్థిక వనరులు ఆమె సమీకరించింది. ఇంత తక్కువ కాలంలో అంటే ఆయనకు అసలు తెలియకుండా ఉన్నదా? భజన పరులకు ఎవరికీ తెలియకుండా ఉందా? ఎందుకు చేస్తున్నారు ఈ భజనలు. దేనికీ భజనలు? పూచిక పుల్లలుగా, చీపురు పుల్లలుగా లెక్క కడుతుంటే అయినా సరే పడిఉంటాము మీ కాళ్ల దగ్గర అంటే వ్యక్తిత్వం ఏమి ఉన్నది? రాజకీయాలకు ఏమి విలువ ఉన్నట్లు? చీపురు పుల్లలుగా, పూచిక పుల్లలుగా మీ పాదాల క్రింద వేసుకుని ఊడ్చుకోమ్మా అని చెప్పి మరింత విశ్వాసం పొందడానికి అని చెప్పి, గురు భక్తిని ఆ విధంగా ప్రదర్శించడానికి అసెంబ్లీని కూడా ఉపయోగించుకుంటూ ఉంటే మేము అందరమూ ఏమి చేయడానికి? వాళ్ళ రాజకీయ గుండాలుగా దుర్వినియోగం చేస్తుంటే, టైంను ఈ విధంగా దుర్వినియోగం చేస్తుంటే – కాంగ్రెస్ సంస్కృతిని పుణికి పుచ్చుకుని ఆ రకమైన వికృత చర్యలు ఇక్కడ ప్రదర్శిస్తూంటే మాకు చాలా ఆందోళనగా ఉంది. వారికి చాలా మేలు కలుగచేస్తున్నారు. వారికి పని లేకుండా చేస్తున్నారు.

**శ్రీ కె. బాపిరాజు:–** అధ్యక్షా....

**శ్రీమతి వి. భారతి:–** బాపిరాజుగారూ, వ్యక్తిగతంగా ఎవరినీ అనడం లేదు. మీరు చాలా నిజాలు మాట్లాడతారు. మీ పట్ల నాకు చాలా గౌరవం ఉంది. ఒకరిని గురించి

మాట్లాడడం లేదు. కాంగ్రెసు సంస్కృతి తప్ప మరొకటి కాదు. ఆ సంస్కృతి ఇక్కడి నుంచే వచ్చిందని, ఆ సంస్కృతి కాంగ్రెసుది తప్ప సి.పి.ఐ. ది సి.పి.ఐ.(ఎం) ది, వామ పక్షాల సంస్కృతి అది కాదని చెబుతున్నాను. పోడియం దగ్గరకు వెళ్లి మైకులు విరగ కొట్టినది మీరు కాదా గతంలో? మీకు పని లేకుండా వారు తీసుకున్నారు. ఇటువంటి సమస్యలతో పని లేకుండా, ప్రజా సమస్యలతో పని లేకుండా ఆ రకమైన వైఖరిని అవలంబిస్తున్న వారిని మళ్లీ తిరిగి శాసనసభలో అడుగు పెట్టడానికి వీలు లేకుండా ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుంటుందా?

ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు? గుండా చర్యల క్రింద కేసు పెట్టండి. కేసులు నమోదు చేసి నేరస్థులుగా పరిగణించాలి తప్ప వారిని గౌరవం కలిగిన సభ్యులుగా ఈ హౌసులో ప్రవేశ పెట్టినట్లయితే మాకు వారికీ తేడా ఏమి ఉంటుంది. ప్రజా ప్రతినిధులుగా ఉండి బయటకు వెళితే అనేక డిపార్టుమెంటులు మమ్మలను గౌరవిస్తాయి. లక్షల మంది తీర్పు ఇచ్చారు, మిమ్మలను ఎన్నుకున్నారని మాకు గౌరవం ఇస్తారు. అందుకని వారిని, మమ్మలను ఒకే గాటన కడితే మాకు ఏమి విలువలుంటాయి? అందుకని ఆ పార్టీ ఉక్రోషం పట్టలేక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అంటే 1984 లో పరి రక్షించాము. అప్పుడు నిజమైన వెన్నుపోటు పడింది. ఆనాడు నిజమైన వెన్నుపోటు. ఇవ్వాళ వెన్నుపోటు కాదు, గుండెపోటు కాదు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే ప్రజా ప్రతినిధులుగా, మెజారిటీ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన తీర్పును బలపరిచాము. ప్రజల విశ్వాసాన్ని మేము బలపరచాము. అంతేకాని ఏదో స్వప్రయోజనం కోసం కాని, 4 సీట్ల కోసం కాని కాదు. ఎన్.టి.ఆర్. బొమ్మ పెట్టుకుని గెలిచారని మాట్లాడడం ఏ మాత్రం రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడే మాటలు, చౌకబారు మాటలు. మేము ఎవరి బొమ్మా పెట్టుకుని గెలవవలసిన అవసరం లేదు. మాకు రాజకీయ చరిత్ర ఉంది. నిజాయితీలో రాజకీయ చరిత్ర కలిగిన వాళ్లం. ప్రజలు మమ్మలను చూసి వోట్లు ఇచ్చారు. బొమ్మను చూసి ఇవ్వలేదు. అయితే ఒక అవగాహన ఉంది. శక్తివంతమైన, కుటిల నీతి కలిగిన కాంగ్రెసును ఓడించే దానికి ఇతర శక్తులను కలుపుకునే దానిలో మేము కలిసిన మాట వాస్తవం. అందుకొరకే కాని మాకు ఏమీ లేకుండా ఒక బొమ్మను పెట్టుకుని గెలవవలసిన అవసరం లేదు. బొమ్మను చూపి గెలిచిన వారే పూచిక పుల్లలు, చీపురు పుల్లలు అన్నా కాళ్లూ వేళ్లూ పట్టుకుని వేళ్లాడుతున్నారు. మేము ఆ రకమైన బొమ్మ పెట్టుకుని గెలిచిన వాళ్లం కాదు. మేము అనేక చోట్ల అనేక వేల వోట్లు వేయిస్తే వారి వోట్లు కొన్ని మాకు పడి ఉంటాయి. బహిరంగ సభలలో ప్రజల ముందుకు వెళ్లినప్పుడు ఎన్.టి. రామారావుగారు ద్రోహం చేశారు, వామ పక్షాల వారు కూడా చంద్రబాబు భజన చేస్తున్నారని అవగాహన లేకుండా మాట్లాడారు. చౌకబారుగా మాట్లాడుతున్నారు. చౌకబారయిన ప్రకటనలు, చౌకబారయిన ఉపన్యాసాలని ఈ సభా ముఖంగా హెచ్చరిస్తున్నాను. మా విలువలతో మేము గెలిచాము. మా విలువతో మేము ప్రజల దగ్గరకు వెళతాము. మేము ఏ రకమైన అవినీతితో ఈ స్థానాన్ని అడ్డం పెట్టుకుని వెళ్లం. ఏ రకమైన అవినీతికి పాల్పడి వెళ్లమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇవ్వాళ స్పీకర్‌గారి మీద దాడి జరిగింది. స్పీకర్ ఇంటి మీద జరిగిన దాడి, ఇంత మంది

ప్రజా ప్రతినిధుల ముందు స్పీకర్‌గారి మీద నిన్నటి చర్యలు ఇటువంటి వికృత చర్యలు అరి కట్టడానికి తీవ్రమైన పద్ధతిలో చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రఘురాంగారు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ డి. నాగేందర్:– ఇదేమిటి సర్, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గట్టిగా అరవకండి. మీకు అవకాశం ఇస్తాను. ప్లీజ్ కూర్చోండి. రఘురాంగారు మాట్లాడిన తరువాత ఇస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మర్యాదేనా మీది? మంచిగా ప్రవర్తించండి కొద్దిగా. ఏమిటి ఇది. ఫ్లోర్ లీడర్‌ని నేను నిలబడినప్పుడు ఇలాగేనా మాట్లాడడం? వాళ్ళకు మర్యాద లేదు. మీకూ మర్యాద లేదు, అన్నట్లు ప్రవర్తిస్తే ఎలా? మాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్. రఘురాం (జగ్గయ్యపేట):– అధ్యక్షా, ఇవ్వాళ పొద్దున జరిగిన ఈ సంఘటన నిజంగా మన ఆంధ్రప్రదేశ్ ప్రజాస్వామ్య చరిత్రలోనే మచ్చగా మిగిలి ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– డెప్యూటీ స్పీకర్‌గారి మీద ఆరోపణ ఏమిటి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– దయచేసి మాకు ఒక నిముషం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తరువాత ఇస్తాను. కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:– స్పీకర్‌గారి పైన అన్యాయం జరిగింది అని మాట్లాడుతున్న దానిపైన, డెప్యూటీ స్పీకర్‌గారి పైన ఆ విధంగా మాట్లాడటం – అదేమి పద్ధతి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రఘురాంగారు మాట్లాడిన తరువాత ఇస్తాను. మీరు కూర్చోండి.

12.00 మ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, స్పీకర్‌పైన జరిపిన దాడి మీద మేము బాధతో అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. స్పీకర్‌పైన దాడిని మా పార్టీ ఖండిస్తున్నది. స్పీకర్‌గారి పైన ఎం.ఎల్.ఏలు దాడి చేసినది కానీ ఇంకా వేరే అన్ సోషల్ ఎలిమెంట్స్ పైన కానీ ఈ ప్రభుత్వం ఏమీ పట్టించుకోకుండా ఉన్నదనే ఉద్దేశ్యంతోనే మొదలే మేము

అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, దానిని ఖండించడం జరిగింది. అయితే వామ పక్షాల తరఫున సి.పి.ఎం. ఎం.ఎల్.ఏ. భారతిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని చెప్పడం జరిగింది. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చంద్రబాబునాయుడుగారిని ఎంత పొగిడారో అంతకన్నా ఎక్కువగా వీళ్లే ఎన్.టి. రామారావుగారిని పొగిడారు. ఆయనను తలపైన పెట్టుకోవడం జరిగింది. ఇప్పుడు ఎన్.టి. రామారావుగారి వర్గంలో వున్న వాళ్లు అవినీతిపరులు, చంద్రబాబునాయుడుగారి వర్గంలో వున్న వాళ్లు నీతిపరులు అని చెప్పడం జరుగుతూ వున్నది. వారు ఏ సర్టిఫికేట్ ఇచ్చినా కూడా మాకు ఇద్దరు ఒక్కటే. వామపక్షాలు కూడా ఒక్కటే. పొద్దున ఎర్రనాయుడుగారు మాట్లాడుతూ సి.పి.ఎం. వాళ్లు మా కాళ్లు పట్టుకుని, రామారావుగారి పేరు చెప్పుకుని గెలిచిన వాళ్లు, ఈ రోజు మా మీద తిరగబడుతున్నారు అంటే అప్పుడు ఏమీ మాట్లాడలేదు. నేను వారికి రిక్వెస్టు చేసేది ఏమిటంటే వారికి ఏదయినా వుంటే వారినీ, వారిని చూసుకోమనండి. ఎన్.టి. రామారావు గ్రూప్ వాళ్లు కానీ, చంద్రబాబునాయుడుగారి గ్రూప్ వాళ్లు కానీ వారి పార్టీ లెవల్‌లో మాట్లాడుకోమనండి. మాది 110 సంవత్సరాల చరిత్ర గల పార్టీ. మా పార్టీ జోలికి వస్తే మంచిది కాదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, వారిని ఎవరు దూషించలేదు. వారు అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ సంస్కృతి అన్నారు అంతే. ఆయన ఇంత తిన్నారు, ఈయన ఇంత తిన్నారు అని పొద్దుటినుంచి శాసనసభలో చెప్పుకున్న వాళ్లు వీరే. అలాంటి సంస్కృతి మంచిది కాదని ఆమె చెబితే భుజాలు తడుముకోవడం ఎందుకో నాకు అర్థం కాలేదు భుజాలు తడుముకోవద్దని ఆమె చెప్పింది. కొందరు చెడ్డ వాళ్లు, కొందరు మంచి వాళ్లు అని చెప్పలేదు. ఈ సంస్కృతి మంచిది కాదని చెప్పింది. అది గుర్తు పెట్టుకోవలసిన అవసరం వున్నది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వారే కనబడకుండా తిన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి.– కనిపించి తిన్నామో, కనబడక తిన్నారో అది చూసే ప్రజలు మనలను దించినది. అది గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ ఎన్. రఘురాం:– అధ్యక్షా, ఇవాళ జరిగిన సంఘటన మన ఆంధ్రప్రదేశ్ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక మచ్చగా మిగిలిపోతుందని నేను భావిస్తున్నాను. ఇవాళ పొద్దున నేను కొంచెము ఆలస్యంగా సభకు రావడం జరిగింది. నేను బయలుదేరుతున్న సమయంలో నా దగ్గరకు కొందరు మిత్రులు వచ్చి ఎన్.టి. రామారావుగారి హిమాయత్ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంనుంచి నాలుగయిదు వందల మంది ఆందోళనగా పరుగెడుతున్నారని చెప్పారు. హైదర్‌గూడలోని చంద్రబాబునాయుడుగారి కార్యాలయానికి

ఏ కారణంగానో దౌర్జన్యంగా వస్తూ వున్నారేమో అని నేను ఊహించాను. కానీ మధ్యలో వున్న స్పీకర్‌గారి ఇంటి మీదికి దౌర్జన్యంగా వెళ్ళి ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకే విఘాతం కలిగే విధంగా అంత ఘాతుకంగా వ్యవహరిస్తారని నేను ఊహించలేకపోయాను. నిజానికి నిన్న కానీ, ఇవాళ కానీ ఈ సభలో ఎన్.టి. రామారావుగారి మద్దతుదారులు జరిపిన దౌర్జన్యకాండను ఈ సభలో వున్న ప్రతి ఒక్కరు ఖండించి తీరాలి. దానికి తగిన విధంగా శిక్ష వుండవలసిన అవసరం వున్నది. మనం వెనుకటికి ఆలోచించినట్లయితే నిజానికి ఇక్కడున్న వాళ్ళలో చాలా మంది ఎన్.టి. రామారావుగారి మాట తీరు పట్ల, లేక ఆయన ప్రజలకు చెప్పే విధానం పట్ల మొదట్లో ఆకర్షితులమయిన మాట వాస్తవమే. కానీ ఆ తరువాత, తరువాత గమనిస్తూ ఉంటే అందులో ఆయన వాస్తవం కన్నా నాటకీయత ఎక్కువగా వుండడం, అనవసరమైన ఆవేశాన్ని ప్రదర్శించడం ఇవన్నీ గమనిస్తూ వచ్చాము. ఆయనలో వుండే బలహీనతల కారణంగా కొన్ని సంఘటనలు జరిగాయి. ఇంతకుపూర్వం కూడా అనేక రకాల సంఘటనలు జరగడం కూడా మనం చూశాము. అది ఈ రోజున చివరకు ఈ విధంగా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకే వున్నత స్థానం ఇవ్వవలసిన స్పీకర్ మీదనే ఉన్మాదకరమైన, మతి స్థిమితం కోల్పోయిన చర్యగా పరిణమిస్తుందని మేము ఊహించ లేకపోయాము. వెనుకటికి యూరప్‌లోను, జర్మనీలోను ప్రాజ్ఞులైన నిరంకుశులు అని వుండే వారు. మరి ఈయనలో ఎన్ని బలహీనతలు వున్నా కొంత ప్రాజ్ఞత్వం వున్నది, అది ప్రజలకు మేలు చేస్తుందేమో అని మేము ఊహించాము. ఈ ఏడు సంవత్సరాలు ఆయనకు విశేషమైన రీతిలో ఈ ఆంధ్రదేశ ప్రజలు మద్దతు పలకడం జరిగింది. ఎంతో కొంత మేరకు అభివృద్ధి జరిగిందని మనందరం అనుకుంటున్నాము. ఇక్కడున్న ప్రతిపక్ష నాయకులు కూడా చెబుతున్నారు. కానీ చివరకు ఆయనలో వున్న బలహీనత ఈ రాష్ట్రాన్ని ఒక విచ్ఛిన్నకరమైన, విధ్వంసకరమైన పరిస్థితికి లోను చేస్తున్నది. అది ఈ రోజున కనబడుతున్న వాస్తవం. వెన్నుపోటు అని అంటున్నారు. నిజానికి ఇది వెన్నుపోటు కాదు, స్వయం కృతాపరాధం. మనం ఆలోచించినట్లయితే 1984వ సంవత్సరంలో ఆంధ్ర దేశ ప్రజలు ~~యావత్తూ కూడా ఆయ~~నకు మద్దతుగా నిలిచి ప్రజాస్వామ్య వ్యవస్థకే అధికార పీఠమైన ముఖ్యమంత్రి స్థానంలో ఎన్.టి. రామారావుగారిని కూర్చోబెట్టడం జరిగింది. ఆ రోజున అనంతపురం జిల్లాలో 18 మంది ఆత్మాహుతి చేసుకున్నారు. ఆత్మాహుతి అనుకోండి, పోలీసు కాల్పులు అనుకోండి ఏదయినా ఎన్.టి. రామారావుగారిని ముఖ్య మంత్రి స్థానంలో కూర్చోబెట్టడం కోసం చేసుకున్నారు. కానీ మొన్నటికి మొన్న జరిగింది ఏమిటంటే ఆగస్టు 30వ తారీఖున ఆయన పదవినుంచి తొలగించబడ్డాడో లేకపోతే చంద్ర బాబునాయుడుగారి పక్షాన ఎక్కువ మంది మద్దతు పలుకుతున్నారనో, ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని అవమానం జరిగిందని ప్రజలకు తెలియచెప్పి హైదరాబాద్ పట్టణాన్ని ముట్టడించమన్నారు. కానీ ఒక్కడంటే ఒక్కడు కూడా ఇక్కడకు రాని పరిస్థితిని ఆయన మరిచిపోతున్నారు. ఆ నాటకీయతను, ఆ ఆవేశపు మాటలను ప్రజలు నమ్ముతారని ఆయన భావిస్తున్నారు. కానీ ఇది ఎల్లకాలం జరగదనే వాస్తవాన్ని గమనించాలని నేను కోరుతున్నాను. అందుకనే ఈ రోజున ఆంధ్రదేశ ప్రజలు యావత్తూ ఎన్.టి. రామా రావుగారి పట్ల పూర్తి వ్యతిరేకతతో వున్నారు అనే వాస్తవాన్ని తెలుసుకోలేకపోతే ఇంకా

అధ:పాతాళానికి కృంగి పోవలసి వస్తుందనేది ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. ఏది ఏమయినా ఈ రోజున స్పీకర్‌గారి ఇంటిమీద జరిగిన సంఘటన, అలాగే నిన్న హౌస్‌లో స్పీకర్‌గారి మీద జరిగిన దాడి, ఇవాళ హౌస్‌లో జరుగుతున్న సంఘటనలను చూస్తూ ఊరు కోవడానికి వీలులేదనే మాట తెల్సియచేస్తూ, అలాంటి చర్యలకు పాల్పడిన వారి పట్ల తీవ్రంగా చర్య తీసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నదని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– టీ విరామం కోసం సభను 15 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(15 నిమిషముల పాటు టీ విరామ కోసం సభను మ 12–10 నిమిషములకు వాయిదా వేయడమయినది)

(టీ విరామ సమయానంతరం తిరిగి సభ మ. 1.20 ని.లకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈరోజు కూడా ఎంమకు సభాపతిగారి ఇంటి మీద ఎన్.టి. రామారావుగారి వర్గము, సపోర్టు చేస్తున్నటువంటి అనుచరులు సభాపతి శాసనసభ సమావేశాలకు రాకుండా అడ్డుపడడం, ఎటాక్ చేయడం జరిగింది. మొన్న ఆగస్టులో జరిగినది, సెప్టెంబరులో జరిగిన పరిణామాలను [illegible] తెస్తున్నాను. ఆరోజు స్పీకర్‌గారి ఇంటి మీద బాంబులు వేయడం, ఈరోజు [illegible] యివన్నీ చూస్తుంటే, ఈరోజు ప్రజాస్వామ్యానికి గొడ్డలి [illegible] అని [illegible] తెస్తున్నాను. ఈరోజు భారత రాజ్యాంగం [illegible] శాసనసభ యొక్క గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత [illegible] ఒక్కరికి ఉన్నది. ఈ రోజు భారతదేశంలో ప్రతి పౌరునికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలున్నాయి [illegible] శాసనసభ [illegible] కార్యక్రమాలు చేసుకున్నా సరే అభ్యంతరం పెట్టవలసిన [illegible] కాని, భారత రాజ్యాంగం, ఆర్టికల్ 194 ప్రకారం యీ శాసనసభకు కొన్ని అధికారాలు, కొన్ని ఇమ్మ్యునిటీస్ వున్నాయని ఆ సంగతి మరచిపోరాదని సభాదృష్టికి తెస్తున్నాను. వారి తాలూకు పరిస్థితి చూస్తున్నాము. ఆగస్టునుంచి నేటివరకూ కూడా జరిగిన పరిణామాలు ఒకసారి పరిశీలన జరిపితే ఆ రోజు శాసనసభలో ఎన్.టి. రామారావుగారు స్వయంగా వచ్చి, నేను రాజీనామా చేశాను నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండని చెప్పి పదేపదే స్పీకరుగారిని కోరినటు వంటి సంగతి యీ శాసనసభలో రికార్డులో వున్న సంగతి మనకు తెలుసు. కొద్దిరోజుల తరువాత రాష్ట్ర గవర్నరు ఎవరు అయితే యీ భారత రాజ్యాంగాన్ని కాపాడేటటువంటి వారు; గవర్నరు వ్యవస్థను కించపరచే విధంగా నేను అపస్మారక స్థితిలో వున్నప్పుడు నాదగ్గరనుంచి లాక్కుపోయారని అన్న సంగతి మీకు తెలుసు. భారతరాజ్యాంగానికి మూల

స్థంభాలు సూత్రాలు ప్రజల తీర్పును గౌరవించడం, మెజారిటీని గౌరవించడం అని నాకు తెలిసినటువంటివి. ఈరోజు శాసనసభ ఎన్నికలు తరువాత ఎన్.టి. రామారావు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులందరు కూడా ముఖ్యమంత్రిగా ఎంపిక చేశారు వారి మీద విశ్వాసం సన్నగిల్లి పార్టీలో వున్న అనేక కారణాల దృష్ట్యా ఆయనను లీడర్‌గా దించివేసి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడును తెలుగుదేశం పార్టీ లెజిస్లేచరు లీడర్‌గా, రాష్ట్ర ముఖ్య మంత్రిగా చేయడం జరిగింది. మెజారిటీ ప్రూవ్ అయింది. మిత్రపక్షాలు, అన్నిపక్షాలు సహకరించాయి. ఆరోజు శాసనసభలో బలపరీక్ష జరిగినపుడు ఎవరు కూడా అపోజ్ చేయనటువంటి సంగతి ఈ శాసనసభ రికార్డుల్లో వున్నది. కాబట్టి, ఈరోజు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు యిచ్చి, ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేకుండా రోజూ ఒక విధంగా చేయడం, యీ స్వతంత్రప్రతిపత్తి కలిగిన వ్యవస్థను కించపరచే విధంగా రూపకల్పన చేసి యీ విధంగా అక్రమాలు కొంతమంది ప్రలోభాలతో యీ విధంగా చేయడం సహించరాని విషయం. ఇప్పటికే యీ స్వతంత్రప్రతిపత్తిగల వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతున్నది. యీ పరిస్థితుల్లో హుందాతనాన్ని, గౌరవాన్ని పెంచవలసిన అవసరం వున్నది. శాసనసభలో, రాష్ట్రం మొత్తం మీద శాసనసభ్యులను కాపాడేది శాసన సభాపతే. ఈ రోజు ఎం.ఎల్.ఏలను అరెస్టుచేసినా, ఏది అయినా సరే జరిగేది స్పీకర్‌గారు మాకు తెలియచేస్తారు. కాని, యీరోజు శాసనసభకు మూలస్థంభము అయిన దీనికి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అధ్యక్షుని మీదనే యిటువంటి ఎటాక్స్ జరగడం బాగాలేదు. ఈ శాసన సభను నడపడానికి వస్తున్న స్పీకరుగారిని అడ్డగించడానికి, దాడిచేయడానికి పురికొల్పడం అనేది ఎవరు కూడా సహించరానిది. అన్ని రాజకీయ పక్షాలు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చి దీనిమీద చర్చించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు యీ సందర్భంగా తెలియచేస్తున్నాను. మనకందరికీ తెలుసు – 1983లో అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నారు. తరువాత చెన్నారెడ్డిగారు మరియు ఎంతో మంది ముఖ్యమంత్రులుగా వున్నారు. యీరోజు ప్రజల తీర్పును శిరసావహించడం జరిగింది. ఎన్నికల్లో గెలిచి రాష్ట్ర శాసన సభకు వచ్చిన విధానాలను, సంఘటనలను చూశాము. 'నేనే ముఖ్యమంత్రిని' అంటున్నారు. రాజ్యాంగానికి యిచ్చే గౌరవం అదా అని మనవిచేస్తున్నాను. ఈరోజు నేషనల్ ఫ్రంటు అధ్యక్షునిగా వుండి, 7 సంవత్సరాలు పరిపాలించిన ముఖ్యమంత్రి యీరోజు, నిన్న ముఖ్యమంత్రిగా ప్రకటించుకుంటే వారి రాజ్యాంగం వేరే ఏద్నైనా వుందాయని మనవి చేస్తున్నాను. మనమందరం ఆలోచించాలి. ఇన్‌స్టిట్యూషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన దానికి గౌరవం యివ్వకపోతే యీ ప్రజాస్వామ్య వ్యవస్థ మంటగలిసే అవకాశం వుంటుందని మీద్వారా మనవిచేస్తున్నాను. ఈరోజు మెజారిటీ డెసిషన్ వున్నది. మీకు తెలుసు. ఈ రోజు గ్రామాల్లో సమాచారం వుంది. కోర్టు ఏదో తీర్పు ఇవ్వబోతున్నది. యీ రోజు ప్రభుత్వం చేసిన నిర్ణయాలు, ఏ కార్యక్రమాలు అయినా ఛాలెంజ్ చేస్తున్నటువంటివి కూడా కోర్టులు బలపరుస్తున్నాయి. కాని, శాసనసభ్యులు, ప్రజాస్వామ్యవాదులు గ్రామాలకు వెళ్లి మేము చేసింది వెన్నుపోటు విధానం అయితే చెప్పమనండి. ఎటువంటి అభ్యంతరం లేదు. 1984లో సంక్షోభం వచ్చింది. ఈ శాసనసభలో ఎంతోమంది శాసనసభ్యులున్నారు; మిత్రపక్షాల వారున్నారు ఆరోజు. నెల రోజులు కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట తిరిగి ఆరోజు

ఎన్.టి. రామారావును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయడానికి అహర్నిశలు కృషిచేసిన వారున్నారు. ఆ రోజు జరిగిన వెన్నుపోటు గురించి ఏమంటారు అని మనవిచేస్తున్నాను.
1.30 మ. వారికి మంచి జరిగితే ఏమీ మాట్లాడరు. వారికి నష్టం జరిగితే దౌర్జన్యానికి దిగుతారు. వారి స్వయంకృతాపరాధం వల్ల, కొన్ని శక్తులను లొంగిపోయి పదవిని కోల్పోవడం జరిగితే, వీరందరినీ వెన్నుపోటుదారులుగా చిత్రీకరించడం నిజంగా శోచనీయం. ప్రజాస్వామ్యంలో మెజారిటీ నిర్ణయానికి కట్టుబడి వుండవలసి వుంటుంది. సింగిల్ ఓట్‌తో గ్రామ పంచాయితీలకు సర్పంచ్‌లు అవుతున్నారు. అది భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి యిచ్చిన స్ఫూర్తి. కాబట్టి మెజారిటీ శాసనసభ్యుల నిర్ణయాన్ని కాదని స్వయంప్రతిపత్తి కలిగిన ఈ వ్యవస్థ మీద పెత్తనం చెలాయించలేరు. శాసనసభ్యుల మెజారిటీ ఎవరికి వుంటుందో వారే నాయకునిగా వుంటారు. వారే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వుంటారు అని మనవిచేస్తున్నాను. పెద్దలు రాజేశ్వరరావుగారు, విఠల్‌రెడ్డిగారు, వంకా సత్యనారాయణగారు మాట్లాడారు. వారు (శ్రీ ఎన్.టి. రామారావు) భ్రమలో వున్నట్టుగా చెప్పారు. ఇంతకు ముందు గౌరవ సభాపతులు యిచ్చిన రూలింగ్స్ వున్నాయి. ఇలా కాన్స్ పెట్టుకోవద్దు అని మందలించడం జరిగింది. ఇది మంచి విధానం కాదు. మనలను మనం కించపరచుకున్నట్టు అవుతుంది అని సభాపతిగారు యిచ్చిన రూలింగ్స్ కూడా వున్నాయి. అప్పుడు కూడా వారంతా శాసనసభ్యులుగా వున్నారు. ఇప్పుడు అదంతా మరచిపోయి ప్రవర్తించారు. సామాన్యపౌరుల కంటే ఎక్కువ రక్షణ మనకు ఇక్కడ వుంది. శాసనసభకు స్వతంత్రప్రతిపత్తి వుంది. ఈ నాలుగు గోడల మధ్యన ఏమి మాట్లాడినా రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. బయటకు వెడితే సామాన్య మానవుడు, ముఖ్యమంత్రి అందరూ సమానులే. అటువంటి శాసనసభను గౌరవించి, ప్రజలు సభ్యులుగా ఎన్నుకొని మనలను ఇక్కడకు పంపారు. ఇది ప్రజలు ఆదరించి, అభిమానించిన వ్యవస్థ. ఈ గౌరవాన్ని మనం నిలబెట్టుకోవాలి. ఏవయినా యిస్యూస్ వుంటే వాటి విషయంలో పోరాటం చేయాలి. ముందుకుపోవాలి. ఈనాడు అనేక సమస్యలు మన రాష్ట్రంలో వున్నాయి. ఈనాడు ఎంతో ఉన్నతమైన, విలువైన కాలాన్ని, డబ్బును ఖర్చుపెట్టి, ఈ రాష్ట్రానికి మేలు చేస్తారని, అన్ని రాజకీయ పక్షాలు శాసనసభ సమావేశాలు పెట్టుకొని, ప్రజలకు ఎంతో మేలు చేయాలనే తపనతో వున్నాయి. అటువంటిది, ప్రతి రోజూ ప్రొసీడింగ్స్‌ను అడ్డుకొని, విలువైన కాలాన్ని పూర్తిగా భగ్నం చేసి ఒక్క సమస్య మీద కూడా డిస్కషన్స్ జరగకుండా కార్యక్రమాలు వారు చేస్తున్నారు. ఆరోజు 'శాసనసభ మీద దాడి చేయండి' అని వారు (శ్రీ ఎన్.టి. రామారావు) అన్నారు. 'శాసన సభను చుట్టుముట్టండి' అన్నారు. ప్రజాస్వామ్యానికి సూత్రాలు యివా? ఈ ప్రపంచ చరిత్రలో ఏ ప్రజాస్వామ్య దేశంలో అయినా, ప్రజాస్వామ్యం మీద గౌరవం వున్నవారు ఎవరయినా సరే, అత్యున్నతమైన శాసనసభను చుట్టుముట్టండి అని అంటారా? ఏ నాయకుడైనా ఆ విధంగా ప్రవర్తిస్తాడా? ఈ విషయాలను తమద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆరోజు స్టేట్‌మెంట్స్ యిచ్చారు. 'ఈనాడు' 'జ్యోతి' డైలీ పేపర్‌లో వచ్చింది. నిరసనగా ఎన్.టి. రామారావు జనసమీకరణ' అని వచ్చింది. స్పీకర్‌గారికి నిరసన తెలియజేయాలని, విధి నిర్వహణ చేయకుండా జన సమీకరణ చేసి, కార్యక్రమాలు చేయాలని పార్టీ నాయకుడు క్యాటగారికల్‌గా స్టేట్‌మెంట్ యిచ్చారు. ఈనాడు పేపర్‌లో వచ్చిన

స్టేట్‌మెంట్, స్పీకర్‌గారి ఇంటివద్ద జరిగిన పరిణామాలు చూసినట్లయితే వారి యింటెన్షన్ ఏమిటనేది స్పష్టంగా కనబడుతోంది. ఈరోజు ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టారు. నోటీసు యిచ్చి నప్పటికీ మాకు అవకాశం యివ్వలేదు అని చెప్పారు. స్పీకర్‌గారికి ఏ రాజకీయ పక్షమైనా ఒకటే. మనం యిచ్చిన నోటీసులు ప్రతి రోజూ చదువుతున్నారు. ప్రతి రోజూ వివిధ విషయాల మీద ఎంతోమంది సభ్యులు ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ యిస్తూ వుంటారు. వారు యిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ నోటీస్ ప్రకటించలేదనడం సత్యదూరమైన విషయం. కాలాన్ని వృథా చేస్తూ, రూల్స్ ప్రకారం కాకుండా, శాసనసభకు వస్తున్నాము కాబట్టి మాట్లాడి తీరతామని వారంటే అందుకు రూల్స్ ఒప్పుకుంటాయా? ఈ శాసనసభను నడపడానికి, ఈ శాసనసభలో మనం కార్యక్రమాలు చేయడానికి రాజ్యాంగం ప్రకారం మనం పాస్‌చేసిన రూల్స్ వున్నాయి అనే సంగతి ఈ శాసనసభలో వున్నవారికి, ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసిన వారికి తెలియకపోవడం దురదృష్టకరం. చట్టాలను గురించి తెలుసుకోక పోవడం వారి తాలూకు దురదృష్టమని చెప్పవలసిన అవసరం వున్నది. ఈ పరిస్థితుల దృష్ట్యా రాజ్యాంగంలోని అత్యున్నతమైన గవర్నర్ వ్యవస్థ, జ్యుడీషియరీ, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన పార్లమెంట్, శాసనసభ, ఈ వ్యవస్థల తాలూకు గౌరవం మనం కాపాడు కోవాలి. అప్పుడే ఈ వ్యవస్థల గౌరవం యినుమడిస్తుంది. ప్రస్తుతం జరిగిన సంఘటనను తీవ్రంగా పరిగణించవలసి వున్నది. ఆ విషయంలో ఎటువంటి సంకోచాలు పెట్టుకోవలసిన అవసరం లేదు. స్పీకర్‌గారి మీదనే యిటువంటి సంఘటనలు జరిగినప్పుడు, భవిష్యత్తులో ముఖ్యమంత్రి మీద, మంత్రుల మీద జడ్జిల మీద కూడా యిటువంటి కార్యక్రమాలు జరిగే అవకాశం వున్నది. అందువలన మనం రాజ్యాంగాన్ని గౌరవించాలి. రాజ్యాంగం ప్రతి పాదించిన స్వతంత్రప్రతిపత్తి కలిగిన యిన్‌స్టిట్యూషన్స్‌ను మనం గౌరవించినప్పుడే ప్రజా స్వామ్యం మూడు పూవులు, ఆరు కాయలుగా వర్ధిల్లగలుగుతుంది. ఇంత జనాభా కలిగిన భారత దేశంలో స్వతంత్ర్యం వచ్చిన తరువాత, ప్రజాస్వామ్యం ఈ విధంగా మనగలుగు తున్నది అంటే, ఆయా ఇన్‌స్టిట్యూషన్స్ మీద వున్న గౌరవమే కారణమని మనవిచేస్తున్నాను. ఈ సంఘటన విషయంలో తీవ్రమైన చర్యతీసుకొని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా, ఏ వ్యవస్థ పట్ల కూడా యిటువంటి చర్యలు పునరావృతం కాకుండా ముఖ్య మంత్రిగారు చూడాలని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో మనమందరం ఏకాభిప్రాయంతో వుండాలనే ఈ సభద్వారా మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన సభాధ్యక్షునికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎ. అన్నపూర్ణాదేవి (ఆర్మూరు) :- అధ్యక్షా, ఈరోజు నాకు మాట్లాడడానికి అవకాశం యిచ్చిన తమకు మొట్టమొదటగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. స్పీకర్‌గారి పైన, ఆయన ఇంటిపైన ఈనాడు జరిగిన దుర్ఘటన సందర్భంగా మహిళా సభ్యులందరం ముక్తకంఠంతో ఖండిస్తున్నాము. ఈనాడు ప్రజాస్వామ్యబద్ధంగా శాసనసభ్యులందరం కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని ఎన్నుకున్నందుకు రాష్ట్రం మొత్తం మీద ఆనందం వ్యక్తం అయింది. ఈనాడు శాసనసభలో వారు చేసిన గొడవంతా చూస్తూ వుంటే వారు శాసనసభకు ఏమాత్రం విలువ యిస్తున్నారనేది అర్థం

అవుతోంది. వారికి ఈ సందర్భంగా ఒక విషయం తెలియచేస్తున్నాను. వారికి ఏమైనా ప్రజాస్వామ్య విలువలపైన నమ్మకం వుంటే వారు ప్రజోపయోగకరమైన పనులు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిని అభినందిస్తూ, రాష్ట్ర ప్రజల తిరస్కారానికి దూరంగా వుండాలని తమద్వారా తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపూర్):- అధ్యక్షా, ఈనాడు స్పీకర్‌గారి ఇంటిపైన దాడి జరగడం శోచనీయం. అది అందరూ ఖండించవలసిన విషయం. విజ్ఞులైన పెద్ద లందరూ అదే విషయం చెప్పారు. గౌరవ సభాపతి స్థానాన్ని గౌరవించవలసిన బాధ్యత శాసనసభ్యులందరిపై వుంది. భారతదేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్‌పై ఇటు వంటి చర్య జరిగినందుకు అందరం ఖండిస్తున్నాము. గౌరవ సభాపతి పైననే ఇటువంటి దౌర్జన్యకర సంఘటనలు జరిగినప్పుడు యిక సామాన్య ప్రజల విషయం ఏమిటి? మనందరి గౌరవం సంగతి ఏమిటి? ఈనాడు స్వయంప్రతిపత్తి గల స్పీకర్ స్థానాన్ని మనం ఎంత వరకు గౌరవిస్తున్నాము? ఎంతవరకు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నాము? ఇక్కడ మనం ఏమిచేస్తున్నామనేది ప్రజలు వేచి చూస్తున్నారు. ఇటువంటి సంఘటనలు జరుగ కుండా చూడాలి. ఈ శాసనసభ హుందాతనాన్ని కాపాడడం కోసం మనం బాధ్యతవహించడమే కాకుండా, సభా సాంప్రదాయాలను పూర్తిగా బ్రతికించుకుంటూ మన శాసనసభకు గౌరవ ప్రతిపత్తులను తీసుకురావడానికి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. సభా సంప్రదాయాలను గౌరవిస్తూ భారతదేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పేరు తేవలసిన అవసరం వుంది. ఈ దాడిని అందరమూ ఖండిస్తున్నాము. ఇది మంచిదికాదు ఇప్పటికైనా శాసనసభ్యులందరూ బాధ్యత కలిగి, హుందాగా ప్రవర్తించి, శాసనసభకు హుందాతనంతోబాటు గౌరవం తీసుకు రావాలని తమద్వారా తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

1.40 మ. శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, ఈరోజు ఉన్నత స్థానంలో ఉన్న స్పీకర్‌గారి మీద, వారి ఇంటిమీద జరిగిన దాడిని నాముందు మాట్లాడిన సభ్యులతోపాటు నేను కూడా తీవ్రంగా ఖండిస్తున్నాను.

నిన్నటినుండి చూస్తున్నాం. కొంతమంది ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకొన్న ఈ శాసనసభను నడవనీయకుండా చేస్తూ ఉంటే, మేమంతా నిస్సహాయులమై, ప్రేక్షకులుగా ఉండిపోయామే తప్ప, వారి చర్యలను అడ్డుకోలేకపోయాం. దానికి మేమంతా విచారిస్తున్నాం. ఇటువంటివి పునరావృతం కాకుండా, దాడిచేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, అప్రజాస్వామ్య పద్ధతులను ఖండించాలని కోరుతున్నాను.

స్పీకర్‌గారిని ప్రత్యేకంగా ఒక టార్గెట్‌గా పెట్టుకొని, ఎన్.టి.ఆర్.ని ఈ స్పీకరే దించి వేశారనే నెపంతో ఆయన మీద దాడి చేయడం మొదలుపెట్టారు. ఆనాడు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో మేమందరం ఆయన (గౌ. సభాపతి) దగ్గరకు వెళ్ళి రిక్వెస్ట్ చేసిన మీదటే, చంద్రబాబునాయుడుగారి నాయకత్వాన్ని ఆయన అంగీకరించారు.

ఈ విషయంలో ఆయన తప్పేమి లేదు. అని ఈ సభాముఖంగా తెలియచేసుకొంటున్నాను. అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన అధ్యక్షపీఠం మీద రోజు రోజుకి దాడులు జరుగుతూ ఉంటే, చూస్తూ ఉండటానికి వీల్లేదు. ఇదంతా చూస్తూ ఉంటే, బలహీనవర్గాలకు చెందిన స్పీకర్‌నే టార్గెట్‌గా పెట్టుకొన్నట్లు కనపడుతున్నది. అంటే వారికి (ఎన్.టి.ఆర్. వర్గం) బలహీన, దళితులపట్ల గౌరవం లేదని అనిపిస్తున్నది. కాబట్టి, ఈ విషయాలపై ఛీఫ్ మినిస్టర్‌గారు, హోమ్ మినిస్టర్‌గారు వెంటనే స్పందించి, తక్షణమే కఠినచర్యలు తీసుకొని, దోషులను కఠినంగా శిక్షించి, రాబోయే కాలంలో ప్రజాస్వామ్య సంస్థల మీద విశ్వాసం కలిగి ఉండేలా ఎఫెక్టివ్‌గా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, స్పీకర్ ఇంటిపైన దాడి ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ. లెజిస్లేచర్ హిస్టరీలోనే ఇటువంటి పద్ధతి ఎప్పుడూ జరగలేదు. నిరాశ, నిస్పృహలకు లోనైన వ్యక్తులు చేసిన చర్యే కాని వేరే కాదు. దీనిని ప్రతి ఒక్కరూ నిరశించాలి. భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారి మీద ఎంత అయినా ఉంది. ఆ విషయంలో ప్రజలకు విశ్వాసం కల్పించాలి. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా ఎన్నికైన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతి రూపమైన స్పీకర్‌పైన ఈ పద్ధతిలో దాడి చేయడం అమానుషం. మీకు కొన్ని ఇన్సిడెంట్స్ చెప్పదలచుకొన్నాను.

1983లో మేమంతా ఇదే సభలో ఎన్.టి.ఆర్. నాయకత్వంలో ఉన్నప్పుడు, 1984లో అప్పట్లో ప్రజాస్వామ్యానికి కొంత విఘాతం కలిగినపుడు, మేమంతా ఎన్.టి.ఆర్.తోనే ఉండి, ఢిల్లీ, మైసూరు మొదలైన ప్రాంతాల్లో ఉండి, తిరిగి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. అప్పుడు మాతో మిత్రపక్షాల వారు పోషించిన పాత్ర మరువరానిది. అదే పద్ధతిలో మేము ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి, చంద్రబాబునాయుడిని ముఖ్య మంత్రిగా ఎన్నుకొంటే, గతాన్ని విస్మరించి, కొంతమంది మానిటరింగ్ చేసే వ్యక్తిలో కీలు బొమ్మ అయి, ఎం.ఎల్.ఏలను విశ్వసించక, మా కష్టనష్టాలు చెప్పడానికి వెళ్లినా వినక పోతే, ఆనాడు 140 మంది శాసనసభ్యులం ఒక చోట కూర్చొని, అప్పుడు ఉన్న లీడర్‌ను మార్చి, నారా చంద్రబాబునాయుడుగారిని మేము శాసనసభ లీడర్‌గా ఎన్నుకోవడం జరిగింది అయితే దానిని మాటిమాటికి వెన్నుపోటు అని చెప్పడం భావ్యం కాదు. నిరశన తెలపడానికి అనేక ప్రజాస్వామ్య పద్ధతులున్నాయి. అసెంబ్లీ హుందాతనాన్ని పోగొట్టే విధంగా, చొక్కాల మీద వ్రాతలు వ్రాసుకొని వచ్చి, ప్రదర్శించడం, అసెంబ్లీకే మాయని మచ్చ. అసెంబ్లీ డీసెన్సీకి, డెకోరమ్‌కు భంగం కలిగినట్లే. ప్రజల్లో ప్రజాస్వామ్యం మీద నమ్మకం సన్నగిల్లకుండా చూడవలసిన బాధ్యత అందరి మీద ఉందని మీద్వారా మనవిచేస్తున్నాను.

దాడులు వేయడం కొత్తేమి కాదు. ఇటీవలనే బాపట్ల పార్లమెంట్ సభ్యుడి ఇంటి మీద కూడ దుండగులు దాడి చేయడం జరిగింది. అయితే వారి మీద పెట్టిన కేసులను విత్‌డ్రా

చేయమని ఎన్.టి.ఆర్. చెప్పారు. ఆయనకు చెందిన విషయాల్లో వ్యతిరేకంగా ఎవరైనా చెబితే, బలవంతంగా కంట్రోల్ చేసే సాంప్రదాయం కొత్తది కాదు. మధ్యయుగంలో రాచరిక వ్యవస్థలో కూడ ఇటువంటి సంప్రదాయం ఉండేది. కాని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఆయనకు ఎవరు ఇటువంటి సలహాలిస్తున్నారో తెలియదు కాని, ప్రజల్లో ఆయన పట్ల ఉన్న కొద్దిపాటి సానుభూతి కూడ పోయింది ఈ సంఘటనతో. నెల రోజుల క్రితమే ఆయన మాట్లాడుతూ, "తమ్ముళ్లారా, నాలో మార్పు వచ్చింది, మీరంతా తిరిగి రండి" అని చెప్పడం జరిగింది. కాని ఇప్పుడు ఈ సంఘటన చూస్తూ ఉంటే, ఎలా ఉందంటే, "నాకు పిచ్చి కుదిరింది, తలకు రోకలి చుట్టండి" అన్నట్లు ఉంది. ఎక్కడ మార్పు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఇది చాల అనాగరికమైన పద్ధతి. ఈ చర్యలను ప్రతి ఒక్కరు నిరశిస్తున్నారు. స్పీకర్ స్థానం యొక్క గౌరవాన్ని కాపాడే విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కాగితం వెంకట్రావ్ (మల్లేశ్వరం):- అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్ర శాసన సభ స్పీకర్ మీద దాడి జరిగిందంటే, అంతకంటె అమానుష చర్య మరొకటి లేదు. ఇది రాష్ట్ర చరిత్రలోనే మాయని మచ్చగా మిగిలిపోతుంది. చంద్రబాబునాయుడి నాయకత్వాన్ని, ఆయన తీసుకొంటున్న పటిష్టమైన చర్యలు చూచి ఓర్వలేక, కొంతమంది ఈర్ష్యతో, ఈ విధమైన జుగుప్సకర విధానాలను అవలంభిస్తున్నారు. ప్రజల సమస్యలను చర్చించి, శాసనాలు రూపొందించవలసిన ఈ శాసనసభ సమయాన్ని ఈ దాడి గురించి చర్చించుకోవడానికి వెచ్చించడం చాలా దురదృష్టకరం. ప్రజలు మనల్ని ఎంతో జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉంటే, ఇటువంటి విధానాలకు పాల్పడటం విచారకరం. ఇటువంటి దాడులు భవిష్యత్‌లో ఉత్పన్నం కాకుండా చూడాలి. ఇంతకుముందు చాలా మంది పెద్దలు, మేధావులు చెప్పారు. వారి చెప్పిన విషయాలన్నీ పరిగణనలోకి తీసుకొని, ఈ శాసనసభలో తీసుకొనే నిర్ణయం శిరోధార్యంగా అన్ని పార్టీల వారు ఆచరించాలని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

1.50 శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్):- ఈరోజు ఉదయం గౌరవనీయ మ. స్పీకరుగారిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. అలాగే యిది అప్రజాస్వామిక చర్యలకు పరాకాష్ఠగా భావించాల్సిన అవసరం వున్నది. ఇంతకుముందు కూడా స్పీకరుగారి యింటి మీద బాంబు వేయడం జరిగింది. శాసనసభ్యులు పోడియం వద్దకు పలుసార్లు వెళ్లడం జరిగింది. వీటిని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం వున్నది. నల్ల దుస్తులతో, నినాదాలతో అత్యున్నతమైన శాసనసభకు వచ్చి, శాసనసభను అందుకు వేదికగా ఉపయోగించుకునే చౌకబారు ఆలోచనరావడం దురదృష్టకరమైన విషయం. ఇదే సందర్భంలో వామపక్షాలుగా వున్న వారు ఎన్.టి.ఆర్. బొమ్మ పెట్టుకుని గెలిచారని వారు చెప్పారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. వారింటికి మా యిల్లు ఎంతదూరమో మాయింటికి వారిల్లు కూడా అంతేదూరం. ఒక విషయం చెప్పాల్సిన అవసరం వుంది. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలలో వామపక్షాలు ఎవరి బొమ్మ పెట్టుకుని గెలిచాయో తెలుసుకోవాలి. దురదృష్టకరమైన యిటువంటి దాడులు భవిష్యత్తులో జరగకుండా ఖచ్చితమైన నిర్ణయాలు

తీసుకోవాలని మనవిచేస్తున్నాను· గౌరవనీయులైన స్పీకర్‌గారి యింటికి సమీపంలోనే మేమూ నివసిస్తున్నాం· శాసనసభకు వచ్చే సమయంలో ఆ ప్రాంతం అంతా భీతావహంగా మారిపోయి, పిల్లాజెల్లా అందరూ ఆందోళన చెందుతూ వుండగా, ట్రాఫిక్‌ని కూడా మళ్లించే పరిస్థితి వచ్చింది· ఇది ఎంతో అవమానకరమైన విషయం· దీనిని అందరూ ఖండించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ప్రజాస్వామ్యవ్యవస్థలో చట్ట సభలకు చాలా ప్రాముఖ్యత వుంది· మన రాజ్యాంగం కల్పించిన ఈ చట్టసభల గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన దేశ పౌరులందరిమీద వున్నది· ఈరోజు శాసనసభ స్పీకరుగారి యింటిమీద దాడిచేసి, వారి విధికి ఆటంకం కలిగించి నేర స్వభావాన్ని ప్రదర్శించిన తీరును శాసనసభ్యులందరూ ఏకకంఠంతో ఖండించాల్సిన అవసరం వుంది· ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది· శాసనసభను నడవనీయ కుండా చేయడానికి ప్రజలను పెద్దఎత్తున సమీకరించడానికి ఎన్·టి· రామారావుగారు ప్రయత్నం చేశారు· గతంలో స్పీకర్ యింటిపైన బాంబులు వేయడం జరిగింది· వీటి గురించే ఈనాడు ఈ చర్చను పెట్టుకున్నాం· దీని ప్రాముఖ్యతను గుర్తించి, చట్టసభలు సజావుగా సాగడానికి, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి తగు చర్యలు ప్రభుత్వం చేపట్టాలని డిమాండు చేస్తున్నాను· దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్నదని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· అదే విధంగా నగరంలో కొన్నిచోట్ల అరాచక సంఘటనలు జరిగినట్లు మా దృష్టికి వచ్చింది· ఎన్·టి· రామారావుగారి పిలుపును అందుకుని నగరానికి కొంతమంది దుండగులు వచ్చి, ఆస్తులను విధ్వంసం చేసి, యిటు శాసనసభలో సభను నడవకుండా చేసి, కాలహరణం కూడా చేశారు· శాసనసభలోనికి సర్కస్ వేషాలతో వచ్చి, సభను అగౌరవపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ కె· నూకరాజు (పాయికరావుపేట):- అధ్యక్షా, ఈరోజు స్పీకర్‌గారి యింటి మీద దాడి జరిగినదానిని బట్టి చూస్తే ప్రజాస్వామిక విలువలను కాపాడవలసిన మన మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్·టి· రామారావుగారి తీరు మారిందేమోననిపిస్తోంది· ఇటువంటి కార్యక్రమాలను నడిపించి ప్రజాస్వామ్య విలువల్ని పక్కన పెట్టినందుకు మాకే ఒక విధంగా చిన్నతనంగా అనిపిస్తోంది· దీనివెనక రిమోట్ కంట్రోలర్సులాగా మాజీ మంత్రుల సలహాలు పనిచేస్తున్నాయని ఈ కార్యక్రమాలు చూస్తే అనిపిస్తోంది· ఒకప్పుడు ఆయన మా నాయకుడని తలచుకుంటేనే బాధగా ఉంది· వారు చెప్పారే మధ్య· చంద్రబాబునాయుడుగారిని శిశుపాలుడితో పోల్చి, ఆయన చేసిన తప్పుల్ని లెక్కబెడుతున్నానని· ఇది ఆయనకే వర్తిస్తుంది· ఆయన యిటువంటివి ఎన్ని తప్పులు చేస్తున్నారో ప్రజలు లెక్క బెట్టి రాబోయే ఎన్నికలలో చెబుతారు· శాసనసభను నడవనీయకుండా చేయడం వంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమాల వెనుక నాయకుల సలహాలున్నాయని అందరికీ తెలుసు· రాబోయే ఎన్నికలలో కొంత కాకపోతే కొంతయినా గౌరవం పొందాలంటే యిటువంటి పనులకు

పూనుకోకుండా రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన శాసనసభకు అటంకం కలిగించకుండా ప్రవర్తించడం మంచిది. స్పీకరుగారు ఉన్నతమైన వ్యక్తిత్వం గలిగిన వ్యక్తి, బి.సి.లకు చెందిన వ్యక్తి. ఇటువంటి దౌర్జన్యాలను ఎవరూ హర్షించరు. నేషనల్ ఫ్రంటు లీడరుగా, ఈ రాష్ట్రాన్ని ఎన్నో సంవత్సరాలుగా పరిపాలించిన వ్యక్తిగా, ఆదర్శ విధానాలు పాటించిన వ్యక్తిగా ఎన్.టి. రామారావుగారు ప్రోత్సహించవలసిన విధానం యిది కాదు. అందుకు మాకు సిగ్గుగా ఉంది. ఇటువంటి దురదృష్టకరమైన చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, వారిపై తగు చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఈనాడు ఆంధ్రరాష్ట్ర శాసనసభ చరిత్రలో యిది దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నాను. ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం వుందని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఒక పక్క యిస్తూ, మరొక ప్రక్క ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని చెబుతూ, 'బిట్రేయల్ ఆఫ్ డెమాక్రసీ' అని చెప్పుకుంటూ, వెన్నుపోటు అంటూ స్లోగన్సు ధరించి శాసనసభలో చట్టవిరుద్ధంగా ప్రదర్శిస్తూ, ఏ నాయకులైతే గంభీరమైన ఉపన్యాసాలు, పత్రికాప్రకటనలు యిస్తున్నారో ఆ నాయకులే మరొక ప్రక్క ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతూవుంటే యింతకంటే దురదృష్టకరమైన పరిణామం ఈనాడు మరొకటి లేదు. నిన్నటిరోజున కార్యకర్తలకు, అభిమానులకు పిలుపు యిచ్చి, స్పీకరుపైన దాడి చేయాలని చెప్పడం నిజానికి మూర్ఖులు కూడా చేసే నిర్ణయం కాదు. 7 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసి, జాతీయ స్థాయిలో నేషనల్ ఫ్రంటు నాయకుడిగా ఉన్నత శిఖరాలు అలంకరించిన వ్యక్తి ఈనాడు స్పీకరు వ్యవస్థ పట్ల ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటే యింతకన్న దురదృష్టకరమైనది మరొకటి లేదని మనవిచేస్తున్నాను. నేను ప్రతిపక్ష ఉపనాయకుడిగా, ఉన్నప్పుడు, వారు ప్రతిపక్షనాయకుడుగా వున్నప్పుడు మీ స్థానంలో రామచంద్రారెడ్డిగారు స్పీకరుగా వున్నప్పుడు ముఖ్యమంత్రిగా వున్న చెన్నారెడ్డిగారు ఒకటి రెండు సార్లు ఏదో మాట్లాడారని తరువాత శ్రీపాదరావుగారు స్పీకరుగా వున్నప్పుడు ముఖ్యమంత్రిగా వున్న విజయభాస్కర రెడ్డిగారు వారిని వ్యతిరేకించారని సభా ఉల్లంఘన నోటీసులు యిచ్చి యాక్షన్లు కోరిన సందర్భాలున్నాయి ఇతరుల విషయంలో ఒక న్యాయం, తన విషయంలో మరో న్యాయం స్పీకరుపైన దాడి చేయాలని ఆయన పిలుపు నివ్వడం కన్నా దురదృష్టకరమైన చర్య మరొకటి లేదు. నేను నా సహచర శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది సామాన్యమైన విషయం కాదు. స్పీకరు వ్యవస్థను వక్రీకరించి, కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా శాసనసభ అంటే లెక్కలేని విధంగా, ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేని విధంగా ఈ యొక్క నిర్ణయాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం వుంది ఎందుకంటే ఈనాడు
2.00 చీఫ్‌జస్టిస్ వ్యవస్థగానీ, గవర్నర్ వ్యవస్థ గానీ, సభాధ్యక్షుల వ్యవస్థగానీ – ఇవి
మ. మనం గౌరవించవలసిన ప్రత్యేక వ్యవస్థలు. వాటికొక ప్రత్యేకస్థానం ఉంది. ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాబడ్డ మనం ధర్నా చేయవచ్చు. నిరసన ప్రదర్శనలు చేయ వచ్చు. కానీ ఈ ప్రత్యేక గౌరవస్థానాలపై జరుగుతున్న ఇటువంటి దాడులను చూస్తే,

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది గొడ్డలిపెట్టుగా అనుకోవచ్చు. తమద్వారా నా సహచర శాసన సభ్యులందరికీ నేను తెలియచేసేది ఏమిటంటే, ఈ ఇష్యూ తీసుకొని మందలించడం, తీర్మానం చేయడం, నిరసన తెలియచేయడం వంటివాటితో వదిలివేస్తే – స్పీకర్ వ్యవస్థ మీద, చీఫ్ జస్టిస్ వ్యవస్థ మీద ఇదేవిధంగా ధర్నా చేయండి, ఎటాక్ చేయమని పిలుపు ఇచ్చే అవకాశం ఉంది. దీనిని తీవ్రంగా ఖండించి కఠినమైన చర్య తీసుకోవాలి. ఈనాడు ప్రజాస్వామ్య పద్ధతిలో తెలుగుదేశం శాసనసభ్యులందరూ కూడా నాయకుడి పట్ల విశ్వాసం కోల్పోయి అవిశ్వాస తీర్మానం పెట్టి మరొక నాయకుడిని ఎన్నుకొని, గవర్నర్‌కు మెజారిటీ నిరూపించమని శాసనసభను సమన్ చేయడం జరిగింది. వారు మెజారిటీ కోల్పోయి గవర్నరుగారికి రాజీనామా పత్రం తనకై తాను ఇచ్చి, అంతటితో వూరుకోక విశ్వాసం నిరూపించుకోడానికి చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం శాసనసభను సమావేశపరిస్తే, అందులో పాల్గొని వారు చేసిన ప్రయత్నం ఆనాడు శాసనసభ్యులు అందరూ చూశారు. స్పీకర్‌గారు చెప్పారు. "మీకు అవకాశం ఇచ్చాను, మీ అభిప్రాయం తెలియచేయవచ్చు" అని చెప్పారు. "మీకు మైక్ వచ్చింది రామారావుగారూ, మాట్లాడండి" అని "మీకు మైక్ ఇచ్చాము మాట్లాడండి, ఎందుకు రాజీనామా చేశారో చెప్పు"లని పదే పదే అన్నారు. కానీ వచ్చిన మైక్‌ను వినియోగించుకొని వారి అభిప్రాయం ఏమాత్రం వ్యక్త పరిచారు? చెప్పడానికి ఏమీలేక చెప్పలేకపోయారు ఇది కాకుండా వారు రాజీనామా చేసిన తరువాత శాసనసభలో ఆరోజు మెజారిటీ రుజువు చేసుకొన్న ప్రభుత్వం అధికారంలో ఉంటే, "నేను ముఖ్యమంత్రిని, నా ప్రత్యేక స్థానంలో మరొకవ్యక్తి కూర్చొని వున్నారు. నేను ఏ విధంగా శాసనసభకు వెళ్ళాలని ప్రకటన చేస్తున్నారు. అటువంటి వ్యక్తికి ఈనాడు ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసం ఉంది అంటే అనుమానం వస్తున్నది. నా మిత్రుడు అప్పల సూర్యనారాయణ చాలా చక్కగా మాట్లాడారు. ప్రజాస్వామ్యం అంటే అవగాహన ఉందా అని వారు ప్రశ్నించారు. నిజానికి అనుమానించాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యం అంటే అవగాహన ఉందా? విశ్వాసం ఉందా? ఆ ప్రకటనలు మనం చూస్తున్నాము. "ధర్నా" అంటారు, "శాసనసభను బహిష్కరించాను" అంటారు, "తమ్ముళ్ళూ నా దగ్గరకు రండి" అంటారు. సిద్ధాంతాలతో పని లేదు. నిర్ణయం, నిర్వహణ, నియమాలతో పనిలేదు. తిరిగి శాసనసభకు తెచ్చి నాయకుడిని చేస్తే బహిష్కరణలు ఉండవు, సిద్ధాంతాలు ఉండవు.

ఆయన అసెంబ్లీని డిజాల్వ్ చేశానని ఒక రిజల్యూషన్ గవర్నర్‌కు పంపారు. ఆ రిజల్యూషన్ కూడా మెజారిటీ ఉండి పంపారా? క్యాబినెట్‌కు నోటీసు ఇచ్చి పంపారా? రాత్రి 9.30 లకు క్యాబినెట్ సభ్యులకు, క్యాబినెట్ సమావేశం నిరవధికంగా వాయిదా పడిందని చెప్పి పొద్దున్న 6.00 గంటలకు సమావేశం పేరుతో కొంతమందిని పిలిచి చేశారు. అందులో ఆయనను బలపరిచిన వాళ్ళు లేరు. కొంతమందిని పిలిపించుకొని రిజల్యూషన్ పాస్ చేశారు. ఒక నియంతగా నిర్ణయం తీసుకున్నారు. చేసిన తరువాత ఆ మాటమీదే నిలబడాలి. ఇందాక కోదండరెడ్డిగారు చెప్పినట్లు....

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– కోర్టు ముందు ఉన్న విషయాన్ని ఈవిధంగా మాట్లాడితే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:– నేను ఔట్‌సైడ్ పర్వ్యూ పోయేవాడిని కాదు. మీరు టచ్ చేయని ఇష్యూలు టచ్ చేస్తున్నాను. అధికారంలో లేని వ్యక్తి, మెజారిటీ లేనివ్యక్తి ఏ విధంగా శాసనసభను డిజాల్వ్ చేయమని కోరారో నాకు తెలియదు. వారికి గానీ, వారిని బలపరిచే శాసనసభ్యులకు గానీ ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం ఉందా అని అడుగుతున్నాను. స్పీకర్‌గారి మీద ఆరోపణలు చేస్తున్నారు. స్పీకర్‌గారు స్పష్టంగా చెప్పారు. మీరు నోటీసు ఇవ్వండి, ఎలా చేస్తానని చెప్పారు. నోటీసు ఇచ్చింది అందలేదని చెప్పారు. మరొక నోటీసు ఇవ్వవచ్చు. ఆ అవకాశం వినియోగించుకోవచ్చు. దౌర్జన్యంగా శాసనసభ స్పీకర్‌మీద దాడి చేయడం తప్పు. మైక్‌లు విరగ్గొట్టడం, భీభత్సం సృష్టించడం తప్పు, స్పీకర్ సభలో రూలింగ్ ఇచ్చారు. ఇచ్చినా కూడా దానిని ఉల్లంఘించి శాసనసభలో ప్రవేశించారు. అధికారం కోల్పోయామనే బాధతో, షాక్‌తో, శాసనసభ్యులను హైజాక్ చేయాలనే ఉద్దేశ్యంతో వచ్చారు తప్ప, ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసంతో వ్యవహరించ లేదు. శాసనసభాధ్యక్షుల మీద దాడి ఎంతో ప్లాన్డ్‌గా, పద్ధతి ప్రకారం, ఏదో ఒకసారి అంటే పొరబాటు అనుకోవచ్చు, ఒకరోజు కాదు, ఒక పర్యాయం, రెండు పర్యాయాలు కాదు, పదే పదే కార్యకర్తలను పిలిపించి శాసనసభ్యులను కొట్టించమని చెప్పడం, స్పీకర్ ఇంటిమీద దాడిచేయమని చెప్పడం, హౌస్‌కు వచ్చిన శాసనసభ్యులు స్పీకర్‌పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా ప్రీప్లాన్డ్‌గా వచ్చి, శాసనసభ్యులను ఇబ్బంది పెట్టాలని, స్పీకర్‌ను ఇన్‌జూర్ చేయాలని, స్పీకర్‌మీద వ్యక్తిగతమయిన దాడిచేయాలనే విధానంతో ఆలోచిస్తున్నారు కాబట్టి దీనిని తీవ్రంగా పరిగణించి ఆ సభ్యులను కఠినంగా మందలించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇది మరొకసారి రిపీట్ కాకుండా చూడాలి. కేవలం వార్నింగ్ ఇచ్చి వదిలిపెడతాము అంటే ఈరోజు సభాధ్యక్షులమీద దాడి జరిగింది, రేపు చీఫ్ జస్టిస్ మీద జరిగే అవకాశం ఉంది, గవర్నరు మీద జరిగే అవకాశం ఉంది. ఇది ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదు. చరిత్రలో ఇది ఒక మచ్చగా మిగిలిపోతుంది కాబట్టి ఎవరయితే దాడిచేశారో వారిమీద తీవ్రమయిన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రకటన ఇచ్చిన వ్యక్తి శాసనసభ్యులు కాబట్టి అవసరం అయితే తీవ్రమయిన నిర్ణయం తీసుకోడానికి కూడా వెనుకాడవద్దని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాలామంది శాసనసభ్యులు స్పీకర్‌గారిని అగౌరవపరిచే విధంగా దాడిచేయడాన్ని ఖండించారు. కాబట్టి ఈరోజు డెమొక్రసీకి 'బ్లాక్ డే' అని తెలియచేస్తున్నాను. ఎందుకంటే వ్యక్తులు వస్తాము పోతాము గానీ ప్రజాస్వామ్యంలో కొన్ని కానిస్టిట్యూషనల్ ఎన్‌టైటిల్స్‌ను గౌరవించవలసిన బాధ్యత ప్రజాస్వామ్య విధానం మీద ఉందని తెలియచేస్తున్నాను. అది మనం కాపాడితేనే ప్రజాస్వామ్యం మనలను కాపాడుతుంది. మరి ఈ విధంగా చేయడం మనలను మనం నాశనం చేసుకోవడమే అవుతుంది. ఈరోజు జరిగిన సంఘటన, ఇటీవల జరిగిన సంఘటనలు ఆలోచిస్తే, కొంతవరకు

ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేకుండా పదేపదే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా మాట్లాడుతున్నారు. స్పీకర్‌గారిని డ్యూటీకి రానివ్వకుండా, వారిని ఇంటివద్ద నిర్బంధించాలనే ఉద్దేశ్యంతో, ప్రిమెడిటేడ్‌గా ఒక పద్ధతి ప్రకారం వారు చేస్తున్నారని తెలియచేస్తున్నాను.

2.10 మ. ఈరోజు పేపర్‌లో కూడా వచ్చాయి. ఆ విధంగా నిన్న సాయంత్రమే ఆ పార్టీ నాయకుడి ఇంటిలో కూర్చుని ఏ విధంగా చేయాలో మొత్తం స్ట్రాటజీ ఎవాల్వ్ చేసుకుని, ఈరోజు ఉదయమే పార్టీ ఆఫీసునుంచి బయలుదేరి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని మనవిచేస్తున్నాను.

స్పీకర్‌గారిపై జరిగిన అటాక్ గురించి ఆలోచిస్తే, దీనిని ఎవరూ కూడా సహించే పరిస్థితిలో లేరని తెలియచేసుకుంటున్నాను. ప్రభుత్వం తరఫున, ఈ హౌజ్ లీడర్‌గా నేను దీనిని పూర్తిగా ఖండిస్తున్నాను. ఈరోజు, గవర్నమెంటుకు నిన్న ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ బట్టి, అక్కడ పోలీసులను పెట్టడం జరిగింది. ఆ విధంగా ప్రికాషనరీ మెజర్ తీసుకున్నప్పటికీ, సుమారు 150, 160 మంది అక్కడకు రావడం, కొన్ని బస్సులు కూడా డేమేజ్ చేయడం జరిగింది. ఈరోజు అక్కడ బస్సులు డేమేజ్ చేయవలసిన 'ప్రొవొకేషన్' ఏమి వచ్చింది? దీనిని బట్టి చూస్తే అక్కడ ఏమి దొరికితే అది డేమేజ్ చేయడం పనిగా పెట్టుకుని, వీళ్ల కక్ష తీర్చుకోవడం కోసం ప్రభుత్వ ఆస్తులు కూడా ధ్వంసం చేస్తున్నారు. అక్కడ ఎటాక్ చేసిన వ్యక్తుల పేర్లు చూస్తే, చాలా మంది పేర్లు ఉన్నాయి. సుమారు 82 పేర్లు ఇప్పటికి డిఫరెంట్ పోలీసు స్టేషన్లనుంచి తెప్పించాము. మిగిలిన పేర్లు కూడా వస్తున్నాయి. మొత్తం మీద రౌడీ షీటర్లు, క్రిమినల్ రికార్డులు ఉన్నా వారు కూడా ఇందులో ఉండడం చాలా శోచనీయం. నా దగ్గర కొన్ని పేర్లే ఉన్నాయి. మొత్తం వెరిఫికేషన్ ఇంకా జరగలేదు కాని కొన్ని టోటల్‌గా వెరిఫై చేసి వారి ఫోటోలు పెట్టమంటే కూడా హౌజ్‌లో పెడతాను. ఆ విధంగా టోటల్ ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను. క్రిమినల్‌గా వారికి గత చరిత్ర కూడా ఏమైనా ఉంటే, అది కూడా ఇస్తాను. ఉదాహరణకు విజయ కుమార్ యాదవ్ 6.8.1992 వరకు ఆయన ఒక క్రిమినల్ రికార్డు పెట్టుకుని, ఒక రౌడీ షీటర్‌గా ఉండి, 6.8.92లో రికార్డు విత్‌డ్రా చేయించుకున్నారు. ఆ విధంగా ఇంకా చాలా మంది ఉన్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మొత్తం పేర్లు నా దగ్గరకు రాలేదు. పోలీసు స్టేషన్లలో అవి వెరిఫై చేస్తున్నాము. ఇంకా కొంచెం టైమ్ పడుతుంది. అసెంబ్లీకి సంబంధించిన విషయం కాబట్టి వారికి క్రిమినల్ రికార్డు ఉంటే ఏమేమి చర్యలు తీసుకున్నామో టోటల్‌గా చెబుతాము. వీరందరిపైనా కూడా 120-బి, 147.... నా దగ్గరకు వచ్చినవి వెరిఫై చేసినవి చెబుతున్నాను. మిగిలిన పేర్లు 182 వచ్చాయి. ఇంకా రావలసిన పేర్లు ఉన్నాయి. పేర్లు వారీగా డిటెయిల్స్‌గా చెబుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కనీసం ఒక నాలుగైదు పేర్లు ముఖ్యమైనవి చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విజయ కుమార్ యాదవ్, అరవింద కుమార్ గౌడ్, గడ్డం గురుమూర్తి, సయ్యద్.... వగైరాలు ఉన్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- రౌడీ షీటర్లు అటాక్ చేశారని చెబుతున్నారు కదా? That is not the way the Hon'ble Chief Minister should answer. Why do you say that the information is given by others.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పేర్లు అడిగారు కాబట్టి చెబుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పోలీసు డిపార్ట్‌మెంట్ పనిచేయడంలేదని వారే ఒప్పుకుంటున్నారు. ఎవరో చెబితే మీకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. అది ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఈ డిపార్ట్‌మెంట్ పరిస్థితి ఈ విధంగా ఉందని, ఈ గవర్నమెంటు పరిస్థితి ఈ విధంగా ఉందని వారే చెప్పుకుంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పోలీసు డిపార్ట్‌మెంట్ ద్వారా పని చేయించే శక్తి నాకు ఉంది. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసే శక్తి నాకు ఉంది. తప్పకుండా పని చేస్తాము. పోలీసులు యాక్ట్ చేస్తారు, మీకు ఆ అనుమానంవద్దు, రావలసిన ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను.

(అధికార పార్టీ సభ్యులనుంచి చప్పట్లు)

శ్రీ కె. బాపిరాజు:- ఇలా తప్పట్లు కొట్టే ఆయనను అలా పంపించేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాపిరాజుగారూ, మా వారు చప్పట్లు కొట్టినా, మీరు పొగిడినా నేను 'ట్రాప్'లో పడే పరిస్థితి లేదు. అది ఆయనకే చెల్లింది. నాకు చెల్లదు. మీరు ఏమీ అనుమానపడద్దు. నేను ఫస్ట్‌డే నాడే చెప్పాము. కాళ్లు మొక్కే వారు కాని, గార్లెండ్స్ వేసే వారు కాని, సన్మానాలు చేసే వారు కాని, విందులు చేసేవారు కాని – వారిని అందరినీ దూరంగా ఉండమని చెబుతున్నాను. అనుభవంతోనే చెబుతున్నాను. కాబట్టి మీకు అనుమానం వద్దు. ఆ పొగడ్తలతో నేను పడిపోయే పరిస్థితి అర్జెంట్ కాదు. ఎవరైనా పొగిడితే 10 సార్లు ఆలోచించుకుంటున్నాను – ఎందుకు పొగుడుతున్నారని. ముందుగానే జాగ్రత్తగా ఉంటున్నాను. అందుకని మీకు అనుమానం వద్దు ఈ కేసులను సెక్షన్స్ 120-బి, 147, 506, 307-ఐ.పి.సి., 71 ఆఫ్ క్రిమినల్ లా అమెండ్‌మెంట్ యాక్ట్ ప్రకారం డేమేజ్ ఆఫ్ పబ్లిక్ ప్రాపర్టీస్ యాక్ట్ ప్రకారం కేసులు బుక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేను ఒక విషయం మీకు గుర్తుచేయాలి. స్పీకర్‌పైన అటాక్

ఇప్పుడు కాదు, ఒక పథకం ప్రకారం ఇంతకుముందే – ఎప్పుడైతే మేము లీడర్‌షిప్ ఛేంజ్ చేస్తున్నామో, ఎన్నికలు పెట్టుకున్నామో, ఆనాడే బాంబులు ఎం.ఎల్.ఏ. క్వార్టర్ల పైన వేయడం, స్పీకర్ ఇంటిపై వేయడం జరిగింది. ఇది ఆరోజే స్టార్ట్ అయిందని చాలా మంది చెప్పారు. అదే విధంగా గత అసెంబ్లీ సమావేశంలో మనం చూశాము – వారు పని కట్టుకుని స్పీకర్‌గారి మైకు విరగకొట్టి స్పీకర్‌ను అవమానపరచే విధంగా ప్రవర్తించడం జరిగింది. ఆ విధంగా ఆ రోజు కూడా వారు శాసనసభనుంచి సస్పెండ్ అయ్యారు. నిన్న కూడా చాలామంది ఎలా ప్రవర్తించారో మీరందరూ చూశారు. చాలామంది పోడియం వద్దకు పోవడం, మైకులు పెరకడం, మైకులు విరగగొట్టడం చేశారు. ఆ విధంగా నిన్న కూడా వారి ప్రవర్తన క్షమించరానిదని చెబుతున్నాను. అందుకని వారు నిన్న ఇంటికి వెళ్లిన తరువాత ఈ రోజు ఏమి చేయాలి అని ఆలోచించి స్పీకరుపై అటాక్ చేయాలా, లేకపోతే, స్పీకర్‌ను హౌజ్‌కు రాకుండా చేయాలా, లేక వీలైతే దౌర్జన్యం చేయాలా అని వీరందరూ గేదర్ అయి ఆలోచించారు. ఆ విధంగా ఉదయం ప్రవర్తించి మళ్లీ హౌజ్‌లోకి వచ్చినా కూడా వాళ్లలో మార్పు రాలేదు. వారు ప్రవర్తించిన తీరు చాలా అమానుషమని తెలియచేసుకుంటున్నాను.

అటాక్ మీ మీదనే కాదు, డెమొక్రటిక్ నార్మ్స్ ఏవైతే ఉన్నాయో, కాన్‌స్టిట్యూషనల్ ఎన్‌టిటీస్ ఏవైతే ఉన్నాయో, వాటి అన్నిటి మీద అటాక్ చేస్తున్నారు. గవర్నర్‌గారికి రాజీనామా ఇచ్చి, ఆ లెటర్ ఇచ్చిన తరువాత కోర్టులో ఏ విధంగా చెప్పారంటే నా దగ్గర నుంచి రాజీనామా లెటర్ లాక్కుపోయారని అఫిడవిట్ ఇవ్వడం జరిగింది. అసెంబ్లీలో కూర్చున్నపుడు నేను రాజీనామా చేసిన ముఖ్యమంత్రిని, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం అని పదే పదే చెప్పడం కూడా ఎవరూ మరచిపోలేదు.

దీనినిబట్టి మనం ఆలోచిస్తే, ఒక గౌరవం లేకుండా ఏదో పదవిలో ఉండడం కోసమో, కక్ష సాధించడం కోసమో ప్రతి ఒక డెమొక్రటిక్ నార్మ్స్ ఉల్లంఘించే విధంగా ప్రవర్తిస్తూ పోతే చివరకు ఏమవుతుంది?

అదే విధంగా పత్రికల మీద అటాక్ చేశారు. కొన్ని పేపర్ల మీదకు మనుషులను పంపించి అటాక్ చేయించారు. ఇటీవల పేపర్ చూస్తే, ఎవరి పేపర్‌లో సరిగా వ్రాయకపోతే వారిని తిట్టడం – ఇవన్నీ చూస్తుంటే, ఎవరు సహకరించకపోయినా, పనులు చేయక పోయినా వారిని అటాక్ చేసే పరిస్థితికి వచ్చారు. ఇది మన మీద అయితే పరవాలేదు, కనీసం వారి పార్టీలో ఉండే ఎం.పి. ఇంటిమీద దాడి చేసే పరిస్థితికి ఆ పార్టీ దిగజారి పోయిందంటే ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఎక్కడ ఉంటుందని అడుగుతున్నాను. ఆ పరిస్థితుల్లో ఈ రోజు ఉన్నారు..

వారు ప్రజాస్వామ్యాన్ని కాపాడే పరిస్థితుల్లో లేరు. ఆ విధంగా బ్లాక్ మెయిల్ చేయడం, దౌర్జన్యం చేయడం, బెదిరించడం, ఒక కార్యక్రమంగా పెట్టుకున్నారు. ఇంతకుముందు బాపిరాజుగారు చెప్పారు .....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- డాక్టర్ వెంకటేశ్వరరావుగారి ఇంటిపై చేసిన దాడి విషయంలో ఏమి చేశారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కేసు బుక్ చేశాము. ఛార్జిషీట్ దాఖలు చేశాము, కోర్టులో ఉంది. మీరు చెప్పినట్లుగా ప్రజాస్వామ్యంలో మనకు కొన్ని లిమిటేషన్సు ఉన్నాయి. డెమొక్రటిక్ నార్మ్స్‌లో ఏమి చేయాలో అన్ని చర్యలూ నార్మ్స్ ప్రకారం తీసుకున్నామని చెబుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వెంకటేశ్వరరావుగారి ఇంటికి వెళ్లినప్పుడు విస్కీ బాటిల్ పట్టుకుని అతని ఇంటిపైకి వెళ్లి అటాక్ చేయడం జరిగింది. ఆ విషయం ఫ్లోర్ లీడర్స్ మీటింగు అయినప్పుడు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. [illegible]
2.20 మ. ఎటువంటి యాక్షన్ తీసుకుంటున్నారని అంటే ఆ విస్కీ బాటిల్‌లో [illegible] చెప్పారు. ఖాళీ బాటిల్ అని చెప్పారు. ఆ బాటిల్ ఖాళీ చేయడానికి వెంకటేశ్వరరావుగారి ఇంటికి పోయేవారు కాదు. సామాన్య ప్రజలు రోడ్డు మీద తాగితే న్యూసెన్స్ కేసు పెట్టి మూడు నాలుగు రోజులు రిమాండ్‌లో వేస్తారు. లక్ష్మీపార్వతికి సంబంధించిన వారు గాని, రామారావుగారికి సంబంధించిన వారు గానీ ఉంటే వారికి శిక్షలు వర్తించవు. దాని మీద కేసులు పెట్టరు. పోలీసువారు, ఎక్సైజ్ వారు కేసులు పెట్టరు. ఛార్జిషీట్ గురించి ఆలోచిస్తామని చెప్పారు. ఆనాడే కఠినమయిన చర్యలు తీసుకుంటే ఈనాడు ఇది జరగదు. స్పీకర్ ఇంటి మీద బాంబులు వేసిన రోజు చర్యలు తీసుకొని ఉంటే ఇలా జరిగేది కాదు. శాంతిభద్రతల విషయంలో ఈ ప్రభుత్వం సరిగ్గా ప్రవర్తించడం లేదు. కఠినమయిన చర్యలు తీసుకోవాలి. మాటలు మాట్లాడితే కాదు. దాని మీద ఖచ్చితంగా ఎస్ ఎస్ చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను చెడ్డ మాటలు మాట్లాడుతున్నానో, గట్టి పనులు చేస్తున్నానో వారికే తెలుస్తుంది. వారికి కష్టకాలం [illegible] రోజులు వస్తాయి.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- మమ్ములను అరెస్టు చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాపిరాజుగారిని ఎందుకు అరెస్టు చేస్తాము, వారు అందరినీ మాటలతో అరెస్టు చేస్తారు. వారిని చేసే పరిస్థితి రాదు. ఇంకొక బాధా కరమయిన విషయం చెప్పదలచాను. ఇన్ని రోజులుగా మాట్లాడుతూ ఉంటే ఊరుకున్నాను. ఇప్పుడూ బాధలేదు. కోపము లేదు. 'వెన్నుపోటుదారుడు చంద్రబాబునాయుడు నశించాలి' అన్ని పెద్ద బ్యానర్ పెట్టుకొని వచ్చారు. ఈ హౌజ్‌లో చాలా మంది సీనియర్ సభ్యులు ఉన్నారు. 1983 నుండి రాజకీయాలలో ఉన్నారు. 1983 నుండి నేను ఏ విధంగా

ప్రవర్తించానో, పార్టీలో పని చేశానో ఒకసారి అందరి దృష్టికి తమ ద్వారా తేదలచాను. 1984లో ఆనాడు నేనూ కమ్యూనిష్టువారు, ఇక్కడ ఉండే కొందరు శాసనసభ్యులు నాక్రోష్ఫైజ్ చేశాము. 30 రోజులు అజ్ఞాతవాసం, అరణ్యవాసం చేసి తిరిగి ఎన్.టి. రామా రావుగారిని ముఖ్యమంత్రిగా చేసిన విషయం ఆ శాసనసభ్యులు మరచిపోతున్నారు. ఇంత వరకూ నేను దానిని ఎప్పుడూ చెప్పకూడదని అనుకున్నాను. కాని ఈ రోజు సమయం వచ్చింది కాబట్టి చెప్పవలసిన బాధ్యత నా పైన ఉంది కాబట్టి చెప్పాను. ప్రతి రోజూ వెన్ను పోటుదారుడు అని మాట్లాడుతున్నారు. ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అది జరిగిన తరువాత మాస్టే బాపిరాజుగారు కరెక్ట్‌గా ఎనల్పైజ్ చేసి చెప్పారు. ప్రతి రోజూ టెన్షన్‌గా ఉండేది. ఆయన ఏ డిసిషన్ తీసుకుంటారో మాకు తెలిసేది కాదు. 35 మంత్రులను ఒక్కసారిగ్ రిమూవ్ చేయడం, ఆ విధంగా ఎన్ని డిసీషన్స్ వారు తీసుకున్నా మేము అందరం సహకరించి ఎప్పటికప్పుడు ఆ తప్పులను దిద్దుకుంటూ ముందుకు తీసుకుపోయాము. 5 సంవత్సరాలు ఇదే హౌజ్‌లో అపోజిషన్‌లో ఉన్నాము. ఆ 5 సంవత్సరాలు సుమారు 74 మంది ఎం.ఎల్.ఏ.లు ఏ విధంగా శ్రమ పడ్డామో ఏ విధంగా ఫైట్ చేసి తిరిగి అధికారంలో వచ్చామనేది అందరికీ తెలుసు. ఒక వ్యక్తి బొమ్మ పెట్టుకొని గెలిచామనే మాట కాదు. ప్రతి ఒక్కరి కాంట్రిబ్యూషన్ ఉంది. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏ.లు, ప్రముఖులు, కార్యకర్తలు మొదలగువారి కాంట్రిబ్యూషన్ (రామారావుగారి) వారి కాంట్రిబ్యూషనూ ఉంది, నేను ఒప్పుకుంటున్నాను. అందరూ కలిసే ఎన్నికల్లో గెలిచాము. 1989లో ఛరిష్మా ఉండే ఆయన ఎందుకు ఓడి పోయారని అడుగుతున్నాను? 1983లో చూసినట్లయితే 200 సీట్లు గెలవడం జరిగింది. 84 ఆగష్టునెల క్రైసెస్‌లో మిత్రపక్షాలు అందరూ కలిసి బి.జె.పి.తో సహా 240 మంది గెలిచాము. తిరిగి 94లో జరిగింది అందరికి తెలుసు. కాంగ్రెస్ 26 అయితే మిత్రపక్షాలతో కలిసి మేము 254 సీట్లు గెలిచాము. ఆ విధంగా ప్రతి ఒక్కరి పర్‌ఫార్మెన్స్‌తో గెలిచాము. ఏ ఒక్కరితో కాదని తెలుపుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ప్రజలకు ఇచ్చిన తప్పుడు వాగ్దానాలతో గెలిచారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను ఈనాడు చెబుతున్నాను. తప్పుడు వాగ్దానాలు వారినే ఇవ్వమనండి, వారు ఇప్పుడు అపోజిషన్‌వైపు ఉన్నారు. వారిని తప్పుడు వాగ్దానాలు ఇవ్వమనండి, వారూ గెలుస్తారు. వారు చెప్పేదంతా తప్పుడు వాగ్దానాలే. ఎవరికీ అనుమానం లేదు.

(అంతరాయం)

చాలా మంది రియల్‌గా మాట్లాడుతున్నారు. కాని జనార్ధన్‌రెడ్డిగారు ఎప్పుడూ అలా మాట్లాడరు. రాజకీయంగా తప్ప ఏమీ కనబడదు. రాజకీయంగా మాట్లాడకూడదు. అన్నీ రాజకీయం చేయాలంటే ప్రజలు చూసి నమ్మే పరిస్థితి లేదు. వాస్తవ పరిస్థితులను

ఆలోచించుకుని తప్పులుంటే చెప్పమనండి. వినడానికి సిద్ధంగా ఉన్నాను. కాని అదే పనిగా క్రిటిస్సైజ్ చేస్తే వారు చెప్పినా నమ్మే రోజులు పోతాయి. వారిని ఆలోచించుకోమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము నిజం చెప్పగలము. వారి పార్టీ రెండు భాగాలుగా చీలిపోయింది. ఏమి చేయాలో, ఏమి చేయిద్దో మాకు తెలుసు. ముఖ్యమంత్రి సలహా మాకు అక్కర లేదు. మా సలహా వారికి కావాలంటే ఇస్తాము. వారి సలహా మాకు వద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎవరు మంచి సలహాలు ఇచ్చినా, నేను ముఖ్యమంత్రిగా వాటిని తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. దీనిలో నాపట్టం ఏమీ లేదు. ఒకవేళ ఏమయినా ఉంటే వారివద్దనే పెట్టుకోమనండి. వారు ఎవరయినా మంచి సలహాలు ఇస్తే తీసుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం తప్పకుండా పని చేస్తానని మనవిచేస్తున్నాను. ఈనాడు ఇక్కడ ఉండే శాసనసభ్యులు ఎందుకు డిఫర్ అయ్యారనేది నేను ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. ఒక్క మాటలో చెప్పదలచాను. ఒక వ్యక్తి కోసం పార్టీని, రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను విస్మరించి, ఆ వ్యక్తి కోసం ఏమయినా చేయడానికి నాయకుడు వాడగ జరిగింది. మేము అందరం ఆనాడు చెప్పాము. ఎన్ని చెప్పినా, వినలేదు. మా సీనియర్ కొలీగ్స్ చెప్పారు, వినలేదు వారు ఏమి వినకుండా ఏక పక్ష ధోరణిలో పోయారు కాబట్టి మేము నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని తెలుపుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- 'బాబు' ముఖ్యమంత్రి అయ్యారు అంటే ఆవిడ పుణ్యమే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు తెలుసుకున్న వాస్తవం కూడా ఎన్.టి. రామా రావుగారు ఇంకా తెలుసుకోలేదు. అదే మా అందరి బాధ కనీసం ఈ వాస్తవం ఆయన తెలుసుకొని ఉంటే బాగుండేది. నేను ఎప్పుడూ ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకోలేదు. వాస్తవంగా చెబుతున్నాను. మనస్పూర్తిగా చెబుతున్నాను. ఎన్.టి. రామారావు బ్రతికి ఉన్నంతవరకూ ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకున్న వాడిని. మొన్నటివరకు నా స్టాండ్ అదే. కాని ఎప్పుడయితే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయో, పార్టీ నాశనం పోయే పరిస్థితి వచ్చిందో ఎం.ఎల్.ఏ.లు అందరూ కలిసి నా మీద ఒత్తిడి తెచ్చినప్పుడు విధి లేని పరిస్థితిలో ఒప్పుకున్నాను. ఎన్.టి. రామారావు గారిలా ఉన్నాడు. వెన్నుపోటు పొడిచే తత్త్వం నా రక్తంలో లేదు. ఆనాడు మేము పోరాడి, చెప్పి చెప్పి విసిగిపోయి తిరుగుబాటు చేసి ఈ ప్రభుత్వాన్ని, పార్టీని నిలబెట్టుకున్నాము. అంతేగాని ఇంకొకటి కాదు. దానిని వారంతా గుర్తు పెట్టుకుంటే చాలా సంతోషం. ఈ రోజు 176 మంది

2.30 మ. ఎం.ఎల్.ఏ.లము ఇక్కడ ఉన్నాము. ఆ రోజు నన్ను 180 మంది ఎం.ఎల్.ఏ.లు సపోర్ట్ చేశారు. మిత్రపక్షాల వారూ సపోర్ట్ చేశారు. ఇదే హౌస్‌లో 227 మంది సపోర్ట్ చేస్తే ఇంకా ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అని మాట్లాడితే నాకే అర్థం కావడం లేదు. అసలు ప్రజాస్వామ్యానికి డెఫినిషన్ ఏమిటని వారిని అడుగుతున్నాను. ఎన్.టి.రామారావుగారు ఏమి చేశారంటే పార్టీ కాన్‌స్టిట్యూషన్ వ్రాసుకొన్నామని అన్నారు. ఆయన ఎప్పుడు

వ్రాసుకొన్నారో నాకు తెలియదు. శాశ్వతంగా పార్టీ అధ్యక్షుడిగా కూడా ఆయన వ్రాసు కొన్నారు. మన కాన్‌స్టిట్యూషన్ కూడా పర్మిట్‌చేస్తే ఆయనే శాశ్వతంగా ముఖ్యమంత్రి అని వ్రాసుకొనే వారేమో నాకు తెలియదు కానీ.... అందుకనే ఈ రోజు 176 మంది ఇప్పుడు ఉన్నా — ఇంకా డెమొక్రసీని ఖూనీ చేశారంటే — నేను ఎక్కువ డీటేల్స్‌లోకి పోవడం లేదు. ఇవన్నీ జస్ట్ రెఫరెన్స్ గురించే చెపుతున్నాను. ఈ రోజు పార్టీలో సుమారు 72 శాతం అఫిడవిట్‌లు మా జనరల్ బాడీలో ఎలక్షన్ కమీషన్‌కి సబ్మిట్ చేశాము. ఇంకా కొన్ని రావాలి. ఆ విధంగా 75 నుంచి 80 శాతం మొత్తం జనరల్ బాడీ మెంబర్స్ సపోర్టు చేస్తున్నారనే తెలియచేస్తున్నాను. ఇటీవల పేపర్స్‌లో మీరంతా చూస్తున్నారు. ఆయన నన్ను ఎన్ని శాపనార్థాలు పెట్టాలో అన్ని శాపనార్థాలు పెడుతున్నారు. ఆయన ఎన్ని శాపనార్థాలు పెట్టినా వాటిని ఆశీర్వచనాలుగానే నేను తీసుకొంటాను. నేను ఎప్పుడూ తొందరపడే పరిస్థితి లేదు. మీరంతా చూస్తున్నారు. నేను ముఖ్యమంత్రి అయినప్పటినుంచి ఎవరిపైనా కూడా పరుషమైన పదజాలంతో మాట్లాడడం లేదు. అది నా హుందా తనం కూడా. ఆ విధంగా ముఖ్యమంత్రి గౌరవం కాపాడడం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం నేను పని చేస్తున్నాను. ఈ రోజు వారిని చూస్తుంటే డెస్పరేట్ మూడ్‌లో ఎన్ని చేయాలో అన్నీ చేస్తున్నారు. వారిని చూస్తే నాకు కోపం లేదు, కక్ష లేదు. కానీ జాలిపడుతున్నాను. ప్రజాస్వామ్యంలో వారు ఈ విధంగా మాట్లాడుతూ ఉంటే వారిని ప్రజలు అప్రీషియేట్ చేయరు. ప్రజలు ఎక్కడ గుణపాఠం చెప్పాలో అక్కడ చెపుతారు. అది కూడా తొందరలోనే చూస్తారని తెలియ చేస్తున్నాను. కొంతమంది స్వార్థపరులు ప్రభుత్వాన్ని పూర్తిగా పోవడానికి దెబ్బతినే పరిస్థితికి తెచ్చిన నాయకులే ఇంకా వస్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా వాస్త వాలను పరిశీలనలోకి తీసుకోకుండా ప్రవర్తిస్తున్నారు. అందుకని నాకు బాధగా ఉంది. పాలిటిక్స్ గురించి ఆలోచించుకోవాలి. ప్రజలలో మనపైన అనుమానాలు వస్తున్నాయి. అవహేళన చేస్తున్నారు. ఈరోజు జరిగిన సంఘటన చూస్తే రాష్ట్ర ప్రజలు కానీ, దేశ ప్రజలు కానీ అప్రిషియేట్ చేయరు. ప్రజల చూపులలోకి వెళుతున్నాము అవమానాల పాలౌతున్నాం. మన హుందాతనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలియచేస్తున్నాను. ఈ హౌస్‌లో ఉన్న ప్రతి సభ్యుడు ఈ రోజు చూపిన ఉదారతకి కండెం చేసిన తీరుకి మనస్ఫూర్తిగా ప్రభుత్వం తరఫున పేరు పేరునా అభినందిస్తున్నాను. ముఖ్య మంత్రిగా కూడా అభినందిస్తున్నాను. జనార్థన్‌రెడ్డిగారు ఒక మాట చెప్పారు. దయా దాక్షిణ్యాలకు గానీ, ఇంకో దానికి గానీ ఏ మాత్రం తావు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడ వలసి ఉంది. ఎవరు తప్పు చేసిన వారందరిపైన కఠినమైన చర్యలు తీసుకొంటాము. స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకొంటామని అలాగే స్పీకర్‌పై దాడి జరిపిన వ్యక్తులను కూడా కఠినంగా శిక్షించడానికి చర్యలు తీసుకొంటామని తెలియచేస్తూ మీ అందరి దగ్గర సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:— అధ్యక్షా, నిన్న ఒక సమావేశము జరిగి ఈ రోజు స్పీకర్ ఇంటిపైన దాడి చేయడానికి ఆ సమావేశములలో నిర్ణయించడం జరిగింది. అంతకంటే ముందు కూడా స్పీకర్‌గారి ఇంటి పైన బాంబులు కూడా వేయడం జరిగింది. తెలుగుదేశం

పార్టీ విడిపోయిన తరువాత ఎన్నెన్నో సంఘటనలు జరిగాయి. దీనికి కారకులైన వారిని, ఎవరైతే కుట్ర పన్నారో అలాంటి వ్యక్తిని, వారు ఎంత పెద్ద వారైనా ఏమైనా చర్యలు తీసుకొంటారా? అది సభకి స్పష్టంగా తెలియచేయాలని కోరుతున్నాను. ఒకవేళ ఆ విధంగా కాకపోతే శాసనసభని చుట్టు ముట్టమని లేకపోతే ప్రజా ప్రతినిధులపై దాడి చేయమని ఈ రకంగా ప్రేరేపణలు చేసిన వారిపైన మీ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కోదండరెడ్డిగారు చెప్పారు తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము. వీరన్నట్లు నిన్న సాయంత్రం మాకు సమాచారం వచ్చింది. అది పేపర్‌లో కూడా వచ్చింది. దీంట్లో దాపరికం లేదు. నిన్న సాయంత్రమే మాకూ సమాచారం రావడం జరిగింది. దానిపైనే అందరినీ అలర్ట్ చేశాము కాబట్టి స్పీకర్ ఇంటిపైన పడకుండా కాపాడగలిగాము. కాని వచ్చిన వారు కూడా పార్టీ ఆఫీస్‌లో ఉండడం, బ్యాచెస్, బ్యాచెస్‌గా రావడం జరిగింది, ఆ విధంగా వచ్చిన వారిపైన యాక్షన్ తీసుకొంటామని తెలియచేస్తున్నాను. అంతకుముందు మీరు చెప్పినట్లు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వర రావు ఇంటిపైన కానీ, ఇంతకుముందు స్పీకర్ ఇంటిపైన కానీ, బాంబులు వేసిన వారిపైనా, ఈ రోజు చేసిన వారిపైనా అందరిపైనా కఠినమైన చర్యలు తీసుకొంటామని తెలియచేస్తున్నాను. ఈ విషయంలో కాంప్రమైజ్ అయ్యే పరిస్థితే లేదని తెలియచేస్తున్నాను. ఈ హౌస్‌లో ఉండే మెంబర్స్ అందరి సహకారంతో ఒక తీర్మానం మూవ్ చేస్తున్నాను దానిని పరిశీలించి ఆక్సెప్ట్ చేయాలని కోరుతున్నాను.

Sir, with your permission, I beg to move that:

"That this House unanimously resolves to condemn the action of certain undemocratic and unsocial elements who have acted at the behest of a group belonging to the former Chief Minister Sri N.T. Rama Rao, to prevent the Hon'ble Speaker of the Assembly from attending the Session of the Assembly on 5.12.95. This attempt in preventing the Hon'ble Speaker from discharging his Constitutional obligations is nothing but the contempt of the House. It is an act of denigrating the high office of the Speaker which is highly reprehensible and irresponsible to be condemned by all sections of the society."

Deputy Speaker:- Motion moved.

The question is:

"That this House unanimcusly resolved to condemn the action of certain undemocratic and unsocial elements who have

acted at the behest of a group belonging to the former Chief Minister Sri N.T. Rama Rao, to prevent the Hon'ble Speaker of the Assembly from attending the Session of the Assembly on 5.12.1995. The attempt in preventing the Hon'ble Speaker from discharging his Constitutional obligations is nothing but the contempt of the House. It is an act of denigrating the high office of the Speaker which is highly reprehensible and irresponsible to be condemned by all sections of the Society."

(Pause)

The resolution was adopted unanimously.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరంతా ఒప్పుకొంటే దీనిని యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

(సభలో చప్పట్లు)

జనార్ధన్‌రెడ్డిగారు మీరు చప్పట్లు కొట్టండి. నేను అనుకున్నా మీరొక్కరే ఒప్పుకోరేమోనని.

(సభలో నవ్వులు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ఒప్పుకోమని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. స్పీకర్‌గారి పైన జరిగిన దాడిని కండెం చేస్తున్నాము. అంతకుముందూ చెప్పాను. ఇప్పుడూ చెపుతున్నాను. కావునా తీర్మానాన్ని బలపరుస్తున్నాము. దీనిపైన వట్టి ఉపన్యాసమే కాకుండా సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఏమేమి యాక్షన్స్ తీసుకొన్నానో అవన్నీ టైమ్ అండ్ అగేన్ మీకు చెపుతాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు
(అనుబంధం-I)

Deputy Speaker:- All the questions, and items of 304 and 74, listed for today have been postponed.

All papers to be laid, are deemed to have been laid on the Table of the House.

All the papers to be placed are deemed to have been placed on the Table of the House.

## సభాసమక్షములో ఉంచిన పత్రములు

1. Re-Copy of the Reports of the A.P. Pollution Control Board for years from 1985-86 to 1987-88.

Copy of the Audit Reports of A.P. Pollution Control Board for the years 1985-86; 1986-87; and 1987-88 in compliance with Se. 40(7) of Water (Prevention and Control of Pollution) Act, 1974 and Section 36 of Air (Prevention and Control of Pollution) Act, 1981.

2. Re-Copy of 13th Annual Report of A.P. Non-Resident Indian Investment Corporation Ltd., for 1993-94.

Copy of the 13th Annual Report of A.P. Non-Resident Indian Investment Corportion Ltd., for 1993-9o4 together with audit report and comments of the C. & A.G. of Indian in compliance with Sec. 619-A (3) of the Companies Act, 1956.

3. Re-Copy of amendment to the A.P. Public Service Commission Regulations 1963.

Copy of the Amendment to the A.P. Public Service Commission Regulations, 1963 issued in G.O.Ms.No.475, G.A.D. (Ser-A) Dept., dt. 3.9.1993, as required under proviso to clause (5) of Article 320 of the Constitution of India.

## సభాసమక్షములో పెట్టిన పత్రములు

Re-Copy of the Report on the decisions of Business Advisory Committee on 4.12.1995.

Copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 4th December, 1995.

Deputy Speaker:- The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow.

(The House, then adjourned at 2-35 noon to meet again at 8-30 a.m., the next day i.e. on Wednesday the 6th December, 1995)

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము-I)

**TRANSPORTATION OF TIMBER IN THE NAME OF PODUKALAPA**

1-

542(W)-Q- Sarvasri S. Venkateswara Rao, P. Singanna Dora, K. Yerrannaidu and B. Lakshman Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that timber is being transported in the name of 'Podu Kalapa' in Rampachodavaram Range, East Godavari District for the last five years;

(b) if so, the quantum of timber in cubic feet transported so far; and

(c) whether it is a fact that the Sub-Divisional Forest Officer and Range Officers have been allowing to cut down the way side trees and transporting them as 'Podu Kalapa' in collusion with the contractors?

A-(a) No, Sir.

(b) Does not arise.

(c) No such instances have been reported.

**GAS BASED POWER PLANT**

2-

544(M)-Q- Sri A.J.V.B. Maheswara Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any scheme with the Government to construct Gas based power plant utilising the Gas going waste from the Ravva Structure (S. Yanam ONGC); and

(b) if so, when the construction of Plant will be taken up?

A-(a) Yes, Sir. The Andhra Pradesh State Electricity Board had initiated the proposal of setting up 3.5 M.W. mobile gas sets at Surasaniyanam, East Godavari District. But ultimately the proposal was deferred, since M/s. Gas Authority of India Limited has intimated that the associated gas offered for 5 years originally is not available at Surasaniyanam and that this gas is being hooked to Tatipaka-Kakinada line and as such the gas would not be available to A.P. State Electricity Board for mobile generating sets proposed to be established at Surasaniyanam.

(b) Does not arise.

## CONSTRUCTION OF LIG & MIG COLONIES IN RAJIPET VILLAGE, KARIMNAGAR DISTRICT

3-

550(J)-Q- Sri K. Yerrannaidu:- Will the Minister for Housing be pleased to state:

(a) whether it is a fact that the A.P. State Housing Board acquired a site measuring 19 acres 34 guntas at the rate of Rs. 22,000/- per acre from Sri Potlapalli Sudhakar Rao in Rajipet Village, Parkal Mandal, Karimnagar District for construction of LIG and MIG Colonies;

(b) whether the owner approached the Court seeking higher value than Rs. 22,000/- per acre;

(c) whether Sri Toorpati Jampayya, Sri Saniyarapu Mogili and Sri Nagaiah with the connivance of V.A.O. and the M.R.O. started cultivation in six acres of the said site; and

(d) if so, the action taken against him?

A-(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) No, Sir.

(d) Does not arise.

## COMMISSIONING OF SIXTH UNIT OF VIJAYAWADA THERMAL POWER STATION

4-

557-Q-Sri D.S. Redya Naik:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that sixth unit of the Vijayawada Thermal Power Station (VTPS) was commissioned; and

(b) if so, the quantum of power generated in the said unit?

A-(a) Yes, Sir. The Sixth Unit of Vijayawada Thermal Power Station was commissioned on 24.2.1995 and is under stabilisation.

(b) The power generated in the Unit upto 31.7.1995 was 390.32 MU.

## FALLING OF STREET LIGHT ELECTRIC POLES IN CHITTOOR DISTRICT

5-

1002-Q- Sri R. Gandhi:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that street light electric poles have fallen due to heavy winds in Chittoor district in recent times;

(b) whether the said poles are being manufactured by Andhra Pradesh State Electricity Board or by private firms; and

(c) what steps are proposed to be taken to erect them properly to withstand heavy winds?

A-(a) Yes, 30 Numbers street lights P.S.C.C. poles got damaged due to heavy gale and wind during recent cyclone in Chittoor district;

(b) The poles are being manufactured in A.P. State Electricity Board pole manufacturing centres;

(c) These poles were damaged due to falling of trees on lines and due to heavy whirl wind and gale and not due to any technical or manufacturing or erection defect.

## UNSPENT AMOUNT FOR THE WELFARE OF BACKWARD CLASSES IN NELLORE DISTRICT

6-

1020-Q- Sri S. Chandra Mohan Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that an amount of Rs. 2.5 crores out of the funds sanctioned during the year 1994 for the welfare of Backward Classes in Nellore District has remained unspent; and

(b) if so, the reasons therefor?

A-(a) An amount of Rs. 3,11,98,180/- was allotted to Nellore District for Welfare of Backward Classes during 1994-95. Out of this, an amount of Rs. 2,86,94,212/- was spent. There was freez for the amount of Rs. 10,17,040/- by the Government orders. An amount of Rs. 2,68,537/- was lapsed and an amount of Rs. 12,18,391/- was surrendered during the year 1994-95.

(b) The reasons for the amounts surrendered and lapsed are given in the Annexure I & II (Printed as Annexure at page No. 28 and (31).

## I.A.S. & I.P.S. OFFICERS IN THE STATE

7-

1090-Q- Sri D.S. Redya Naik:- Will the Chief Minister be pleased to state:

(a) the number of I.A.S. and I.P.S. Officers working in the State at present.

(b) the number of S.C. and S.T. I.A.S. and I.P.S. Officers therein and;

(c) the number of S.C. and S.T. I.A.S. Officers working at the focal points at Secretariat and District levels?

A-(a) 270 I.A.S. and 172 I.P.S. Officers who are working in the State at present.

(b) Of them 39 S.C. and 13 S.T. Officers are in I.A.S. and 22 S.C. and 7 S.T. Officers are in I.P.S.

(c) There are no posts as such identified at Secretariat and District levels as focal and non focal posts.

## STARTING OF SUB COURTS AT PALACOLE

8-

1117-Q- Sarvasri A.V. Satyanarayana and D. Raja Gopal:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to start a Sub-Court at Palacole;

(b) whether any representation has been received in this regard; and

(c) the time by which the said Sub-Court will be started?

A-(a) No, Sir.

(b) Yes, Sir.

(c) Does not arise.

## LOW VOLTAGE PROBLEM IN SOME VILLAGES IN NELLORE DISTRICT

9-

1217-Q- Sri S. Chanra Mohan Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the ryots in Mulumudi and other surrounding villages in Nellore Mandal of Nellore district are facing hardships due to low voltage since the sub-station is situated in a far away place; and

(b) if so, whether there is any proposal to construct a sub-station in any one of the villages?

A-(a) No, Sir.

(b) Does not arise.

**33/11 K.V. SUB-STATION IN KERIMERI AND VAANKIDI MANDALS**

10-

1242-Q- Sri P. Purushothama Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that there are no 33/11 K.V. Sub-Stations in Kerimeri and Vaankidi Mandals of Adilabad District; and

(b) whether there is any proposal to consturct 31/11 K.V. Sub-Station in the said mandals?

A-(a) Yes, Sir.

(b) So far there is no proposal. However the Superintending Engineer/Operation/Adilabad is addresed to study the details of lengths of lines, voltage levels etc., and to decide on the necessity for a sub-station in the mandal and propose a sub-station, if it is technically found necessary.

**RECOVERY OF DUES TO A.P.S.E.B.**

11-

1277-Q- Sarvasri G.S.S. Sivaji and P. Purushotham Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Andhra Pradesh State Electricity Board has to recover Rs. 600 crores of dues; and

(b) if so, the steps taken by the Board to recover the said dues?

A-(a) An amount of Rs. 57236.41 lakhs is due to end of financial year 1994-95 upto 3/95.

(b) Government Departments and local bodies have been addressed for realisation of arrears. Principal Secretary to Government, Municipal Administration and Urban Development Department and Commissioner of Panchayat Raj Departments have

been addressed to issue necessary instructions for recovery of the dues from the Municipalities and Major Panchayats. Government have sanctioned Rs. 5.00 crores from the contingency fund to meet the dues of Municipalities.

(i) Debts pending in Courts: Instructions were issued to the Superintending Engineer to file counter affidavits and pursue for early settlement of court cases.

(ii) Disconnected services: Instructions were issued to terminate the agreements and dismantlement of the services. Instructions were also issued to disconnect the other live services wherever dues are not realised.

(iii) Live Services: Instructions were issued to review top 10 services wherever arrears are above Rs. 5,000 and Rs. 10,000/- respectively, in each case. Instructions were also issued to cooperate the 'D' lists effectively.

The arrears position to end of 10/94 was also reviewed by Government during 1/95 and in view of the huge arrears recoverable from the consumers, it was directed to have an effective programme for realisation of the dues. Monthly targets for collection of arrears and demand are fixed for the month of 6/95 and 7/95 and as a result there was improvement in collections during 6/95.

**DHOBIGHATS IN ANANTAPUR DISTRICT**

12-

1343-Q- Sri P. Kesav:- Will the Chief Minister be pleased to state:

(a) whether there is a great demand for the construction of Dhobighats in Anantapur District due to water problem;

(b) the amount required for constructing each Dhobighat and the amount being given to construct each Dhobighat in Anantapur District during the year 1995-96; and

(c) the funds released for Anantapur District for Dhobighats so far?

A-(a) Yes, Sir. In addition to 115 Dhobighats already taken up for construction, Collector, Anantapur has sent the proposal for taking up 33 new Dhobighats with an outlay of Rs. 42.92 lakhs.

(b) According to G.O.Ms.No.9 Backward Classes Welfare Department, dated 9.6.94, subsidy not exceeding to Rs. 1,00,000/- and Rs. 50,000/- in Gram Panchayats and Municipalities and Municipal Corporations respectively is provided to take up construction of comprehensive Dhobighat including

shelter shed. The expenditure over and above the subsidy amount, should be borne by the local body concerned.

(c) So far, an amount of Rs. 33.99 lakhs has been released to Anantapur District. Additional funds will be sanctioned shortly from out of Rs. 75.00 lakhs provided in 1995-96 budget.

## POWER SUPPLY POSITION IN RURAL AREAS

13-

1422-Q- Sri Baddam Bal Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that power supply position in rural areas, Cuddapah, Anantapur, Kurnool, Adilabad Districts is very poor from 10th May, 1995; and

(b) if so, the action taken to maintain power supply to the agricultural sector with proper voltage to protect the crops in the Rabi?

A-(a) The power supply position in rural areas of Cuddapah, Ananthapur, Kurnool and Adilabad Districts cannot be termed as very poor, though there were some power interruptions due to power shortage condition, in the Southern Region in general and Andhra Pradesh in particular.

(b) Adequate power supply will be ensured during Rabi season to the Agricultural consumers to ensure that the crops are not affected.

## SECURING LOAN FROM FINANCIAL INSTITUTIONS BY APSEB

14-

1487-Q- Sarvasri Vanka Satyanarayana, K. Subba Raju and K. Ramakrishna:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government has given its consent to the A.P. State Electricity Board to enhance limit of loans from two hundred crores to four hundred crores of rupees for securing loan from financial institutions; and

(b) whether the Government have agreed to give guarantee for the said loans?

A-(a) The Government consent for securing the loan from financial institutions by the A.P. State Electricity Board has been enhanced from time to time in various orders. Government have issued orders for enhancing the borrowing limits of A.P.S.E.B. Board from Rs. 2600 crores to Rs. 4600 crores in

G.O.Ms.No.35, Energy and Forests (Pr.III) Department, dated 21.2.1995 which are in force.

(b) Government have guaranteed the loans drawn by A.P. State Electricity Board in respect of Board Bonds, LIC., Rural Electrification Corporation, Bank cash credit facility limits etc., to the extent of Rs. 2104 crores to end of March 1995.

**DAMAGE TO THE HOUSES AND TEMPLES DUE TO BLASTING OF S.R.B.C.**

15-

1600-Q- Sarvasri E. Pratapa Reddy, K. Rambhupal Reddy, M. Kodanda Reddy and D. Nagender:- Will the Chief Minister be pleased to state:

(a) whether any damages have been occured to the houses and temples in the surroundings of Kothapalli, Pamulapadu Mandals due to blasting of Srisailam Right Branch Canal; and

(b) whether any compensation is being paid to the affected persons?

A-(a) No, Sir. The Kothapalli Mandal is situated far away from the alignment of Srisailam Right Branch Canal.

Only one village i.e. Vanala village of Pamulapadu Mandal is situated along the S.R.B.C. No damages had occured due to blasting operating in S.R.B.C. as the work is executed by controlled blasting.

(b) Does not arise.

**REALISATION OF OUT-STANDING ARREARS OF APSEB**

16-

1721-Q- Sarvasri K. Yerrannaidu and Smt. Yerneni Sita Devi:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the State Electricity Board has to realise out-standing arrears amounting to about Rs. 60.00 crores from the Central and State Public Sector Units, Osmania Hospital and other Organisations;

(b) whether it is a fact that the National Thermal Power Station in Ramagundam has threatened to disconnect the power supply from the State quote, as the State Electricity Board owned Rs. 50.00 crores to it; and

(c) whether the Government will extend its co-operation to the State Electricity Board in realising the outstanding arrears?

A-(a) A.P. State Electricity Board has to realise Rs. 35.96 crores from Government Departments, to end of March, 1995. The arrears of Rs. 35.96 crores is inclusive of State Government Departments State Government Undertakings, Central Government Departments and Central Government Undertakings.

The breakup of arrears is as follows:

LT Category Rs. 8.84 crores
HT Category Rs. 27.12 crores

(Rs. in Crores)

| | L.T. | H.T. | Total |
|---|---|---|---|
| State Government Departments. | 7.12 | 2.22 | 9.34 |
| State Government Undertakings. | 1.33 | - | 1.33 |
| Central Government Departments. | 0.38 | 10.60 | 10.98 |
| Central Government undertakings. | 0.01 | 14.30 | 14.31 |
| | 8.84 | 27.12 | 35.96 |

Out of Rs. 2.22 crores under (HT) Government arrears category, Rs. 0.10 crores (ten lakhs) is due from Osmania Hospital.

(b) No, the N.T.P.S. Ramagundam has not issued any communication indicating its intention to disconnect power supply made by it.

(c) Yes, the Government of Andhra Pradesh is fully extending its co-operation to A.P. State Electricity Board in realisation of the dues. Frequent review meetings are being conducted at Government level to review the arrears position and collection achieved. Keeping the tight financial position of the Board, the Government of Andhra Pradesh have released Rs. 15 crores during 7/95 for adjusting the dues due from Municipalities and Major Panchayats. Suggestions were also issued by Government for adjusting the dues, due from H.T. Cement Industries, who are supplying cement to Board. It was also advised to finalise the cases pending in Courts, duly addressing, the Registrar of High Court is for preponing of all cases pertaining to Board quickly.

**ENTRY FEE OF NEHRU ZOOLOGICAL PARK**

17-

1?30-Q- Sarvasri M. Kodanda Reddy, D. Nagender, C.K. Jayachandra Reddy, J.C. Diwakar Reddy and Gade Venkata Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Entry Fee of Nehru Zoological Park has been increased; and

(b) if so, the reasons therefor?

A-(a) Yes, Sir.

(b) The entry fee to the Nehru Zoological Park was last revised about 10 years back. Since then, the cost of maintenance of the Zoo (i.e. cost of feed, medicines, hardware, water and electrical charges etc.) has increased many fold. Nehru Zoological Park has been graded as an 'A' class group by the Central Zoo Authority and this entails high up-keep standards. The cost of maintenance of the Zoo is as much as Rs. 1.5 crores per annum excluding the establishment charges.

The revenue of the gate collection at the nominal fee of Rs. 1/- p;er adult and Rs. 0.50/- per child is a mere Rs. 24 lakhs per annum. The budgetory provision is not sufficient to fill the wide gap between the income expenditure of the Zoo Park.

Hence, a marginal increase of rates has been made fixing entry fee for adults as Rs. 2.50 per head and for children as Rs. 1.00 per head.

**SHIFTING OF PENSION PAYMENT OFFICE FROM MOTIGALLI TO CHUDI BAZAR**

18-

933-Q-Sarvasri Mohd. Amanullah Khan and Mumtaz Ahmed Khan:- Will the Minister for Finance be pleased to state:

(a) whether there is any proposal to shift the Pension Payment Office from Motigalli to some other place in the City;

(b) whether it is a fact that some Pensioner associations have represented the Government against the move; and

(c) if so, the action taken on the representation?

A-(a) Yes Sir, there was a proposal to shift the Pension Payment Office from Motigalli to M.C.H. Buildings, Chudi

Bazar Orders were issued in G.O.Ms.No. 352, Finance and Planning (FW.Admn.I) Department, dt. 14.10.93 shifting the Pension Payment Office from Motigalli to M.C.H. Building, Chudi Bazar.

(b) Yes, Sir. The Pensioner's Associations have represented that transfer of Pension Payment Office to Chudi Bazar is causing inconvenience to the Pensioners and requested to retain the Pension Payment Office at Motigalli as it is a centrally located place.

(c) The Government have issued orders in G.O.Ms.No. 181, Finance and Planning (F.W.Admn.I) Department, dt. 7.7.1995 cancelling the shifting of office from Motigalli to Chudi Bazar and to continue the said office at Motigalli only.

## EXPLOSION OF GAS CYLINDERS

19-

661-Q-Sri D.S. Redya Naik:- Will the Minister for Home be pleased to state:

(a) the number of Gas Cylinders exploded cases registered in Twin Cities of Hyderabad and Secunderabad during the year 1994; and

(b) the action taken by the Government to prevent the same?

A-(a) Nil.

(b) Does not arise.

## TRAFFIC SIGNALS IN IMPORTANT CROSS ROADS IN HYDERABAD CITY

20-

1159-Q-Sarvasri C. Krishna Yadav, T. Sreenivasa Yadav, G. Vijaya Rama Rao:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that there are still a number of important cross roads in Hyderabad city without traffic signals; and

(b) if so, when the traffic signals will be set up at such places;

A-(a) Yes, Sir.

(b) Under Annual Plan Scheme every year an amount of Rs. 3.00 lakhs is being allotted for modernisation of traffic

signals. There is an imperative need to install traffic signals at 56 remaining junctions in the Hyderabad and Secunderabad cities, and they will be considered for installation subject to availability of funds.

TRAFFIC POLICE STATION AT TADEPALLIGUDAM

21-

1166-Q-Sarvasri P. Kanakasunder Rao and K. Yerrannaidu:- Will the Minister for Home be pleased to state:

(a) whether there is any proposal to set-up a traffic Police Station in Tadepalligudem due to frequent disruption of tarffic; and

(b) if so, when?

A-(a) & (b) Yes, Sir. The proposals are under consideration.

SUPPLY OF PIPES AND PROTECTED DRINKING WATER SCHEMES

22-

549(F)-Q-Sarvasri P. Ramulu and R. Chandra Sekhar Reddy:- Will the Minister for Panchayat Raj, Rural Development and Rural Water Supply be pleased to state:

(a) The procedure adopted for the supply of pipes required for the protected drinking water schemes in the State at present;

(b) whether it is a fact that considerable delay is being caused in the implementation of the said scheme due to delay in the delivery of pipes in time; and

(c) if so, the steps taken by the Government to prevent the delay?

A-(a) The pipes required for Protected Water Supply shall be procured by the Superintending Engineers, based on the terms and conditions of the respective rate contracts, by taking prior clearance of circle level purchase committee and committee headed by the District Collector concerned.

The Committee shall examine the following aspects,before giving clearance for procurement:-

(i) whether budget for the purpose is available.

(ii) whether the materials are really needed.

(iii) whether such materials are not in surplus in other divisions.

The above procedure was prescribed to avoid procurement of materials far in advance by looking of funds and for timely utilisation.

(b) No such general complaint is received.

(c) Since no general complaint is received, the present procedure is being continued.

**DRINKING WATER FACILITIES TO 50 HARIJANA FAMILIES IN NELLORE RURAL MANDAL**

23-

571-Q-Sarvasri P. Nageswara Rao, Ch. Rajeswara Rao, K. Ramakrishna, Ch. Vittal Reddy and K. Subba Raju:- Will the Minister for Panchayati Raj and Rural Water Supply be pleased to state:

(a) whether the Andhra Pradesh Agricultural Workers Union, Hyderabad has submitted a representation to the District Collector, Nellore on 3.1.1995 for provision of drinking water facilities for 50 Harijans families in South Rajupalem village, Nellore Rural Mandal, Nellore District.

